శ్రీరస్తు

శ్రీకృష్ణకరుణాకటాక్షలబ్ధ జ్ఞానులును

నిరగిత వంశపయోరాశి రాకాసుధాకరులును

కౌశికస గోత్రోద్భవులును

కాతయామాత్యసామంత ప్రభువర్య

పుత్రులునగు.

శ్రీ సీతారామ స్వామి వారిచే

రచింపఁబడిన

మదనమోహనవిలాసం

అనెడు

శృంగార వచన ప్రబంధము

శ్రీమాంకా

మంత్రిరత్నం - నమ్మాళ్వారేణపరివృతమ్,

ఇత్యాది.

అమృతి॥ తులసి లింగము సెట్టిచే

శ్రీ రామానంద ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రచురింపఁబడితెను,

చెన్నపట్టణము.

1904 సం॥

శ్రీ

కం॥ భూమిని సీతారామయ।
సోమదసిరగడకలాద్రి నలినారిబుధ।
గ్రామణియగు తాతయకును।
గోమలినుబ్బన్న కొడుకును గూర్మి నతుండగా॥

సీ॥ బుధులు మెచ్చంగను మదమోహనమిత్రులు
కవులు వర్ణింప గానొనగున।
సరుదార మదనమోహనవిలాసంబను
గద్యప్రబంధంబు గద్యమునమున।
విరచించిదానిని తిరుపతివారల
కా. భోధిపురాణము గ్రంథకర్తన।
తులసిలింగసెట్టికి నలభ్యమిదారత
హైశ్వర్యకీర్తి ఖ్యాతునకును।
కలయముద్రితముగ జేసి విక్రయింప।
సెల్లలాభంబులను బొంద నీతవుగాగ।
నలమిస్వాతంత్ర్యమిచ్చితి నదిభరణి।
తనరుగాఖిత నాచంద్ర తారకముగ॥

వ॥ పులుగుర్తి నృసింహామాత్యుడుగారిచే వ్రాయబడినయష్టాప్రాయపద్యము.

కం॥ సురుచిరగుణ లలితముగ।
స్వరసంబుగ మదనమోహన విలాసంబుగ।
సరసుడ సీతారామయ।
విరచించెగవీంద్రులకును వింద్యానరింపగ॥

విజ్ఞాపనము.

ఆర్యులారా!

క॥ మాటలు నేర్చిన మెప్పును।
మాటలు నేర్వని మనుజుడు మా మాటలు దే।
పాటిలు సర్వావనీధర।
మాటల చేగలుగు కీర్తి మదినెరుగుమన్నా॥

అను నార్యనీతి ననుసరించి యీచిన్న పుస్తకమును చిన్న పెద్దలకు సుబోధము గనుండునట్లు వ్యాకరణ మంతగ పాటింపక వ్రాయఁబూనుకొంటిఁగాన కొదువలు తప్పులు కుప్పలతో నొప్పియున్నను నా చిన్న గ్రంథమునందలి సారాంశమును గ్రహించి దప్పుల మన్నింతురుగాక యని వేడుకొనుచున్నాను.

ఇట్లు,
సజ్జన విధేయుడు.
S. S.

శ్రీరస్తు.

మదనమోహనవిలాసము.

శ్రీమదఖండిత లక్ష్మీసంపన్నమగు ధరాతలమున నవంతి యను పురంబొకటి గలదు. ఆపట్టణమున జూచువారికెల్ల, కన్నులు మిఱుమిట్లుగొల్పుచు, చిత్రవిచిత్రములుగ, నిర్మింపబడి దేదీప్యమానమై వెలుంగుచు నెక్కడజూచినను నిండుకొనియున్న గోపురములతోడను, కనుపండువై కనుపించు రమణీయమైన గుబురులతుల నలంకరించుకొని పూవిల్తుని యంబులపొదలో యనునట్లు దినకరుని యఖండతేజోరూపమును మింటగలిపి సుధాకరుని శీతలామృతమును దమపై జల్లుకొని చల్లని మందమారుతముగ మార్చి యప్పురజనుల మనము లుల్లసిల్లం జేయుచు నల్లిబిల్లిగ నల్లుకొని ప్రకాశింపుచున్న తరులతాఉద్యానవాటికలచేతను, ఎండవేడిమి నలసటజెంది తపించుచున్న, పాంధుల తీవ్రతాపమును తుదముట్టింప నెదురుజూచుచున్నవో యనునట్లు జలపూరితమైన తటాకములచేతను, సత్యవ్రతమే యాచారముగా గలిగిన సుందరరూపులగు స్త్రీపురుషులతోడను, బుద్ధికుశలతగలిగిన పండితపామరులతోడను, యుద్ధక్రమము నెఱిగిన, వీరులతోడను, మహిమగలిగిన భక్తావళితోడను, నిండుకొని రేయుంబవలు వెలితుకుండునటుల ప్రకాశింపుచుండె. అప్పురమును సుధర్మమోహనుండను రేడు పాలింపుచుండె. తనకెదురులేని వైభవమునను, ధైర్యమునను, జ్ఞానమునను, సౌందర్యమునను దేజరిల్లుచున్న యాజనపాలుండవు గలిగిన విచారమొక్కటిమాత్రము గనికరింపలేనిదై కృష్ణపక్షచంద్రునివలె కాంతికళలను దుస్సహమైన చింతాసాగరం బందుంచి పురజనులయెడ పరిపూర్ణకటాక్షము గలదై సార్వభౌముని సింహాసనాధిపత్యమును తాను గొని యాపురమును విడువజాలక తన యూవశక్తితో తాండవమాడుచుండెను. ఇట్టిస్థితికి గట్టువడి పురమంతయును జీమూతము గప్పిన దివాకరుని బోలియుండగా రాజ్యపాలనమునందు లేశమైన నుత్సాహములేని కాంతితోగూడ బట్టమహిషియైన గృపావల్లియును దపించుచుండె. అయినను యాకాంతారత్నము దన మనోసంకటములకు లేశమైన నెడమివ్వక నణచుకొని దవతు ఇట్టినిల్లైన సరసవాక్యప్రౌఢిమనుచే కాంతి నెల్లప్పుడు నోదార్చుచుండెను. వీరికి

గల విచారమంతయును బిడ్డలు లేరనుట దప్ప వేఱొండుగాదు. పాప మా రాజు లేనిది కలుగుటయును, కలది గలుగకుండుటయు నను ప్రపంచ విషయములను జక్కగ గుర్తెఱిగినను, దనవంశమునకు వేరులేదని బడుచున్న నిడుమలన్నియు నక్కఱకురాని బొట్టు ములవలె మతింత దుఃఖమున కెడమిచ్చుచుండెను.

మదనమోహనుని జననము.

ఇట్లుండగా, గోరినది లభించుటయే కారణముగా నైకొని ప్రపంచము దాని యదార్థస్వభావమిట్టిదని దెలుపకయే కొండంతదుఃఖమునైన దా దలచినంత సంతోషమునై విలసిల్ల జేయునో యనునట్లు కొన్ని నాళ్లకు నొక మంచిదినమున గృపావల్లి యొక్క చిన్నిబాలుని గనియె. సాధారణముగా మన్మథునకు రూపమిట్టిదని వర్ణింప శక్యముగాకున్నను పేరుగలవస్తువునకు రూపము గలిగియుండుట లక్షణ మగుటవలన, గృపావల్లి కనిన రాచబిడ్డడు దన తలిదండ్రుల సంతాపమును సంతసముగా మార్చెనో యనునట్లు చీకటిండ్ల నెలయు మాణిక్యమువలె మిఱుమిట్లుగొల్పుచు సుప్రకాశుండై మన్మథుని బోలియుండెను. పురజనుల కీసమాచారము దెలిసిన క్షణముననే, దమకు గలిగిన విచారమును బారదోలి, సంతోషసాగరమున దేలియాడు నిత్యోత్సవములను జేయుచుండిరి. పుత్రుడు బుట్టెనని వినిన రేని మనమును యాక్షణమే, దన్ను స్థానమునుండి దొలగింపగాచియున్న మలినచ్ఛాయను దనలోని కీడ్చుకొని కళలు గలిగినదికాగా నిరుత్సాహ మనుశత్రువు వీనితో పోరాడలేక తన దురాదృష్టమునకు నొందలిదియని కాలుచేతులు దెగిన పగతునికైవడి పెనుబొబ్బలిడుచు గృక్కిళ్లు మ్రింగసాగెను. ఇదియే సమయమని, వీడు వెనుకదీయక తన మనోబలముచే నుత్సాహమును లోబఱచుకొని పురమున గాపురమున్న నిరుపేదలు దృప్తిబొందునట్లు దన చేతులార దానమొసగి కారాగృహవాసులనందరను విడచిపెట్టి యక్కడక్కడ జలిపందిళ్లు నన్నసత్రముల నుంపింపవలయుననియు, దనకు గప్పము గట్టుచున్న రాజన్యుల నందఱ రావించి విందిడవలయుననియు, మంత్రివరుని కాజ్ఞాపింపగా నాతడు తత్కార్యముల నెఱప భటులనియోగించెను. అబ్బాలుడు రూపురేఖ విలాసముల మన్మథునిమించి ప్రకాశింపుచుండుటచేత మదనమోహను డని నామకరణము చేసిరి. పరరాజులందరును సుధర్మసింహాసన సార్వభౌముని యుత్తరవులు చెవిని బడగా యులికిపడుచు కానుకలనుగొని, కోలాహలముగ పురముజేరి రేనిని దర్శించి దఱుగానుకల సర్పించుచుండిరి. రేడును వాటినిగొనుచు నొక్కొక్కరిని మర్యాదల

ఆదరించుచు నున్న మంత్రివరుని కాజ్ఞాపించినటుల సిద్ధము జేయబడెను. విడిది గృహములు దను పరిచారజనములతోడ నుండబనిచి దనయాజ్ఞావర్తులై మెలంగిన నరపాలురను గని యనుందానందమున గొలువుజాలింప దలచి గోసలేశ్వరుం డను విజయసేనుని గానక మిగుల గోపించుకొనుచు మంత్రిని బిలిచి "సుబుద్ధీ, మన మాజ్ఞాపించినటుల రాజులందరును విచ్చేసిరి గదా? విజయసేనుడు మాత్ర మేలరాడయ్యె. వానికింత గర్వము తగునా. ఏనిపుడె దాడి వెడలి నిమిషమాత్రమున పురము నాక్రమించి మనలను మన్నించవలయు నను తెలివి గలుగునటుల శిరసోలయం దునిచెదను. గావున సమరమునకు సర్వము నాయత్తము సేయింపుము" అనిన మంత్రిపుంగవుడు "రాజేంద్రా! దేవరవారి కసాధ్యమగు పనియొకటిగలదని చెప్పజాలను. అయినను మనమిపుడు జేయదలచిన కార్యములన్నియు జెడుచున్నవని భయమగుచున్నది. మనమిపుడింతగ దొందరపడవలసిన గార్యమావంతయేని గానరాదు. త్వరపడవలసిన గార్యములదప్ప నన్ని గార్యములయందును ద్వరపడుటు మేని మనకె మానహీనము గలుగునని దేవరవారెఱుగరా. విజయసేనుడు రాకమసలుటకు దగినకారణముండవచ్చును". అని విన్నవింపుచుండగా నాతని భటులు కొలువుకూటము జేరి విజయసేను డనిపిన, యొక బత్రికను సమర్పింప, సుబుద్ధి దానిని జదివి "రాజోత్తమా! దేవరవారిపు డాతని నిందింప గర్తవ్యము గాదు. ఉదయమున నె తనకు బుత్రికాజననమగుట దనప్రయాణమున కాటంకము గలిగించె గావున గానుకల నంగీకరించి క్షమింతురని లిఖించియున్నది. మన మెటుల విజయసేనునిపై యుద్ధమునకు వెడలుదము. గడమరాజులందరును వచ్చియుండగా నతడు రాకున్న నేమి. కానుకల ననిపి క్షమింపవేడుటచే నాతడును వచ్చినటులగాదె". అనినవిని యతడు మండిపడుచు "మంత్రీ, కానుకలును గినుకలును వలదు. రణభేరి వేయింపుము. భద్రగజము నాయత్తము జేసి రప్పింపుము. భటులనెల్లర యుద్ధసన్నద్ధుల కగుట కాజ్ఞాపింపుము", అని చండశాసనుండై మన్మధుని బొరిగొనిన చండికానాధునివలె నిప్పులగురియుచు ప్రచండకోపమున గఠినోత్తరముల నొసగి కేవిధముల విన్నవింపుచున్న యా మంత్రివరుని బలుకుల దలపక, గోసలేశ్వరు డనిపిన గానుకల గాళులందన్ని నిరాకరించిన, భటులును వడివడి దమ ఱేని సన్నిధిజొచ్చి నిజవృత్తాంతమంతయు నెఱింగించిరి. ఆమాటలను విని విజయసేనుడు నవ్వుచు, నిది ప్రపంచలక్షణము. ఈవిషయమున కేమి జేయవచ్చును. కోరినటుల గోరిక లీడేరవు గదా. సర్వాంతర్యామియగు భగవంతుడు సర్వజనులను గాపాడును నన్ను మాత్రము విడుచునా. నిరాధారమైన

కోపముచే సుధర్మమోహన సార్వభౌముడు మనపై కడువలిగి యుద్ధముచేసి యేమి చేయఁగలఁడు. తనకు గప్పముగట్టుటచే మనయనంతర మీరాజ్యము యాయనవశము జేయుచున్నదిగాని, మనవశమున నుండునదిగాదు. మనకు బుత్రులుండినను రాజ్యము పోవునన్న విచారము గలుగుచున్నది. పుట్టినది యొక్క పుత్రిక. మనకు విచారమను నది యేల. మనమీరాజ్యమును తృణీకరించినను మనధర్మము విడువదగ్గది కాదు. మనము యాతనితోడ యుద్ధమును జేయుదము. వచ్చిన నవంతి రానిమ్ము. పోయిన నీపట్టణము పోవుచున్నది. రంగమున మరణించుటకంటె శ్రేయమైన పదవియేలేదు. కపటవృత్తిచే బలవంతులైన నల్పుల బాధింపగలరా. బలవంతుడనని గర్వించుచున్న యాతని గర్వపరిహారము దేవుండె సేయుచున్నాడు. ఇందుకై వగవ నేల నని మనమున దలపోయుచు నీవృత్తాంత మేరికిని దెలుపవలదని గతిసోత్తరము లొసగినవారును దమయేలిక సుగుణముల కతియాశ్చర్యమగ్నులై సెలవుగైకొని తమగృహముల జేరిరి. ఈయుదంతమును విజయసేనుడు దనమంత్రికైనను దెలుపక సర్వము నీశ్వరార్పణ మని కార్యాలోచనము సేయుచు బురజనులు దమ యిండ్లువిడచి బైట రాకుండు నటుల గట్టుదిట్టముజేసి కోటద్వారములను మూయించెను. అప్పుడు నవంతిఱేడును యుద్ధసన్నాహుడై పత్నికడకు జని, "కృపావల్లీ మదనమోహనుడు బుట్టినవేడుకచే గావింపబడిన బంధుగదినమున మనకు గప్పముగట్టుచుండెడు పరరాజులందరును వచ్చిరి. కోసలేశ్వరుడుమాత్రము పుత్రిక జనించెనను కోపమున రాకనిరాకరించెను గావున, నేనిపు డాపురముజేరి యాతని బట్టి దెచ్చి చెరసాల పాలుచేసెద. నీవతి జాగరూకతరాలవై బాలుని గాపాడుచు సుఖముగ నుండుము" అని దీవించిన, కృపావల్లి మిగుల జాలిబొందుచు గద్గదకంఠము దోప, "ప్రాణవల్లభా, విజయసేనునితో బోరుట మనకు వలదు. ధర్మవిరోధము లగు గార్యములచే హానిగలుగు నని హృదయేశ్వరు లెరుంగరే. పదపడి మన మనమువగలిగిన క్రోధాతిశయమున నాతని యుద్ధమునకు బిలచి మనము పాటుపడి దుఃఖింప నేల" అని విన్నవింపుచున్నంత, సుధర్మమోహన సార్వభౌముడు, "సతీ, నామాటల కిటుల నడ్డము జెప్పుటతగునా. జయముగొన్న నపజయముగొన్న ననుభవింపవలె గాక యమునకు బ్రాణము లర్పించి మఱల గొనుట నెక్కుడనైనను గలదే. మున్నాడిన బలుకు లిపుడు దప్పుట యొప్పగునా. వినిన వారెల్ల మన శౌర్యమ్ము నింతయే యని హేళనము జేయక మానుదురా. కావున నిపుడెటులైనను యుద్ధముజేసి తీరవలసినదే. ధైర్యము విడువ నేల" యని పలికి, అంతఃపురము విడచి విందారగింపవచ్చిన రాజులనందఱను దమదమ పురముల కనిపి, రాజ్యమును

మంత్రియధీనము జేసి, కొంతసైన్యము వెంటరాగ గోపురిదేశమునకు జనుచు మార్గమధ్యమున రణభేరి వేయింప, విజయసేనుడు హెచ్చరికగలిగి, మున్ను దానివిన్న బలుకులెల్ల నిజంబె కాదలచి, మూసిన కోటద్వారములకడ నొక్కొక్కభటుని బెట్టుచు గావలియునిచి, తానొక్కభటుని వేషమును దాల్చి, రాజమార్గమున కెదురనున్న గోపురద్వారమును గాచియుండెను. సుధర్మమోహనసార్వభౌముడును దన సేనతోడ పురము జేరి శత్రుసైన్యములగానక ద్వారము గాచియుండు నొక్కకావలివానిని గని యాశ్చర్యమగ్నుడగుచు, భేరి నాదమునకు దాళజాలక విజయసేను డెందు బారెనో యని శంకించుచు, దౌలుత ద్వారపాలకుని ఖండించి కోటద్వారముల దెరచి విచ్చలవిడి జొచ్చెదగాక యని కైతవభటునితో నెదుర్కొనినంత, దనసైన్యమధ్యమున భయోత్పాతమగు నొక్కశబ్దము బ్రంహాండము బగులునటులబుట్టిన, భటులెల్లరును జెంచరవందరలై వారు వీరనక దమలో దాము కలహించి గతించినవారుకొందఱును, భయమున భీరులై బారుచు గాళ్లువిరగి నేలగూలినవారుకొందఱును, పెనుబొబ్బలు బెట్టుచు దలలు మోదుకొనువారుకొందఱును, యెడలిమంటలదాళజాలక నేల బొరలుచు మడియువారుకొందఱును, మర్యాదే యని నూతలిడుచు బండ్లిగిలించినవారు కొందఱును, తమనీడల దామె జూచి బెరగందినవారుకొందఱును, యిట్లనంతి లేని కాల్బలమెల్ల నల్లకల్లోలమై యొక్కడును లేక గతించిన, లేదు రణభూమిని నిండుకొని యున్న తుండె మొండెములనే గని గుండెలు దడబడ నిజపత్ని మాటలు మనమున దలచిదలచి దుఃఖించుచు, ధైర్యము జెడి మాటలాడ నోరురాక నేడ్చుచు నిట్లు యోచించెను. "ఓదైవమా మున్నేల క్రోధాతిశయములను వృద్ధిబొందించితివి. ఇపుడేల వాటిని ఖండించి నడివీథిలో నలుగుర నవ్వజేసితివి. సర్వాంతర్యామి వగు నీకే యిట్టి భేదబుద్ధిగలిగియుండిన మనుజుడ నగు నాగతి యెట్టులుండును. మొదట యే రూపకముగా నాదుర్గుణముల నధికరింపజేసితివో యారూపమును గైకొని నన్ను నాశనము జేయుము." అని కృపాణమును చేతబూని మరణింప నెత్నించిన, హా, హా, యని విజయసేనుడు రెండుగరములను బట్టుకొని "రాజేంద్రా! తమరు మరణింప నెత్నింతురేని సర్వేశ్వరుని యానసుడీ. ఎవ్వడు భూమండలమున మృత్యువు వాత బడక దప్పించుకొనుచున్నాడు. ఎన్నటికైన నొక్కదినమున బ్రపంచమంతయు లయించునదే కదా. ఇట్లుండ మనపై హత్యజేసుకొను నంతటి కార్యమేమున్నది. ఒకవేళ హత్యజేసుకొనినను బాపమే సిద్ధించునని దేవరవారెఱుగని విషయమని దోచదు." అని పలుకుచు దన దివ్యరూపముతో నిలుచున్న గోపురేశ్వరుని గాంచి

కరమునందికొని "ఓ సదయహృదయా, నాసైన్యమునంతయు దెగటార్చి పక్షుల విడిచెదవు. నేనేమిపాపము జేసినాను. శత్రుశేషము వలన కీడుగలుగునని వినవే." అనినుడివిన "రాజరాజేశ్వరా! దేవరవారి యాకారమును గాంచుకొని జీవించుచున్న సేవకుని నామీఁద గరుణింపక నిట్టిపలుకులు బలుకఁదగునే. సైన్యముతోనైనను బోరని నేను దేవరతో బోర నెంతవాఁడ. మహాత్మా, ఈరాజ్యమును దేవరలే గ్రహింతురు గాక. పుత్రులులేని యీరాజ్యము నెవరు పాలించుచున్నారు. ఇప్పుడు బుట్టిన బ్రతిక జీవించియుండు నేని పరులయింటికి బోవునది గావున నాకీరాజ్యమేల. మదీయానంతరము దేవరవారి యాధీనమగుచున్నది. గాన నెపుడు జేకొన్న నేమి." అని విన్నవించిన నవంతి యాతఁడు గొంతతడవు యోచించి. "విజయసేనా, నీసత్యపరిపాలనము నిను గాపాడుచున్నది. లేనిచో శూరులైన నాభటులందఱు నేకారణము లేక తమ్ము దాము ఖండించుకొని మరణించిరి. అయ్యది మదీయపాపకృత్యమునకంటె వేఱొండు గారణమని యూహింపదగదు. శ్రీమంతుఁడవై యిప్పురవర మీవె పాలింపుము. ఏను బోయివచ్చెద." అనవుడు విజయసేనుఁడు "రాజేంద్రా, స్త్రీలలో విధవలకును, రాజులలో యుద్ధరంగమున బరాజితులైనవారికిని, గృహస్థులలో ననుద్యోగము లేనివారికిని గలిగెడు మనోవ్యథ నింతింతయని జెప్పదగదు. దానొంటరిగ జననేల. దాసుఁడు పరివారముతోడ దేవరపురమున గాపురముండ నెన్నించుచున్నాఁడు. దారిరాజ్యమును నవంతితోడ జేర్పుఁడు." అని యాతని నొడంబఱచి యాక్షణమె రాజ్యమును మంత్రియధీనము జేసి సైన్యము వెంటనిడుకొని పురము విడచి సుధర్మమోహన సార్వభౌమునితోడ నవంతిజేరి యప్పురమునందొక దివ్యభవనమున దన పరివారజనముల గూడి కాపురము సేయుచు దనసైన్యమును యాతని యుత్తరవుల మసలునటుల నాజ్ఞాపించెను. అయినను సుధర్మమోహన సార్వభౌముని మనముగుదురక విజయసేను డింకను దన్నేమిసేయునో యను భయమున బెదరుచు నాతని దలపులాయక దనకార్యము లరయుచుండెను. విజయసేనుఁడును నాతనినవమానింపక బగతుని నైకడి కాలముగడపుచు పుట్టినబాలికను మదనమంజరి యని పేరిడి చక్కగఁబోషింపుచుండ నొక్కనాఁడు దనప్రియురాలగు హేమవతి తమపురమును విడచి యిప్పురమున గాపురముండుటకు గతి మెఱుగదు గావున నెఱుంగగోరి బిడ్డను జంకనిడుకొని లాలింపుచు భోజనము సల్పి కప్పురవిడెము సేయుచు సుఖాసీనుఁడైయున్న నాథునిజేరి సమయానుసారమైన చిన్నవిబల్కుల నాతని యుల్లమును రంజిల్లజేయుచు మాటలనెంబడి దన కోరికను విన్నవించిన, విజయసేనుఁడు, మంచిదని జల్లనిమాటల నామె

యుల్లము జల్లు వింప, "కోమలి, నీ వెఱుఁగనిదేమి. భూమండలమున నెన్నియో పట్టణ
ములు గలవు. వాటి నెంత యెంతయో రాజులు పాలించుచున్నారు. అందు మన పుర
మొక్కటి. అన్నియు మనపురములే. ఏదియు నొకటియు మనపురము గాదు. మన
రాజ్యమును విడచి యీ రాజ్యమును జేరి దీనిని విడచి మరల మనరాజ్యమును జేరుదుము.
కాంతా, బాటసారులు మార్గాయాసమును దీర్చుకొనుటకై కట్టబడిన సత్రములలో
మనమిందిపుడు నిలచి రేపెల్లి యింకొక్కచోటు జేరుదుము గావున విభవములన్నియు
నశాశ్వతములై మార్గాయాసమును దీర్చు సాధనములవలె నుపకరించుచున్నవి గాని
మన ఆయాసమును దీర్పగలిగిన శాశ్వతమైన యునికిపట్టును జూపజాలవు. కావున
సత్రములబోలిన యీ ప్రదేశముల నెందు గాపురమున్న నేమి. శాశ్వతమైన పదార్థ
మును గనుము" అని నిజమార్గోపదేశమును జేసిన నాథునకు ప్రణుతియొనర్చి
"హృదయేశ్వరా. భావికాల మెఱుఁగని మందమతినగు దేవరపాదసేవకురాలి యెడ
గరుణించి జన్మసాఫల్యమును గలిగించితిరి. దైవసమానులగు దేవరవాక్కులు సత్యము
గాకుండునా. తినుటకు దీపిగనున్నవని మితములేక భుజించిన పదార్థములు శరీ
రారోగ్యమును నీరసింపజేయునటుల మన కంటికింపుగనున్న యీ భోగభాగ్యము
లన్నియు మన జెరుపునకే యని తెలియుచున్నది. అయినను ప్రస్తుతసౌఖ్యమును
జూచుకొని మనమిందు వసించుచు మార్గమధ్యమున ముందువెనుకల నరుగుచుండెడు
పాంథులొండొరులు గలసి కొంతదూర మరిగి దమతమత్రోవల దమపురముల జేరు
నటుల బుత్రులు మొదలగువారితోడ గొన్ని దినములు మసలి, మరల మార్గస్థులు వారి
వారి త్రోవల జనునటుల సంబంధము గొంచెమైనను లేకయే మనత్రోవల మనము
జరుగుచున్నాము. చేదుగనుండు పదార్థము లారోగ్యమును గలిగించునవియైనను
మనకు రుచింపక నసహ్యమును గలిగించునటుల దన్నుదా నెరిగించెడు తత్త్వోప
దేశము సులభముగ నెరుగదగ్గది కాదు గావున మనకది యనుకూలింపమి మన దిన్నని
మార్గములన్నియు బెడత్రోవలై, నిలకడగలిగిన మనములు జంచలములై, నీతిగలిగిన
పని జేయబడిన పనులెల్ల నిందార్హములై, మనరూపులు కామరూపులై, మనజూపులు
క్రిందిజూపులై, మనజన్మములు హీనమై ముట్టుకొంపల కిచ్చుచున్నవి. ఈగతి నెఱుఁ
గక నున్నంతకాలము మోహాంబుధిని మునిగి మమకారమును విడువజాలక పడవి
లోని పనసపండుకంటె జేతిలోని యరటిపండు మేలని వ్యవహరించుచున్నాము.
సర్వము నీశ్వరార్పణమనియు, నీశ్వరభూతియనియు దలచి మెలగుటయే యుచితము"
అని విన్నవించి దనస్థానమును జేరి మదనమంజరి ప్రియముతోఁగా పాడుచు నుం

కాలమున శాస్త్రపారంగతుడైన సుజ్ఞానుకడ విద్యగఱపనొప్పింప నబ్బాలికామణియు నతియుత్సాహముతోడ సర్వశాస్త్రముల నభ్యసించి వసంతకాలమున పండిన చెట్లన్నియు జిగిరించునటుల యౌవనమంకురింప నంతఃపురము జేరి క్రొక్కారు మెఱుపు దీగవలె దన చెలులగూడి విహరింపుచుండె.

మదనమోహనుడు మదనమంజరిని మోహించుట.

ఇట్లుండ మదనమోహనుడు దినదినప్రవర్ధమానుడై యైదేండ్ల బాలుడయ్యె. కడుచిన్నప్రాయమున నాబాలుని పరాక్రమబలములను గని సుధర్మమోహన సార్వభౌముడు సుగుణములు గలిగిన కొమరుని జూడగలిగె గదా యని యానందమును బొంది విద్యాభ్యాసము సేయింప నతి సూక్ష్మబుద్ధిచే సకలశాస్త్రములను సాంగముగా జదివి, యౌవనారంభమునకు మున్నె రాచకార్యములను జక్కబెట్టుట మొదలుగా గల పనులెల్లగ్రహించి మెరుగుబెట్టిన మాణిక్యముబోలి పండితపామర జనముల బ్రకాశింపుచు నొకదినమున పురసంచారము జేయ గోరి దండ్రి యనుజ్ఞను గొని తురగారూఢుడై మనోల్లాసముగా బురవీధులదిరుగుచు నక్కడక్కడ బ్రదర్శింపుచున్న వినోదముల నరయుచు బురమెల్లయెడల దిరిగి దిరిగి గోపలేశ్వరుని దివ్యభవనమున కెదురజనుచు జెలులతోడ కేళీవినోదము లాడుచున్న మదనమంజరిని గని చంచలహృదయుడై యెందును నిలువనోపక నటనుండి దన నగరమును జొచ్చి వాడుకచొప్పున దండ్రిమందిరమునకు బోక దన శయనగృహము జేరి చుట్టనగు చెఱకువిలుకాడు నాటుచుండెడి వాడిబాణముల వేడిమికి దాళజాలక స్నేహితుడగు సూర్యునిచే దమ స్థానము దప్పిన కమలములు గమలునటుల దీనవదనుడై హంసతూలికా తల్పమున బరుండి నిదురరాక, నుస్సురుమను మనస్సుతో నారాత్రిగడుచు నుపాయముగానక తహతహపడుచు నిష్కళంకముగా బ్రకాశింపుచున్న జంద్రుని గని దాజూచిన దొయ్యలియని భ్రమించి "ఓచంద్రవదనా. నీకై వేచియున్నవాడ నిటురమ్ము రమ్మని కామాతురతచే గాళ్లు తడబడబోయి నందెవ్వరినిగానక మఱలి మంచముపై బరుండి మరల బింబమును గని, ఓహో, అచ్చపు బంగరబొమ్మా. చలమేల చేసెదవు. ఇటు రమ్ము రమ్ము. నీకొఱకై యొక్క చక్రవర్తి కొమరు డింతగ బతిమాలుకొనుచున్నను యేమో సందేహముగా నూరక యోచించుచుండుట జూడగా మిగుల నాశ్చర్యమగుచున్నది." అని మరలబోయి యటునిటు వెదకుచు నందెవ్వరిని గానక మఱల మంచముపైబరుండి కండ్లను మదనాగ్ని రాల్చుచు మఱల

వాలింపమును గని "ఓచెలీ, ఇందుముఖీ, పక్షిఘోషమున నీల యీలీల నక్క-
డక్కడ మతిగదవు. రాజచంద్రులకు రారాజగు మారారాతిని జక్కులడ్డమగు
వాడుసుమశరుని శరములకు పాలైన తనియ లయ్యెదిని. కలికీ, ముందోరు లెరలెరల
సౌఖ్యములరయుచు వైకల్యమల్యమున్న బ్రబలుటచే గాదే లోకములు సుప్రసిద్ధమై
ప్రకాశింపుచున్నవి. మగువా, చాలుచాలు, ఇక నేటికి వంతగించెదవు. ఓచంద్ర
బింబాననా, నే రాచపట్టిని గాదా, నీమందిరమును విడచి కాముని లీలలకు పాలుపడి
యిట్టి పగల వాగులుచున్న నన్నాదరింపక రట్టడి జేయుటదగునా. ఓమందగామినీ,
లోకమున గలిగినవానినందఱు జూతురు. చేయిచాచి కడప్రాణములతో యాచించిన
వానికొక్క తృణమైనను మనఃప్రీతిగా నియ్యనేరవుగదా. మదవతీ, చెలికత్తె
యల విడచి యిట్లొంటరిగ నిందు రాగతమేమి. ఏకాంతమున నీకట కేమార్గమున
వచ్చితివి. వచ్చినను నగరిటుల పొచ్చితివి. చొచ్చినను నామందిరమెటుల జెలియ
నయ్యె. ఎలనాగా, మాఱువేషమున ద్వారపాలకుల గండ్లమన్ను రాల్చితివకో.
కంబుకంఠీ, మాటలాడవదేల. పతిస్వేచ్ఛార్థము జరించు స్త్రీజనములు పురుషుల
జూడక నెట్లు వలతురు. సుందరీమణీ, పురుషులను స్త్రీలరయుటచే నేమి కొఱత
గలుగుచున్నది. విసరుకోత్తులజూడినంత పురుషుల మనములు కెడి సముద్రతరంగ
ముల బోలు స్త్రీల జేరజేరక దోషములను బొందుదురనియు నాదోషముల కాధారము
దామగుటవలన దాముమ దోషితులగుదురనియు దలంచి గాబోలు నిట్లటుల నరిగిరయ
దవు. పురుషుల గంటజూడక జెదమోగమున బోయెడు నొక కుసుమకోమలిని గని
యుక్తాయుక్తము లెఱుంగక జూచువారందరును మదనబాణపీడితులరైనం బాపముల
బొంది యాతనాతీతములగు నరకసౌఖ్యముల ననుభవింపక నెటుల దీఱును. మనో
వైకల్యమున నరిగెదు స్త్రీలును యిట్టిబాధల బొందుదురు గాద. కోమలీ, మనో
నిశ్చలత్వము సర్వసమ్మతమై యుండునప్పుడేగదా మనుజులకు నిబ్బరము గలుగు
చున్నది. నిబ్బరము చెడినపుడే మనుజులగలి దబ్బరయగునదినిజమే గదా. ఓపద్మ
ముఖీ, ఇంకను చలమేల జేసెదవు. అతికాలయాపనముచే సర్వకార్యములును చెడు
నని యెఱుంగకున్నావు కాబోలును. ఎంత వెదకినను గానరాక సుప్రసన్నులైన నా
కన్నులకు మాత్రము మిఱుమిట్లు గొల్పుచుండుటజూడగా నీయమృత్కారబాండిత్యము
వంతియు నిచటనే జూపింప దలచుకొనినట్లున్నది. తమకై యాశించిన మగవారల
మనసు లీడితి నిక్కట్లబాలుసేయుట గొనితెచ్చుకొనిన బగవారుకారు. కానిమ్ము.
సమయము దప్పినప్పుడు దైవసమానులైనను. తత్తరపడక దమకార్యములను గడ

తీర్చుకొనుచుండగా నాకట్టి బీదమూకవునికై యాచించవలసిన పని యేమున్నది. ప్రేమ బంధనమునకు లోబడి ప్రస్తుతపు నీచకార్యమునకు పాలుపడవలసి వచ్చినది. మనోబంధనమునకు లోబడినపుడు నీ వెక్కడబోయెదవో చూచుచున్నాను. లలనా, వృథా కాలయాపన మేల చేయుచున్నావు. నే నాడు దీనాలాపముల కిటుల గెలిచేయుట నీ కెంత యుత్సాహకరముగానున్నదో తెలియకున్నది." అని యచ్చటచ్చట వెదుకుచు నాచెలి యెందునుగానరాక శయ్యనుజేరి సయ్యాటలకు బిలుచు సాగకుకత్తివలె రాకొమరుని యెదిరింపుచు భ్రమింపుచున్న చంద్రబింబమును మఱల గని "సతీమణీ, ఏలగోపంబు, నే నిన్ను దూలనాడితినా. నను పరకుసేయక పోవుటకు గతమేమి. ఇచ్చట మతియెవ్వరును లేరుగదా. హృదయేశ్వరీ, ఇట్లు నే నెంటరిగ నీకై బడు వేదనజూడ సిగ్గగుచున్నదా. చంద్రముఖీ, యువతులు వరులను గూర్చి వరియించునపుడు లేని సిగ్గిపు డెటుల గలుగుచున్నది. ఇందుల కేమేని కారణ మురడనోపు. చెలికత్తెయ లందంద దాగిజూచి గేలిసేతు రను భయమగుచున్నదా. సుందరాంగీ, పరపురుషు లెవరైన జూచెద రనుసందేహము గలుగుచున్నదా. లలనా, లోకమున గౌరవమును బొందువారును దమవలన గౌరవమును బొందించువారును స్త్రీజనములే గదా. అట్టి స్త్రీలు దమ బతుల నాదరించకుండుట దగునా. స్త్రీవలననే గాదే భోగభాగ్యము లబ్బుచున్నవి. స్త్రీ లేనిగృహము శూన్యగేహమని పెద్దలు వచింపరా. బురుషులు దమ్మెటులనైనను జేపట్టి పలతురను నెపమున కఠినహృదయుల రగుట కులకాంతల కట్టిధర్మమో నీవే యోచింపుము. మందగమనా, తన పతి బడు నిడుములు దనవికావే. ఉన్నను లేకున్నను దనబతితోడ గాపురము సేయునదిగాదే లోకమున మాన్యురాలగుచున్నది. కాంతా, దామనుభవింపకున్నను రూకలకాశించి పెలయుంద్రు బన్నెదు యుక్తులను జేసెదు యాండిగములును వినకున్నావా. కులపత్నుల యత్నంబులుగూడ నవియేనా. భోగభాగ్యముల ననుభవించువఱకు సంతసించుచు బిదప దుఃఖించు సతీలలామల జన్మం బదేమిటికి. పతితము బురుషులను జీకాకుపరచు జగఱుబోణులు పృథ్వీపతివ్రతా యనెడు లోకోక్తిని సార్థకపఱచువారే గదా. వేయిమాటలెందుకు. రమణీ, పూర్వసంచితఫలములు సృష్టికిలోనైన సమస్తమును గడతేర్పవలయు నట్లుగడతేర్చుచుండగా నేనని యొడి నహంకారముతోడ గాసుజేయని మనుజుల ప్రవర్తనములు జూడగా మిక్కిలి వింతగానున్నది. బుట్టినప్పుడె మనుజులు దల్లిగర్భమునుండి ధనమును దెచ్చుచున్నారా యేమి. నీదలంపునే నెఱుగకున్నాను గాను. ఇంకను దడవేల జేయు

చున్నావు. శృంగారగాత్రీ, తెల్లవారిన మన ప్రయాణము మేలైన తెలియునని యుద్దేశించుచున్నావేమో." అనినట్లు మదనమోహనుడు సహజముగా నా నెక్కుడివి యాచింపక దన్ను యాచించిన వారికోర్కెలమితములైనను ధీరశక్తి గలవాడైనను మదనాలాపములకులీనుడై దత్తాపముల సౌర్యజాలక వంక జూచిజూచి నేమియు దోచకపోగా చంద్రబింబమును నిజమైన రాగోద్దీపిత యనియే భావించి పెదవులు దడపుచు, తెల్లవారు సమయమున నతి మధురముగా గూయుచున్న బులుగులరొదలకు జెవులొగ్గి దనలో దా నానందింపుచు, నాలేమ నుద్దేశించి, "జూచితే, లావణ్యగాత్రి, గాయకుల హీనస్వరమునకు జల్లని మంద మారుతమనుకూలించి యుత్సాహపరచుచుంటెపులుగుల రొద మనకెంత యానందమును గలిగింప దలచుచున్నదో మనకూటమిలేక నంతదుఃఖమును హెచ్చింపుచున్నవి. సారెసారెకు నిన్నిట్లు వేడుకొనుటకు నేను బిచ్చివాడనా. నిర్భాగ్యదేవత లేల నా చేతనముల నంతరార్థముల నెఱిగెడి యోగులనైన చేలపుచ్చు నవగా మందమతులను దన స్వాధీనము జేసికొనుట కేమి భాగ్యము. నామందిరము నుండి నీ వెట్లు బాలేదవో జూచుచున్నాను." అని చివాలున లేచి పడకటింటినివిడచి వడివడి నలుదిక్కుల బరిశోధించుచు నెచ్చటను గానక నాకసమువంక నట్టె బరికించి, మూర్ఛబోయి గొంతవడికి దెలివిరాగా దనలో దాను మిగుల దుఃఖించుచు. "ఓరజనికరా, నీవే గదా యింతప్రొద్దు నేజూచిన దొయ్యలివలె నటింపుచు భ్రమింపుచుంటివి. అహాహా నిన్నే మనవచ్చును. కన్నముపడిన కాంచన పాత్రమునందు పాలుపోసినను నీరు పోసినను యెంత ప్రయోజనము గలదో బయోధర విమకుంభమును బోలిన నిన్ను రాజనిపిలుచుటచే నంత ప్రయోజనము గలుగుచున్నది. బంగారమును గాల్చి వన్నె దెచ్చునటుల నిన్ను శాస్త్రముల కాహుతియొసగవలసినదే కాని రాజను బిరుదు గలిగినంతమాత్రమున నీకు రాజనీతి రాదుటులబ్బుచున్నది. ఎట్టివారైనను గురుశిక్ష లేక వాసికెక్కరన్నట్లు నీవింకను శాస్త్రములను పారాయణ జేయవలసినవాడవే గాని రాజ్యాధిపత్యమున కర్హుడవు గావు. అనుభవముచాలక నీజల్లని గుణములను గుర్తెరుల పాలుజేసి మంచికీర్తిని గొనుచున్నందుకు మిక్కిలి సంతోషమగుచున్నది. కొండలు బిండియైనను కఠినుల మనములు గరుగవన్న సామెతను విన్నావుకావా, నిన్నెంత వేడుకున్నను శూన్యమేగాని యొక్కవాటికైన నుపశమనము గలుగ దనుట నిశ్చయము. విలుకాడని పేరుపొందిన నీమిత్రుడున్నే హితుడగు అనంగుని శూరత్వమెవ్వ రెఱుగకున్నారు. రూపము లేకున్నను మన్మథుడెట్టివాడని చిన్న పిల్లలైనను వర్ణింప

కాలము. ఓతురంగవాహనా, పూలబాణములను ధరించినంతమాత్రమున మన్మథుడింతో దిట్టరియని వాని భుజబలముగా దోడుపడుచున్నావు గాని మహానుభావుల త్తైనను దుర్జనులచే మాట్పాటలుగుచున్న లోకోక్తిని మఱచితివి. విషయానురాగశక్తితుల నతిక్రమించువారుడు గదా యల్పుల బలము తెలియుచున్నది. ముక్కంటి కంటిచూపునకే భస్మమైన నీజెలికాని తంత్రములకు మంత్రము లేదనుకున్నావు గాబోలును. ఓశీతకిరణా, దరిద్రుని యాచించుటకు తెలివితేనివాడైనను పాపాలించునా, ఒకవేళ యాచించినను వాడు యాకలిదీఱుచున్నదా. నీవేయాచింతుము. చక్రవాకము లెదురుజూచుచుండగా నింకేల దామసింపుచున్నావు. కడుబడలిన నన్నాశ్రయించుటవలన నీకేమి ప్రయోజనము గలుగుచున్నది. పోపొమ్ము" అని చంద్రునివిధూరుచు, మన్మథుని తాపముల కోర్వజాలక "ఓమన్మథా, నీకూరత్వ మిప్పుడుగదా గనుపించుచున్నది. కూరుడవన్నబిరుదు నీకేదగును. చాలుచాలును. ప్రయోజనముగలచోట నీప్రతాపములను జూపు నశక్తుడవైన నీకు నింటరిగనుండు నాపైజూపిన నేమిప్రయోజనము. వసంతకాలము సమీపించుచున్నది, కాబట్టి ఆకాలమున కేళీవినోదములాడుచు నుద్యానవనమున విహరించు విరహుల నేచబొమ్ము. కాని హంసతూలికాతల్పమున జేరిన మనోవ్యాకులుడ నగు నావలని నీకు దీనాలాపములకంటె శారితోషికము లభింపదు. మన్మథా, పిండము మాతృగర్భమునబడి దన స్థితి నెరిగి గర్భమునందె నశింపుచున్నది. అట్లు లయింపని పిండము వృద్ధిబొంది కర్మభూమిజూచినదైనను నశింపుచున్నది. అట్లు లయింపకున్నను గొన్ని దినములు గర్మభూమినందే వృద్ధిబొంది నశింపుచున్నది. అట్లు నశింపకున్నను గొన్ని దినములు గష్టమును, గొన్ని దినములు సుఖమును బొంది పూర్వజ్ఞానము హరింపబడినదికాగా కష్టమున దుఃఖమును సుఖమున నానందమును బొందుచు లయింపుచున్నది. అట్లుగాకున్నను దయామయుండైన లీలావతారుని కరుణారసమున నశించిన దివ్యజ్ఞానమును మఱల బొందినదైనను నశింపుచున్నది. పుట్టినవన్నియు నిట్టుచుండగా నీప్రతాపమునకు భయపడువారెవరు. ఓఅనంగా, ఖలులు నొకరిని జెరుపజూతురు. వారిగతి నెరుంగరు. అబద్ధములాడుటకు ముందు వెనుక నాలోచింపరు. ఒకరివలన బాధింపబడుచున్నను దమ నీచకృత్యములను మానరు. పరస్త్రీలని యనుమానము బొందరు. కపటవర్తనమున నెంతటివారలనైనను మోసపుచ్చెదరు. దీనులవలె యాచించి ఘూకరిగుట్టు పట్టనడివీథిలో బెట్టెదరు. దారులు గాచి దొంగతనము చేయ నేర్తురు. కాలుదువ్వి కయ్యమునకు పిలుతురు. దేవుని నామమును కలనైన గీర్తింపరు. మంచివారి జెలిమిసేట్టరు. పరుల సొమ్మునకాశింతురు.

విహితులతో గలసి మెలసి యుండువారిని జూడసోవరు. ధర్మ మనుమాట నెరుగరు. మద్యపానాదులు మెండలగు మత్తుపదార్థములను సేవించుటయం దాసక్తులగుదురు. పుట్టిన స్త్రీలగూడుదురు. దమ భార్యలయందు దయయుంచరు. తలిదండ్రుల గష్ట పెట్టుదురు. పరిబాలుర నాదరింపరు. కలిగియున్న దానితో తృప్తి నొందరు. భూత దయ యన్న యెట్టిదో యెరుగరు. ధర్మవాక్యముల వినరు. శాస్త్రముల పాటింపరు. అన్నదమ్ముల నేలిసేతురు. అక్కచెల్లెండ్ర బాధింతురు. పెద్దవారల దూషింతురు. తమ్ముదాము బాగదుకొ నెదరు. భావమర్దుల జంపజూతురు. మంచిజూచి యోర్వ జాలరు. తమకు హితము జెప్పబోవువారిని గొట్టబోదురు. లేనిమాటల గల్పింతురు. కొండెములు జెప్పుదురు. ఒకరి కలిమికి నోర్వజాలరు. పొరుగువారు బచ్చగుండుట నచ్చిరాదు. పాపమన్న భయపడరు. పుణ్యమెట్టిదో యెరుగరు. శరణన్నను విడు వరు. పరదారలపై నిందలు మోపుదురు. తల్లితోనైన గవయజూతురు. నోరుమాట పడరు. ఆచారమనునది యెరుగరు. పేదల నవమానింతురు. అంగహీనుల నపహాసింతురు. సత్యము జేయుటకు సందేహింపరు. శాంతము నెరుగరు. దరిద్రుల దోతురు. సాధుల హింసింతురు. లేనిమిషల గల్పించి యితరుల నన్యాయముగా బాధింతురు. ఓరతీపతీ, వారి ప్రతాపము లింకను జెప్పుటకు వేల్పు పెద్దకైన దరముగాదనగా నే నెంతవాడను. ఇట్టివారల సాంగత్యము దెట్టిపాటుల మల్లంబుల జతగూర్చెనో యివి యవియని యేర్పఱచుట కష్టమగుచున్నది. వీరితోడ చెలిమి జేయువారలగూడ నట్టి గుణము లాశ్రయించును గదా. ఓమన్మథా, జారునితో మాట్లాడెడుయోగ్యులైన లోకములు జారుడనియెదరు. ఇంతయేల. చెప్పుదిను గుక్కకు దోలు రుచియేగాని చెఱకు తీపి గిట్టుచున్నదా. మన్మథా, దుర్మార్గుల నైజగుణములు వారు గలించినదాన వనగా నిక జెప్పవలసినదేమి.'' కరుణలేని ఖలుల కలకాలమారకర్షించుటకంటె కరుణారసపూరితుడగు సర్వేశ్వరు నొక్కమారు దలచుటయే యుచితముగదా యని తనలో దాననుకొనుచు దెలివిమాలి నిద్రబోవుచుండెను.

మదనమంజరి మదనమోహనుని మోహించుట.

ఇచ్చట మదనమంజరి విలాసముగా దన చెలులతో విహరించుచు మదనమోహనుని జూచిన క్షణముననే మమయమునజూచి జీవములను గొనిపోవు యముని వలె దన ప్రాణము నదివరకే పొంచియున్న బూవిల్తునిచే బాధింపబడి మదనమోహనుని యందైక్యముకాగా మూర్ఛబోయి, కొంతకాలమునకు తెలివిరాగా,

దిగ్గునలేచి, నలుదిక్కులుజూచి యెక్కడ దిక్కుగానకయున్న చెలులనొకొక్కరి బిలుచుచు, నొకొక్కరి గద్దించుచు, మాటిమాటికి మతిచెడియుండు, మాటలాడ నోరాడక బెదవులు గదల్చుకొనుచు, కనుదగ్గఱలు రాగానే తలవాల్చియుండుచు, దవ్వాదరింపవచ్చిన చెలులపై బడి కొట్టుచు, బండ్లు పటపట గొరుకుచు, కఠినపదములాడుచు, వీడిన వేణీభరము సవరించుకొనక విచిత్రభ్రమగలిగి, తనలో దాను ముసిముసి నగవులు నగుచు, దన మందిరమునం దచ్చటచ్చట నుంచబడిన చిత్రపటములజూచి మెచ్చుకొనుచు, మాటలాడవదేల యని చేయొక్క బొమ్మను జేరుచు, చేప్పలుదక్క చేయొక చోట నిలుచుచు కాలహారిణివలె మసలుచున్న కామినిని గని చెలులెల్ల దగ్గఱ జేరుటకు భయపడుచు గుంపులుగూడి మనరాజపుత్రి యిట్లు తల్లడిల్లుచుండుట చూడగా మిగుల విచారముగా నున్నది. ఏసమయమునను మనల విడచి యొంటరిగ నుండునది కాదు. ఇపుడు దన క్షేమమును గూర్చి విచారింపబోయినను కసరుచు కొట్టుచున్నది. ఎవరేమి చెప్పినారో. మనకేమైన నాపదలు గలిగినపుడెల్ల నది దన కనుకొని తనకెటుల నుపచారము జేయించుకొనునో యటులే మనకును జేయించుచు మనమెటుల నామెను గనిపెట్టుకొనియుండుమో యటుల మనల నామె గనిపెట్టుకొని చిత్రవిచిత్రములైన గథలను జెప్పుచు, మనోహరములైన పాటలను పాడుచు ధైర్యము జెప్పుచుండెడి వివేకురాలిపుడిట్లు ప్రవర్తించుచుండుటకు రవంతయైన గారణమూహింప నలవికాకున్నది. అరటియాకు ముంటిపై బడినను ముల్లరటియాకు పైబడినను యరటియాకునకే కీడు గలుగునటుల నామెను జేరియడిగినను, యడుగకున్నను భయమగుచున్నది. ఈరెండువిధముల మనకాపద దప్పదు. ఇంక నేమి జేయుదము, రాగొమతిత నిట్లొంటరిగ విడచితిమన్న సంగతి యేడువినిన మనబ్రదుకు లీదినముతో నంతమగుచున్నది. ఇప్పుడిపుడు మనతోగూడి యాటపాటలాడుచు నిట్టి విచ్చిపనుల జేయుచుండుట కేదైన నొక గొప్పకారణముండిననగాని మనప్రభు కూతురిట్లు మసలునా? అనిన నందొకతె, అక్కా, యవునవును, మదనమంజరి మనతో సల్లాపము లాడుసమయమున నీదేశాధీశుడగు సుధర్మమోహన సార్వభౌముని గొమరుడైన మదనమోహను డిపుడీమార్గమున బోయినది నీవును జూచినావు కావా, ఈరేడు వానినిజూచి మన్మథబాణములకు వశమైనదిగా గనుపించుచున్నది. ఆమె మేలుగోరి యుపచారముజేయుచున్న మనకపవాదము సిద్ధించుట నిజము. ఏలకన దాసురాండ్రమైయుండియు నీసమయమున నుపేక్షించుట గొప్ప దప్పితము, అనిన నందొకతె, అవును, నీవుచెప్పినది బాగుగానున్నది. ఇప్పుడు తనలో దానిట్లు

గర్వించుచున్నది చూడుము. ఈమె బతుకులను జూచినా కర్వాటై పడియున్నవారు దీనతు చున్నారుగాని మదనజ్వరగ్రస్తులు కొందరు దరిమచున్నారు. అనిన సంతోషించిరి, ఓసీ చాలును. నిన్ను పుట్టించిన శ్రీరంగనాథులు పెండ్లీమని బోధించినారు. చెడునాటికి తక్కువమాటలాడింతెను పుట్టునని వినవా. కానుకను బుచ్చుకొని వివాహము జేయుచున్న నరకారులందురు. మన కక్కరలేదుగదా వెంటనే వివాహముతో నుంటిమి. చెప్పిన బనులెంత కఠినములైన నట్లు జేసితిమి. ఆమెవలన మనము సుఖముగా బ్రదుకు చున్నామన్నమాట నీకెట్లు మఱపువచ్చెనే. ఇంతటితో నీపెద్దరికము చాలింపుము. మన మందఱ మొకటిగాగూడి రాకొమరితను బట్టుకొందము. అప్పుడు కొట్టినను గొట్టనిమ్ము. మన మెపుడొకరికి దాసులమై సేవకావృత్తి నున్నవారము వారి కన్ని విషయములయందును మన ముపకరింపవలసినది. ప్రాణము బోయినతర్వాత వైద్యునితో బని లేనటుల సమయమునకు నక్కఱరాని మనవలన రాకొమరితకు నేమి ప్రయోజనము గలుగుచున్నది. లోకమున సమయమునకు బనికిరాని దేవుడైనను మెప్పువడయుడనగా మన మెంతవారము. చెలులారా, ఆలసించిన నమృతము విషమగుచున్నది. ఎప్పుడేబనుల నెవ్వరు జక్కబెట్టుకొనుచున్నారో వారు ధన్యులగుచున్నారు. బాధలను బొందక సుఖించుచున్నారు. అవ్వలు బొగడుచున్నారు. మఱియు, నొకవేళ రాకొమరిత మనగుణములను గనుగొనుటకీయుపాయము చేసినను చేయవచ్చును. ఇంక కాలయాపనము దగదు. పోవుదము రండని భయపడువారివలె నటించుచు దిక్కునకొకరు చెదరి రాకొమరిత కెదురుగా బోవుచుండిరి. అప్పుడామె చిత్తభ్రమగలదై మదకుంజరమువలె వారల నెదుర్కొనగా చెలులందఱు గుంపుగూడి పగతునిబట్టుకొన్న బగతురవలె గదలమెదలనీయక బట్టుకొని మెల్లమెల్లగా వెడిపించుకొనుచు బడకటింటిని జేరి పూలపాన్పుపై జేర్చి యుపచారము సేయుచుండగా గన్నులు దెరచి దన్ను బట్టుకొనిన చెలులను జూచి భయముచే గడగడ వడకుచు, ఓయమ్మలారా, మీరెవరు. ఈశయనగృహ మెవరిది. ఈగతిని నొప్పగించుటకై మీ రింత ప్రయాసపడుచున్నారు. అయ్యయ్యో, పరపురుషులమానము లిట్టుల చెరుపుట మీకు ధర్మమా. అధర్మమని తెలిసియు నాలోచింపక నన్నిట్లు చెరపజూచుచున్నారు. మీకును నాబోటి యాడువారుగారా. మీమానములు కొలుపోయిన మీ కెట్లుండును. పరోకని బుద్ధి యిచ్చి పరోకనికి యొప్పుటకా దేవుడు మిమ్ము పుట్టించినాడు. ఓకామినులారా! ఈపాపము నేల నెత్తిగట్టుకొనుచున్నారు. ఈబూతు లెక్కడివి. ఈబూతుకు దెవ్వరు. ఇక్కడ కెరగక నేమిచిం ఓదైవమా తలిదండ్రులం

కాని మక్కువపడ్డ వారికన్న నన్నింతటికి నీ క్రూరభామినుల పాలు చేయుట నీకు న్యాయముగా నున్నదా. ఎంతవారినైన రక్షించుచున్న రక్షకుడవగు నీకు నేనే భారమైనానా. సాధుల రక్షించి దుష్టులను శిక్షించుటచే గదా నిను రక్షకుడని యందఱును బొగడుచున్నారు. నేనేమి పాపము చేసితిని. నను బట్టుకొని యుపచారము చేయువారివలె నటించుచున్న నీ నటనగత్తెలను గొంత పరిశోధింపుము. అంతకంతకు నేమి చేయుదురో యని భయమగుచున్నది. ఓకరుణాకరా, దీనురాలనైన నన్ను బ్రోచుట కిదియే సమయము. నాచెలులందరు నేమైనారో గాని వీరలను దలుముటకు నెక్కుడైతిమె జాలును. ఇంకను దయవచ్చినది గాదా. తండ్రీ నాకేమను పరులపాలు చేయకుము, నీవు తప్ప నిక్కడ నను గాపాడు రక్షకు లెవరున్నారని యుపేక్షించుచున్నావు. నను గదల నీయక యమకింకరులవలె నీచేడియలు గాచుకొనియుండుటచే నెటుల బోవుదమన్న నేమియు దోచకున్నది. వీరి బారి దప్పింపుకొన్న నెంటరిగా బోవుటకు మార్గ మెవరు జూపించుచున్నారు. హా, దేవతలకైనను లభ్యముగాని యీకుసుమవాసన యెక్కడనుండి వచ్చుచున్నది. మందమారుతమును గంధవాహనుడను సార్థకనామము వహించి నాసంకటములను దోడగుచున్నది గదా. నేనెంత అదృష్టహీనురాలను. ఈచెలియలు బన్నీటిని జల్లుటయు కమ్మని కస్తూరికలిపిన యీగంధము నిట్లు బూయుటయు జూడగా నను గొనిపోయి యీమూర్ఖుల దేవతకు బలియిచ్చునటు లగుపడుచున్నది. ఓకోమలనాగలారా, నన్నిటుల బాధించుటకు నేనేమి తప్పు చేసినాను. విడుడు విడుడు. దేవుడు మేలు సేయుగాక. ఓహో, ఎంతబతిమాలుకొనుచున్నను మీమూర్ఖపట్టు విడువకున్నారు. ఇంక నేమి చేయుదును. అరణ్యమునందు శరత్కాలమేఘమున కుప్పింగి కుప్పించి దాటుచు, లేబచ్చిక మేయుచు, వినోదముగా విహరించుచున్న లేడిపిల్లను బెబ్బులి యపహరించినటుల నేనీ రక్కసుల పాలైతిని. ఛీ, ఇక నేటి బ్రదుకు. నను వేడువారిని నేనే వేడుకొనవలసివచ్చినది. తెల్లవారిన నీయాపద దప్పిపోవునని యనుకొన్న నీ బందుకెన్నెలయు నను బరిహసించుటకు నిదియే సమయమని గాయుచున్నది. చక్రవాకముల రొదలు చెవులకు ములుకులై నాటుచున్నవి. తెమ్మెర పరిమితముగా గూయుచున్నవి. కోకిలలేమి చేటు సంభవించెనో గాని కోకో యని యరచుట పనిగా నున్నది. ఇట్లాసుందరీమణి గలవరింపుచున్నను చెలికత్తెలు విడువక యుపచారము సల్పుచుండగా నా తెంపరి చిలుక పంజరమునుండి వీడి విలాసిని నాగరి రాకొమరితకు నుపచారము సేయువారివలె శయనమందిరమున దక్కడక్కడ దిరుగుచు కక

నవయని కూయుచుండగా మదనమంజరి దాని నాదమును విని, అయ్యో! ఖలు గులును జేరి రోదజేయుట కారంభించినవి. ఇంతవరకు నీచెలియలే నను బాధించు చుంటిరని యనుకొంటిని గాని కాదు కాదు బులుగులును దోడైనవి. వన్నియు నన్ను బాధింప దలచుకున్నవో యెరుగజాలకున్నాను. ఓచెలులారా, ఏల తామసించు చున్నారు. ఇదుగో కూయుచున్న నీబులుగును బట్టుకొని గొంచెమైన గనికరింపక నేను జూచుచుండగా గొంతుల వేయుడు, అని యుత్తరవు చేయుగా నాచిలుక చివ్వున నెగరి రాగోమతి యురమున జేరి, ఓ అక్కా, పిచ్చుకను జంపుటకు జంద్రాయుధ మేల దెచ్చుచున్నావు, నొక్కి పట్టుకొనిన మాత్రముననే జచ్చిపోవుచున్నాను, ఈచెలులెల్లను నను జంపుచున్నారు గాని విడువరు గదా, వారలచే నెందుకు జంపించుచున్నావు, మిక్కిలి గారాబముతో బెంచుచున్న నీవే నన్ను జంపుము, నాకు మిక్కిలి మేలు చేసిన దాన వగుచున్నావు, అయిన నింకొకమనవి నాలింపుము, ఇన్నిదినములు నాబలుకులను విని నపుడెల్ల నెంతో యానందమును బొందు చున్నావు, అంత్యకాలమున జెప్పెడు నొకమాటను గరుణించి వినుము. "ఓచెలీ, ఎయ్యెయి స్వాభావికగుణము లెవ్వ రెవరికి దేవునిచే నిర్మింపబడినవో యయ్యయి స్వాభావికధర్మము లెటుల విడువబడును. అట్టిగుణముల ధర్మాధర్మముల నెరిగెడు శక్తిగల మనుజులె యొకప్పుడు పరోపకారచింతన లేక దమ తప్పు లొరులయం దారోపింపుచుండగా బక్షిజాతి నవతరించిన మాబోటిహీనులకు నిక జెప్పవలసిన దేమి, ఉల్లిని బన్నీటిని దూరబెట్టినను దాని చెడువాసన రవంతయైననుండును గాని బొత్తిగా నశించునది కాదు గదా? జడపదార్థముల గతి యిట్లుండగా వివేకము లేని దాననైనను బ్రాణము గలిగి యుండుట వలన సమస్తధర్మాధర్మముల నెఱిగి ప్రవర్తింపు చున్న మనుజులతో నెంతస్నేహము జేసినను నాస్వాభావిక మెటుల విడిచి పోవు చున్నది, ఈసంగతిని గొంచెమైనను విచారింపక వారలను వీరలను నిందించుటచే జ్ఞానమునకు నిందత్వము గలుగును గాని దానిచే గావలసిన కార్యములకు గానీ, దానిచేనైన గార్యములుగాని నిందలబాలు గావలసినది లేదు గదా? అయినను అట్టి గార్యము లన్నియును నిందింపబడుచున్నవి. అటుల నీవును నిందింప బడుదువు. కాంతలకు గుణము ప్రధానమనియు, గుణములేని కాంత రూపవతియైన బరిహసింప బడుననియు, శాస్త్రములు ఘోషింపుచుండలేదా? ఈసంగతిని మరచి నీవేల యిట్లు త్రొక్కటపడుచున్నావు, వచ్చున దెద్దియైనను వచ్చి తీరవలసినది. పోవుదాని నుండమని యెంత ప్రార్థించినను నిలువదు, నీవిపుడు బొందుచున్న సంకటముల నెవ

నైవఁ గోరినారా? క్షణములోపల నన్నియు నశింపుచున్నవి. నీవు సుకుమారివై యుండుటవలనఁ బదిమంది చెలియలిపుడు నిను గాచుకొని యుపచారము చేయుచున్నారు గాని వారిప్రాణముపై గత్తి బడియున్న దిప్పు డడ్డువా రెవ్వరున్నారు, అందఱును నీయాజ్ఞాబద్ధులై చంపుమన్న జంపువారేగాని యవివేకులను హింసించుట న్యాయముగాదని గనికరించు వా రొక్కరున్నారా? అందఱును దమ తమ విపత్తుల నుండి దప్పించుకొనుటకు బ్రయత్నము చేయుచున్నారు గాని యొరులను గాపాడుటకు బ్రయత్నము చేయువా రొకరు గలరా? అట్లు బ్రయత్నించువాఁడు సర్వేశ్వరుడుగా నుండవలసినది. అట్టివానిని శరణు జొచ్చుటచే సర్వశ్రేయము లబ్బుచున్నవి గాని మనుజులచే నేమి బ్రయోజనము గలుగుచున్నది. కలిమిలేము లెండమావు లని యెఱుంగక నప్పటి కలిమి జూచుకొని బరులకు గీడునెంచుట నెప్పుడును గొని తెచ్చుకొనిన ముప్పుగాక వేఱొండు గాదు, ఓమానినీ, నీవేల యిట్లు లేనివగలను గొని తెచ్చుకొనుచున్నావు. పుడమిని యాఁడుబుట్టువు పుట్టుటయె నీచము. ఆదియె జాలు ననక మానము నేల గోలుపోయెదవు. మానము విడిచిన మానిని బ్రతుకొక బ్రతుకా, కులమువారు వెలివేయుచున్నారు. బంధువు లెప్పుడును బలుకరింపరు. తోడివారలు బరిహసించుచున్నారు. కనిన వా రెల్ల లేనివాదులను గల్పింతురు, తలిదండ్రుల మొగములు మాసిపోవుచున్నవి. మగఁడు దనతో గాపురము సేయుటకు సమ్మతింపఁడు. కనపడునపు డెల్ల నత్తమామలు దిట్టుచుందురు, అన్నదమ్ములకు దలవంపులు గలుగుచున్నవి. అక్క చెల్లెండ్రు సరకు సేయరు, అపుడు పుట్టిన బిడ్డయైనను వెకసక్కెములాడుచున్నది. భావమఱఁదులు మన్ననచేయరు, దేవుఁడైన దయదలచఁ డనఁగా నిఁక గావలసిన దేమి, దక్కిన సంగతులన్నియు నీకెఱిఁగింప ననావసరమని దోఁచుచున్నది. కాబట్టి ధైర్యమును విడువక నీవలయు బనులను సాధింపుము. ధైర్యమున కనుకూలింపని బను లున్నవా, ధైర్యము గలిగెనేని త్రిలోకముల దిరుగుచు, సూర్యచంద్రుల గూడి వినోదము లాడుచు, దేవుని దర్శించుచు మరల నెప్పటి కప్పుడు భూలోకమున నివసింపవచ్చును, బుద్ధిమంతులు కార్యాకార్యము లెఱిఁగి యెట్టి యాపదలైనను ధైర్యముచే సాధించి మేలుబొందుదురు, అట్లుగాక ద్వరపడువారు దమంతటఁ దామే చేటుగొని దుఃఖింపుచు రెంటికిం జెడ్డ రేవునివలె నిహపరసౌఖ్యములను గానక బోదురు, కావున నీదుఃఖములను బాసి సౌఖ్యములను బొందక నిట్టి హీనకార్యమునకు బూనుకొనుట జూడఁగా నొరులను నవ్వఁజేయుటయే గాక యశోహాని గలిగించుటకు మూల మగుచున్నది. యశోహాని గలిగిన బ్రదుకొక

బ్రదుకా? పుండుమానినను మచ్చ మానదుగదా. ఏకార్యమునైన విహితము విహితగ దని దీర్ఘాలోచనము జేసి చేయుట కల్పింపబడెను గాని కోరినపుడె గావలయునన్న మూర్ఖత్వములో రోదనము జేయుట శరీరాయాసమును గార్యములు సమకూరక దుఃఖమును గలుగుచున్నది. ఓ సఖీరత్నమా, తెల్లవారునట్లున్నది, కాగా నింతటితో నను జంపి సుఖముగ నిద్రింపుము. పగటిని మాటాలాడుట బనులును రాత్రివేళల నిద్రయును జెడునని వినియున్నావు కావా.'' అని యుపదేశించిన చిలుకపలుకులను విని దనకు జేయబడిన యుపచారములచే తాపము నశింపగా బ్రకాశింపుచున్న మొగము గలదై, ''ఓ శుకరత్నమా, జేతులార నిను జెంపుమన్నందుకు మంచి యుపకారము జేసి జంపమని గోరుట నాకతిదుఃఖమును బుట్టించుచున్నది. నీవు జేసిన యుపకారమునకు బ్రత్యుపకారముగా నాప్రాణములనైన నిచ్చుచున్నాను గాని యెక్కనాటికి నిను జంపుటకు సాహసింతునా,'' అని బలుకుచు దన్ను జుట్టుకొని నిలుచున్న కాంతలను జూచి మందస్మితవదనారవిందయై, ''ఓ తల్లులారా, మీ రెంతో భాగ్యశాలులుగాని బూర్వజన్మవిశేషమున నిట్టి సేవకావృత్తికి బాలైనారు; పుణ్యాత్ములైన మీవలననే గదా బోయిన ప్రాణములైనను వచ్చినవి, పాపాత్ములైనను మిము సేవించి పుణ్యమును సంపాదింతురు. పూవిల్తుని మహిమచే జిత్రపటమును జూచి బురుషుడని భ్రమించి యుపచారము జేయుచున్న మిమ్ము జాల దూలనాడి ముద్దుల మాటగట్టునట్టుల మాటాడ నేర్చిన జిలుకనుగూడ జంపమంటిని'' ఈమాటలను జిలుక విని ''అక్కా, నీకును మన్మథుడన్న బిచ్చిపట్టినది, బాల్యమునందును ముసలితనమునందును లేని మన్మథుడిపుడు మాత్ర మెక్కడనుండి వచ్చుచున్నాడు మనము దినుచున్న బదార్థములు జీర్ణమై రక్తరూపమున శరీరమున వ్యాపించి ప్రాయము హెచ్చినకొలది పుట్టినపుడె దన్నాశ్రయించి షడ్వర్గమునందలి కామవర్గము నంకురింపజేసి శుక్లరూపమున బురుషులయందును, శోణితరూపమున స్త్రీలయందును వర్తించుచు నరపటుత్వము గలిగియున్నంతకాలము నాకర్షణశక్తి గలిగి యిట్లనేక వికారములను గలిగింపుచుండును, దీనినే మోహమని యనుచున్నారు. నరముల సత్తువ జెడిన నాకర్షణశక్తియు నశించుచున్నది, ఆకర్షణశక్తి నశింపగానే మోహము గరిగించుచున్నది, మోహము గరించుటేని లోకము క్షయించును గాన దైవనిర్మాణమైన యీ జంతుజాలములన్నియు మోహమున కరదై సుఖదుఃఖములను బొందునట్లు లేర్పరుప బడినది, దీని కెవరేమి జేయగలరు. ఎవ్వరి యందు నేదే యవస్థ లేకాలమున వర్తింపవలయు నా యా యవస్థ లాకాలమున

వర్తించుచున్నవి. అట్లు వర్తించునట్టి గుణముల ననుసరించుట లోకలక్షణమనియు, త్యజించుట లోకవిరుద్ధమనియు పెద్దలు వచించుచున్నారు. మఱియు నిదియే సంసారమనియు, సన్యాసమనియు వాడబడుచున్నది. దీనికేల వగచుచున్నావు" అని పలికిన నామాటలకు మిక్కిలి సంతోషింపుచు, "ఓ కీరరాజమా, నీవలన నా మనోవ్యాకులమంతయు మాయమై పోయినది. జ్ఞానమే సమస్తకార్యములకు మూలమనియు, జ్ఞానములేనిచో లోకము లంధకారముచే నిండుకొని యుండుననియు, కన్నులున్నను కానరావనియు, దానిని మించినది వేరొక్కటి లేదనియు, అదియే సృష్టిస్థితిసంహారములకు మూలమనియు, అదిలేకున్న ప్రాణులకు ప్రకాశములేక క్షయింప జేయుననియు, గావుననే సర్వసమ్మతమైన జ్ఞానము ననుసరించి మెలగుట శ్రేయమనియు దెలియుచున్నది." అని కీర్తింపుచుండగా సూర్యోదయ మగుటగని చెలు లెల్లరును దమతమ పనులను జేయబోయిరి. మదనమంజరియు శయనగృహము విడచి కాలోచితకృత్యములను దీర్చుకొని తన నిజమంటపమును జేరి రాకొమరు నేయుపాయమున పెండ్లియాడ దగునని మనమున నాలోచించుచుండెను.

సుధర్మమోహనసార్వభౌముడు మదనమోహనుని గానక దుఃఖించుట.

ఇచ్చట మదనమోహను డీప్రకారముగా మదనాలాపములకు మిక్కిలి దపించి దన శయనగృహమునందే నిద్రింపుచుండుట, సుధర్మమోహనసార్వభౌమునకు దెలియదు గావున కొమరుని గతి యేమయ్యెనో యని లోలోన దుఃఖించుచు, "అయ్యో, లేకలేక సుపుత్రు డొక్కడు బుట్టినాడని సంతోషముగా నుంటిని గాని ముందుగతి కొంచెమైనను విచారించినవాడను గాను, వేడుకగా బురసంచారము జేసి మరలి వచ్చునని దలంచితిని గాని చిన్నబాలుడని గొంచెమైనను విచారించి వెంట నెవ్వరినైనను బంపకుంటిని. ఆలోచనలేనివానికి యేకార్యమైన నతిప్రయాసము గలిగించునని చెప్పుచున్నారు గాని ముందు వెనుక విచారింపని వాని కంతకంటె ప్రయాసము గలుగుట లోకస్వభావమని తెలియుచున్నది. ఈసంగతిని బూర్ణముగా నెరిగియు నింత యాపద గొని దెచ్చుకున్నాను. దరిద్రునకు నిక్షేపము దొరికినను, రూపవతియైన కళత్రమున్నను, రాజ్యాధికారము గలిగినను గష్టముచే ప్రాప్తించు నటుల నావంటి మందభాగ్యునకు బ్రయోజకుడైన కొడుకు లభించియున్నను గష్టముచే గలుగుచుండును గాని సుఖమెప్పుడు గలుగుచున్నది. కొడుకులు లేనంతవఱకు

గొడుకులు లేరన్న విచారమునకును, గొడుకులున్నను కష్టము గలుగునన్న విచారమునకును మూలకారణమైన ప్రేమ నన్ను బాధింపక యెట్లు విడుచును. కొమరుడు పోయిన గతియేగాని వచ్చిన గతి యింతవరకు దెలిసినది గాదు. దుర్మార్గులతోఁగూడి వినోదముగా వనములయందు సంచరింపుచు వన్యమృగముల వాతబడి దుఃఖించుచున్నాడో, సమయము గని పెట్టి పరరాజులెవ్వరైన బట్టుకొనిపోయి చెరసాలయందుంచినారో, క్రీడాసక్తుడై మడువులలో దిగి జలచరముల పాలైనాడో, యే విషయము నాలోచించిన నేమియు దోచకున్నది. ఏవిషయ మెట్లున్నను నా యాజ్ఞ మతి లేక గాని చేయజాలడు. ఇది యిట్లుండగా నేడుమాత్ర మీవిధముగా నా సన్నిధానమునకు రాని హేతువును గనజాలకున్నాను.''

అని గలతపడుచు గొమరునిమీది భ్రాంతిచే రాత్రియంతయు నిదుర రాక యెట్లనో గడపి తెల్లవారకమునుపే స్నానసంధ్యాది కృత్యములను దీర్చుకొని లక్ష్మీవిలాసమైన సభామంటపము జొచ్చి దేదీప్యమానమై వెలుగుచున్న సింహాసనాసీనుడుగాక నిట్టూర్పులు నిగుడ్చుచు నిస్పృహుడై యొకచోట గూర్చుండెను. ఆసమయమునందు రాచకార్యములను పరిశీలింపుచున్న మంత్రిపుంగవుడును, సభను నిండుకొనియున్న సామంతరాజులు బండితులు మొదలగువారును, రంభోర్వశి మేనకాది వేశభామినులు సహిత మహదాశ్చర్యము బొందునటుల వినోదముగా నృత్యగీతవాద్యములను సల్పుచున్న నటవిటగాయక దాసదాసీజనములును భయకంపితగాత్రులై నిలుచుండిరి. కొంతసేపటికి మంత్రివరుడు తెలివి తెచ్చుకొని స్తంభీభూతులై నిలుచున్న జనములను జూచి ''ఔరా, ఇదియేమి చోద్యము, రాజునకు బట్టిన దశ సభాజనములనుగూడ బీడించుచున్నది. మన మిపుడేదైన నొక యుపాయముచే సార్వభౌమునకు గలిగిన మనోవికాసమును సంహరింపకున్న రాచకార్యములకు ననర్థములు గలిగి, రాజ్యమునకు జేటు సంభవింపుచున్నది. రాజ్యము చెడగానే రాజునకుమాత్రము గాక నాకును కీడుగలుగుట దప్పదు. కాబట్టి యిపుడే పని యెట్లైనను ముందు జాగ్రతపడవలసినది యావశ్యకము, రొంపిలో దిగి కాళ్లు చేతులు గడిగికొనుటకు నీళ్లను వెదుకుటకంటె రొంపిలో దిగకుండుటయే మేలుగదా. సర్వవిషయములును రాజు బరిశీలించుటకు మునుపే చక్కబెట్టబడుచుండగా నీవిషయమున రాజునకు విచారము మనమున నాటినదని యెట్లూహింపవచ్చును. రాజ్యాంగవిషయములకు సంబంధముగాని కార్యమేదో యొకటి యుండవచ్చునుగాని నిజముగా రాచకార్యమేమైన చండశాసనముల కరణియై మనల నీరాజు బాణములతో విడుచునా?

ఈవిషయములను గురించి ముచ్చటించుటకు నేనేల భయపడవలసినది," అని ధైర్యము తోప వెల్లవిల్లగా లేచి యెదుటకు బోయి సాష్టాంగ దండప్రణామంబు లాచరించి, సభక్తిపూర్వకముగా నిట్లు విన్నవింపసాగెను. "మహారాజరాజేశ్వరా, సమస్త జీవ రాశులును దేవుని పాదములే గతియని సేవించునటుల యేలినవారి పాదారవిందము లకు సదా దాసులమై దేవర పాదధూళి సోకిన మాత్రమున పాపము లన్నియు బరి హారముకాగా దివ్యదర్శనముచే మహదానంద సుఖము గలుగునని పౌరులందరును కోలాహలముగా నెక్కడజూచినను గొలువుకూటమున నిండుకొని నిరీక్షింపుచుండగ, లోకము నంటియున్న తేజఃపుంజముల నన్నిటిని నాకర్షించి దివ్యతేజోమూర్తియై భద్రసింహాసనమున నెలకొని దేవర పాదము లెప్పుడు సోకిన బవిత్రత గల్గునో యని శ్రీదేవి తాండవమాడుచుండగా దేవర లాస్థానమునకు విజయము చేసినను సందర్శన మొసగక యింత కాలము విముఖులై యుండుటచేత గనిపెట్టుకొనియున్న దాసు లందరును గడప్రాణములతో దత్తరపడుచున్నారు. ఏలినవారి మనమున బాదుకొని యున్న విచారము నొక నిమిషమాత్రమున హరించుటకు గర్తవ్య మాలోచింప గలిగిన దాసుడు సర్వకాల సర్వావస్థలయందును సముఖముననే కాచుకొనియుండగా దేవర వారిట్టిస్థితికి గట్టువడియుండుట నందరకును సహింపశక్యము గాని వేదనగానున్నది. ఎప్పుడే యసంగతమైన స్థితి సంభవింపనున్నదో అప్పు డాస్థితి యేరూపకముగానైన సంభవించి తీరవలసినదిగాని సంభవింపకుండునటుల జేయుటకు సిద్ధాదులైనను సాధ్యులుకారనగా మనుష్యమాత్రు లెంతటివారలో దేవర లెఱుగని విషయము కాదు, విధిలేక సంభవించినది సంభవింపగా ముందుగతిని గూర్చి విచారింపవలెను గాని సంభవించిన దానికై వగచుట మఱింత దుఃఖమున కెడమిచ్చుచున్నది. దుఃఖ మున్నంతవరకు ధైర్యము గలుగకపోగా మనోసంకటములు హెచ్చి ప్రాణములైనను గతమగుచున్నవనుటకు సందియము లేదు. పండితు లెప్పుడును దమకు గలిగిన విచార మును దాముపశమనము చేసుకొను నంతటి శక్తిపంతులయ్యును సందేహములు బాపు కొనుటకు చిన్నపెద్దలతో బ్రసంగించి యాదరణీయములైన ప్రశంసాంశములచే దమ బమలను జక్కబెట్టుకొని విచారమునకు లేశమైన నెడమీయక సుఖమును గనుచున్నారనియే గదా సంశయ నివృత్తికొరకు సంఘము లుండినగాని పనులు సమకూరవని యనేకసంఘములు స్థాపింపబడి నియమములైన కార్యములు నిస్సంశయ ముగా నివృత్తికాబడుచున్నవి. అట్టి నిపుణులైన సాంఘికు లిపు డాస్థానమున నెందఱో గనిపెట్టుకొనియుండగా, నీరీతి ఖిన్నభావనులై, నిమ్నకంఠులై, విస్మారు

లై, నిశ్చేష్టులై యొకచోట బలవంతముగా గూర్చుండుట దేవరల కావశ్యకమై మున్నది.'' అని విన్నవించుచున్న మంత్రివాక్యములను విని సుధర్మమోహనసార్వభౌముడు దనకేమియు దోచక కొంతతడవు దాళి మంత్రి నవలోకించి ''సుబుద్ధీ, ఏకారణముచేతనో గాని నీవిప్పు డుపన్యసించుచున్న వాక్యములను వినుటకు గొంచెమైన నుత్సాహము గావరాకున్నది. సాధారణముగా నెల్లకాల మెల్లావస్థలయందు బ్రపంచ విషయములనే వినుటయందును, బ్రసంగించుటయందును, దత్సంబంధములైన కార్యములను జేయుటయందును, మనము స్థిరపడియుండుటచే వివేకమును సాధించుటకు లేశమైన నెడమీయక పోగా తుట్టతుదను మనగతి హీనపాత్రతకు లోబడి దుఃఖించుచున్న మనోవస్థ దిట్టముగా మనమునందు బుకికొల్పబడి బాధించుచున్నది. ఈవిషయమును సాధించుటకు రాజ్యమంతయు నీయధీనము జేసి వనమునకు బోవ నిశ్చయించుకొనియున్నాను.'' అని పలికిన నవంతి రేనిపలుకులు చెవులకు ములుకులైనాట మంత్రివరుడు మిక్కిలి దైన్యము నొంది ''మహాప్రభూ, ప్రపంచవ్యాపారమున బూర్ణానుభవము గలిగిన దేవరవారి వాక్యముల నాదరణీయములౌనా, అయినను దాసుని మనవి గొంత జిత్తగింపుడు. లోకమునందు గొన్నికార్యములు గొందర కనుకూలములై మహదానంద పదవిని గలిగించుచు, గొందరకు విషాదమును గొనిదెచ్చుచు, గొందర కంతమాత్ర మనుకూలింపకుండుటయు జూడగా నేదో యొక గొప్పకారణ మొకటి గలిగి యుండవలసినది. అట్టి కారణమే లేకుండెనేని యొక్కనికి సమ్మతించినకార్యము మఱియొక్కనికి సమ్మతింపకుండునా, ఒక్కనికి సంతోషమున దేలించిన కార్యము మఱియొకని విషాదమున ముంచునా, ఒకనికి సంతోషమును, మఱియొకనికి విషాదమును గలిగించిన కార్యము మఱియొకనికి బట్టుబడకుండునా, ఈకారణమును గనుగొన నేరకయే గదా కొందఱిట్లు దత్తఱబడుచున్నారు. కనుగొనినవారు సుఖించుచున్నారు, కనుగొనుటకు బ్రయత్నించి గొందఱు దుఃఖించుచున్నారు. గొంద ఱీప్రయత్నమునే పూర్ణముగా మానుకున్నారు. ఇట్టివారిని సర్వదా జూచుచు, ముచ్చటించుచు, నాదరించుచున్న సార్వభౌములకు దెలియని విషయము లేమున్నవి. మాణిక్యమ్ము దాలివిశేషమైనను అగ్నియందు బడినమాత్రముననే నశించుచు గడ్డిపోచతో సైన సాటిగాక సానబట్టినంత మిగుల బ్రకాశించుచు రాజాధిరాజుల కిరీటముల జేరి వన్నె కెక్కుచుండుటకు గల కారణము దేవర లెఱుంగరా. రోగియగువా డనుపానవిశేషమున నౌషధమును సేవించినగాని దన రోగమును ద్వరలో నివర్తి జేసుకొనలేనన్న భ్రాంతిచేత నౌషధ

మంటయు నొక్కమారు క్రమించిన రోగమును హెచ్చించి ప్రాణములను గొను చున్నదే కాని రోగమావంతయేని త్రుంచుచున్నదా. ఇట్లుండుటచే పాంచభౌతిక రూపములో గూడియున్న నీయాత్మను సాధనాదిక్రియల వలన బరమాత్మునితో లయింపజేయుటకు సాధ్యమగుచున్నది గాని వనముల జేరినంతమాత్రమున దనంతట తానారూపమును గ్రహింప జాలునంతటి శక్తి వెయ్యింటనాటికైనను గలుగుట దుర్లభమే యని పెద్దలు వక్కాణింతురు. ఈగతిని గూర్చి ప్రయత్నించిన పూర్వపు రాజన్యుల జరిత్రములు విను నపుడె మనమునకు భయమును గంపమును బెనగొను చుండగా దేవర లెట్లు విపినాంతరముల నొంటరిగా సాహసింప గలుగుదురో యన్న విచారము దాసుని బాధించుచున్నది.'' అని గన్నీటి ధారలు గార్చుచు నిలుచున్న మంత్రి నవలోకించి ''సుబుద్ధీ, నీవేల యిట్లు జింతింపుచున్నావు, మేరు సమానుడ వైన నీవే భయపడుచు నొకమూల దాగియుండుటకు బ్రయత్నించుచుండగా దృణ ప్రాయు లీలోకమున నొకదండము బెట్టి పాతాళమునకు శరణాగతు లగుదురేమో. చేయుక జేయక మంచికార్య మొకటి జేయ దలచుకొన్నపుడు మంచివ్రతము నే బూను చున్నావు. ఇందుకా యింత ప్రయాసముతో ముచ్చటించుచున్నావు. సూదంటు రాయి దనకు సంబంధించిన లోహపువస్తువుల నెంతభారమైన నాకర్షించుచు దనకు సంబంధించని పదార్థము లెంతజాలకనివయ్యును యాకర్షింప జాల నటుల దమకు వలయుదానిని గష్టమని సాధించుట మానుకున్నారు. దమ కనాయాసముగా లభించినను దమ కక్కఱ లేనిదాని బొందుదురా. ఎవనికి శాంతము లేక, మదము నిండి, మత్సరము హెచ్చి, మోహము గలిగి, లోభమె ప్రదానగుణమై క్రోధ మవా ర్యముగా జొట్టుకొని కామము విడువక కలకాలము గష్టపెట్టుచుండునో యట్టివానిని గూర్చి ప్రసంగించుట వివేకులకు బనియేమున్నది. రాజాధిరాజుల గిరీటముల నెంతో భద్రముగా నలంకరింపబడి సూర్యులు కెదురునటుల బ్రకాశింపుచు లోకము నంతు వానికెక్కువ మాణిక్యముయొక్క ఘనతను గనుగొనజాలక క్షుద్రజంతువులా నీచముగా నెంచునటుల మనుజులు మౌనవ్రతుని మూగయనియు, మాటలాడువానిని వదరుపోతనియు, శాంతముగలవానిని బిచ్చివాడనియు, గోపిని జండాలుడనియు, బలముగలవానిని దిండిపోతనియు, బలహీనుని లోభియనియు, శృంగారగాత్రుని సరసుడనియు, కురూపిని పాపియనియు, కఠినవాక్యము లాడువానిని దుర్మార్గ డనియు, మంచిమాటలాడువానిని స్తోత్రపాఠకుడనియు, కలిమి గలిగిన వానిని డాంబికుడనియు. యాచకుని దరిద్రుడనియు. పండితుని చలచిత్తుడనియు. మంద

మతిని మూఢుండనియు, భోగిని విటుండనియు, అభోగిని వంచకుడనియు, జారుని
నీచుడనియు, న్యాయవంతుని పక్షపాతకుడనియు, అన్యాయవంతుని దయలేనివా
డనియు, ఉపకారిని పిచ్చివాడనియు, అపకారిని పాపియనియు, రోగిని [illegible]
డనియు, సుఖముగానున్న వానిని సామాన్యుడనియు, అపరాధిని మూఢుడనియు,
నిరపరాధిని దోషియనియు, అడకువ గలిగినవానిని సేవకుడనియు, కిట్టరిని గర్వి
యనియు, ఆచారవంతుని కపటవర్తనుడనియు, అనాచారుని కులహీనుడనియు,
నూరదియగువాని ద్రిమ్మరియనియు, ఇంటనున్నవానిని సోమరియనియు, సంసారిని
పామరుడనియు, సన్యాసిని వేషగాడనియు దలంచుచున్నారుకాని యథార్థమును
గనుకొనుటకు నెవ్వరు ప్రయత్నించుచున్నారు, అట్టి యథార్థమందలి గనుగొని
యుండులేని సంశయవృత్తి లేక లోకమంతయు సమముగా నుండక పోయినదా.
ఈసంశయవృత్తి మనల నందఱను బీడించుట వలననే గదా సుఖించుచున్న సౌఖ్య
లేమియు, దుఃఖించుచున్న నుపశమనము సేయకుండుటయు నను నీరెండుగుణము
లకు బాత్రులైనాము. ఇట్టి వారి సాంగత్యము గల వారి కెట్టి గుణము లబ్బునో నీకు
దెలియదా. కాబట్టి దుర్మార్గులకు దూరముగా నుండవలె నన్న మన పూర్వుల
వాక్యము వేదవాక్యమై యిన్నిపుడు హెచ్చరింపుచున్నది. ఇట్టివారితోడ గలసి
మెలసి కాపురము సేయుటకంటె కామాదిగుణములను విడచి కాననముల పాలై
భగవంతు నేమరక భజింపుచుండుట నుత్తమము గాదా.'' ఈ వచనములను విని
మంత్రిపుంగవుండు మఱల నిట్లని చెప్పసాగెను. "రాజేంద్రా, ఈ భూమండలము
నంతయు నేకచక్రాధిపత్యముతో బాలించుచున్న సార్వభౌములకు సాధ్యముకాని
పని యొకటి గలదా. ప్రపంచజ్ఞానము కలిగిన వాడొక్కొక్కడును ఆత్మ
జ్ఞానమును గూర్చి విచారించుచునే యుండును. అయినను ఆకలిగొనిన వాడన్న
మును దినుట వలనను, దప్పిగొనువాడుదకములు త్రావుట వలనను, దుర్మార్గుడు
మంచిగుణములు గలవాడగుటవలనను, జారు డేకపత్నీవ్రతు డగుటవలనను, వాసన
లేని పువ్వులు సువాసన గలవౌటవలనను, దరిద్రుడు ధనికు డౌటవలనను, మూగ
మాట్లాడుటవలనను, లోభి దానము జేయుటవలనను, అబద్ధీకుడు నిత్య సత్యవ్రతు
డగుటవలనను, స్త్రీలు పతివ్రత లగుటవలనను, అనాచారుడైనను కులమువం
దుడగుటవలనను, వేశ్యలు కులకాంత లగుటవలనను, పిశాచారి యోగవిదుడగుటచేతను,
మూఢుడు తెలివి గలవా డగుటవలనను, పాపాత్ముడు పుణ్యాత్ము డగుటవలనను,
గొడ్రాలు పుత్రవతి యగుటవలనను, నపుంసకుడు భోగముల ననుభవించుటవలనను,

రోగి యారోగ్యవంతు డగుటవలనను, సోమరి పరిశ్రమమువలనను, అంధుడు జూడగలుగుటవలనను, కురూపి సౌందర్యవంతు డగుటవలనను, పండితుడు సభల సిగ్గుపడకుండుటవలనను, జ్యోతిష్కుడు నిజము చెప్పుటవలనను, దేశద్రిమ్మరి పురమున స్థిరముగ నుండుటవలనను, బలహీనుడు బలవంతు డగుటవలనను ప్రకాశింపుచుండునటుల మనుజులును పరమాత్మ నెఱిగిన గురువుల నాశ్రయించి వైరాగ్యవంతు లగుటచే ప్రకాశింపుచుందురు గాని, పేరు గల పట్టణమును, మచ్చగల జంతువును, రుచిగల పదార్థమును, దయగల దొరయును, ముద్దుగల యువిదయును, హద్దుగల రాజ్యమును, ఫలితముగల వనములును, వెలగల పదార్థములును, నశించెడు ధనమును, అసత్యమాడెడు మనుజుడును, పాపముగల రాజును, కోపముగల గురువును, ఆశగల బ్రాహ్మణులును, శౌర్యముగల బంటును, దుఃఖముతో గూడిన సౌఖ్యమును, శాంతముతో గూడిన కోపమును, లోకమును యలంకరించుకొని యున్న విధముగా దమయందు బసలేక పోయినను పసగలిగిన గావి వస్త్రములను ధరించుకొనిన మాత్రముననే యోగులై శిష్యవర్గములను వెంటబెట్టుకొని పట్టణములవెంట బల్లెలవెంట దిరిగి పెద్దయోగులమని దామె ప్రకటించుకొని యాచకులవలె నరులను బీడించుచు నెన్ని వత్సరములైనను పట్టణములనే గనిపెట్టుకొనియుండు యోగులు కేవల సామాన్యులు గాని జ్ఞానోపదేశము జేయగలిగి నంతటి శక్తివంతులేమో దేవరలే యోచింపగలరు. అట్టివారి యోగ్యతలను దెలుసుకొనజాలక గురువులన్న భయముచేత భక్తిపూర్వకముగా సత్కరించి వారి కైశ్వర్యమునంతయు తాము గొని బ్రహ్మానందమును లుండగా దమ్ము నాశ్రయించిన దరిద్రదేవతను జూచి పరమానందమును బొందుచు నెందరిప్పటికి నిర్భయముగా మన కారాగృహవాసము జేయుచున్నారు కారు. ఆహో! యా పాపము ఆచార్యులని సత్కరింపబోయి దేవుని గలనైన బొగడని జంపాతో గీర్తించుచు, దాము గొన్న పదవిని జూచినారా. ఈ యాశా పిశాచము లింతకంటె దమ శిష్యుల కుపకార మేమి జేయగలరు. యముని పేరు వినిన మాత్రమున బ్రాణులు బరువు లెత్తువట్లు వీరు ప్రసన్నమైనతోడనే సర్వసమును వీరి పాలు కాగా ప్రాణములను విడిచిన ప్రేతములైనను బరువు లిడుచున్నవి. వీరెంత దపఃసంపన్నులో గాని కాలూనిన మాత్రముననే మేరు పర్వతమైనను గరగి నీరగుచున్న దనగా నిస్సారులైన మనుజులు నిలకడతో నెట్లుండగలరు. ఇంతేగాక వీరి సుగుణము లింతని వర్ణించుటకు భాసుడు సమర్థుడైనను గాలయాపనముచే దేవరలకు మనోయాసము గలుగు నన్న విచారముచే నింతటితో ముగించుచున్నాము. ఇట్టి విరత

నేత్రములతో లోకమునకు బవిత్రతను గలిగించుచున్న మహనీయులే కదా యట్టి కలుగుటవలన సమభావయోగ్యులైన మహాపురాణ పురుషుల దల్లిదండ్రులైనను, అన్నదమ్ములైనను, ఆలుబిడ్డలైనను, అక్కచెల్లెండ్రలైనను మొదలగు బంధువులను గలిగి యున్నను, స్వర్గలోకమునందు గాని, వైకుంఠమునందు గాని, సత్యలోకమునందు గాని, కైలాసమునందు గాని, వాసము చేయగలిగినను, భూమ్యాకాశముల క్రిందగాని మీదగాని సంచరింప గలిగినను, దేవలోకముల వసించెడు గన్యల ననాయాసముగా బెండ్లి యాడగలిగినను దూషణ భూషణ తిరస్కారముల యందు నిచ్చ లేక సకలప్రాణులను తానని భావించుకొని యెక్కడ జూచినను తానై తిరుగుచుండెడి పరమసాధువులు లభించుట దుర్లభమే యనియు నొకవేళ నట్టిమహాత్ముల సాక్షాత్కరించినను మూఢులు గనుగొనుట దుర్లభమే యనియు నొకప్పుడు గనుగొనుట కవకాశము గలిగినను దా ననుభవించు ప్రపంచజ్ఞానము నాత్మజ్ఞానమున కడ్డమాయు దనియు, అట్టి జ్ఞానోపదేశమును బొందినను క్రమముగా సాధించుట మిక్కిలి గష్టమే యనియు, ఎక్కువేండ్లు దపస్సు జేసిన బ్రహ్మవేత్తలైనను దమ మనములను స్థిరపరచుకొన జాలక భంగపడిరనియు నీకారణముచే మరికొంద రడవులలో నైన దారాపుత్రాదులను విడువజాలక నచ్చటనే వసింపుచున్నారనియు నన్నవచనము లెవ్వి దేవరవారికి విశదము గాకున్నవి. సర్వవిషయముల నెఱిగిన దేవరవారలకు మూఢుడైన దాసు డేమి విన్నవించుకొనఁగలడు. ప్రభువు లేకార్యమును జేయ దలచినను దాసులకు బరమానందకరమే యైనను, దాసు డెల్లపుడు ప్రభువుల క్షేమమును గూర్చి ప్రయత్నించుట నత్యావశ్యకము గదా.” ఈమాటలను విని సుధర్మ మహారాజ సార్వభౌముడు “సుబుద్ధీ, నీ వేమైన జెప్పుము గాని నే నిక నిప్పుడు రాజ్యపాలనమును జేయజాలను. నీవిషయమును గూర్చి విచారించుట మానుకొని నాకొఱకేల దుఃఖింపుచున్నావు. లేశమైనను దామసింపక రాచకార్యములను జూచుకొనరాదా” అని పలికెను. ఈపలుకులను విని మంత్రిపుంగవుడు “భూపాల తిలకా, దేవరవారి యుత్తరువులను శిరసావహించుట దాసునకు గర్తవ్యమైనను రాజ్యమును పాలించునపుడు, దేవరవారినా, నన్ననుసరించుకొనియున్న వారినా, యీరాజ్యమునందు గాపుర మున్నవారినా, మరి యెవ్వరిని సంతోషపెట్టుట కీవు డీరాజ్యము నంగీకరింప బోవుచున్నాను. లోకమునం దందఱును జ్ఞానులుగాను, అజ్ఞానులుగాను యున్నారు గాని యందఱును జ్ఞానులైన లోక మెక్కడిది. లోక మనఁబూట యొకటుండెడిది. జ్ఞానానందముచే గప్పఁబడి మాయను గాక పోయినచో

జ్ఞానాజ్ఞానములతో గూడియుండుటచేతనే గదా మనుజులు లోకమునందు వసించు చున్నారు. ఈ జ్ఞానాజ్ఞానములే ప్రపంచావస్థను బట్టి మంచి చెడ్డలన్న పేర దళములగా మారి లోకమును వృద్ధిపొందించుచు నడుపుచున్నవి. ఈ మంచి చెడ్డలు లేనివానికి లోకమే లేదు. మఱియు నీ మంచిచెడ్డలవలన గలిగిన ఫలాఫలముల ననుభవించుచున్నపుడు జ్ఞానముచే సంతోషింపుచు నజ్ఞానముచే దుఃఖించుచు, బంధుజనులయందు దాక్షిణ్యమును, భృత్యులయందు దయయును, దుర్జనులయందు గపటమును, సాధుజనులయందు ప్రీతియును, దనకంటె పెద్దవారియందు భయభక్తియును, బండితులయందు నీతియును, ప్రభువులయం దడకువయును, శత్రువులయందు శౌర్యమును, గురువులయెడ శాంతమును, స్త్రీలయందు దిట్టతనమును, ధనమునందు గాంక్షయును, గలిగి వర్తించుచు దమ కార్యముల భగవంతుని కర్పించుచు జ్ఞానాజ్ఞానములతో గూడుకొనిన వారైనను సుఖదుఃఖములు లేక సదానందమున నోలలాడుచు సాక్షాన్మోక్షమును బొందిన వారెవ్వరు నరణ్యములలో వసింప బూనుకున్నారు. లోకమునందు వసించుటచేత కష్టములే గలుగుచున్నవనియు, నరణ్యములకు బోయిన సుఖము గలుగుచున్నదనియు దలంచుకొని వనమునకు బోయిన మాత్రమున గష్టములకు విశ్రాంతి గలుగుచున్నదా? అరణ్యము మాత్ర మెక్కడనున్నది. లోకమునందు వసించుచున్న వానికి సుఖ మేవిధముగా గలుగ బోవుచున్నది. వైరాగ్యవంతులై పరము సాధింప బూనుకొనిన వారికి లోకమనియు, నరణ్యమనియు, సుఖమనియు, దుఃఖమనియు, శీతలమనియు, నుష్ణమనియు, గలిమియనియు, లేమియనియు, చావనియు, బుట్టుకయనియు, గోపమనియు, శాంతమనియు, దూషణమనియు, భూషణమనియు, దిరస్కారమనియు, సత్యమనియు, నసత్యమనియు, కామమనియు, క్రోధమనియు, లోభమనియు, మోహమనియు, మదమనియు, మాత్సర్యమనియు, రాత్రియనియు, బగలనియు, బ్రతిష్ఠయనియు, నప్రతిష్ఠయనియు, నాకలియనియు, దప్పికయనియు నన్న భేదమున్నదా? ఈ భేదములు లేని వారెక్కడ నాపురమున్న నేమి, వారి కదియె మోక్షము గాక పోయినదా. దేవర లీవిషయమును గూర్చి దృఢముగా విచారింప వలెనన్న గోరికచే పెనగొనబడి గదల మెదలనీయక స్తంభీభూతునిగా జేయబడిన దాసుని మనోసంకటములు వారునటుల దేవరవారు దయ మెసగ నుందురేని దేవరవారి చరణములను సేవించుట మునుపే దాసుడు మనోవాక్కాయ కర్మములన్న త్రికరణ శుద్ధిచే దేవుని గీర్తింపుచు దేవరవారి పాదసన్నిధినే మరణించి మోక్షమును బొందుచున్నాడు.”

అతి వ్యధచిత్తుడై ఖడ్గమును బూనగానే సుధర్మమోహన సార్వభౌముడు పదపడి కరుణార్ద్రహృదయుడై మంత్రివరుని చేతులను బట్టుకొని, "యేమయ్యా, సుబుద్ధీ, యేమో తెలిసినవానివలె నింతవరకు వేదాంతవాక్యము లనేక ప్రసంగింపుచుంటివి. ప్రాణములనే విడిచినావు. ఈప్రయత్నము లన్నియు నన్ను వంచించుటకా యేమి. ఆత్మహత్య చేసుకొనువారు పిశాచులై పుట్టుదురన్న వచనమును జ్ఞానవంతుడవైన నీవే తెలియకపోయిన నజ్ఞానులకా తెలియుచున్నది. నీవెంతో గారాబముతో ప్రేమించుచు పోషించుచున్న దారాపుత్రాదులను యున్నట్టుగా నుండి విడచిపెట్టి యేమి చేయ దలచుకున్నావు. నీప్రయోజకత్వమంతయును వారిని ఘోరమైన దుఃఖసముద్రమునందు ముంచి నాకు గీర్తిని గలిగించుటకా, బాగుబాగు మంచిపనినే చేయ దలచుకున్నావు. ఇంతటిలో నీప్రయత్నమును మనఃపూర్వకముగా మానుకొని మునుపటివలె సుఖముగా నుండుము." అని పలికిన సార్వభౌముని పలుకులను విని మంత్రిపుంగవుడు, "మహాప్రభూ, దాసుని గుణగణములు చిన్నతనమునుండి పరీక్షించుచు నెన్నడైన దాసుని తప్పిద మిదియని యింతగాల మనుగ్రహింపని దేవరవారి కీసమయమున దాసుని తప్పిదములు గనుపడుట జూడగా దాసునకు పరమానందము గలుగుచున్నది. దాసుని క్షేమములనే గోరెడు ప్రభువులను గొలుచుటకంటె శ్రేయమైన గార్య మొక్కటి ప్రపంచమున నుండదనుటకే సందియమును లేదు. తిరిపె మెత్తువాడందలమున గూర్చున్నను గౌరవము గలుగనటుల దేవరవారు లేనిదాసుని గౌరవించువా రెవ్వరున్నారు. లోకమునందు గొందరు సామాన్యముగా దమకు దోచిన మంచికార్యములనుగాని చెడ్డకార్యములనుగాని జేయుచున్నపుడు, మఱికొందఱు వారికి దోడుపడి ప్రోత్సాహపరచుచు, గొందఱు వారి కార్యములు సాగునంతవఱకు వారి నెంతో గౌరవించి తమతమ గార్యములయందణుమాత్ర లోపము గలుగగానే తాము దాము దప్పించుకొనుట కందఱును పెద్దలే యగుచున్నారుగాని, విపత్తు గలిగినదన్న యోచన గొంచమైన గలిగి గార్యనిర్వాహకులతో గూడుటకు మునుపటిరీతిగా నెవ్వరు దోడుపడుచున్నారు. పిదప గార్యనిర్వాహకుల గతి యీవిధముగా గడతేరుచున్నదని యెవ్వరైన నిశ్చయింప గలరా. ఆకాశమందంతట జుక్కలు నిండియున్నను నొక్క చంద్రుడు లేనిమాత్రమున ప్రకాశింప నేరనటుల దేవరవారు లేని రాజ్యము మునుపే దాసుడు విన్నవించుకొనిన రీతిగా ననర్థములకు పాలుగాక నొక్క దాసునివలన సార్థకమగుటకు నెట్లు సాధ్యమగుచున్నది. ఈ విషయ మాలోచించిచో దాసుని ప్రాణ

ములకు విడుచుటకు సిద్ధముగా నున్నాడు. మాయాపాకారము గలిగిన యీశోకమా నందు జీవ మున్నంతవరకు దల్లియనియు, దండ్రియనియు, భార్యయనియు, బిడ్డ లనియు, బంధుజనులనియు మోహకొని వారికొరకు చింతించవలసినదే యాశోక కేమి గలుగుచున్నది గాని ప్రాణముల దేహము వాయునపుడా యెక్కడో తనవా రెక్కడో యున్న మాట యెవ్వరికి దెలియని విషయమై యున్నది. ప్రాణములు బోవుచు న్నప్పుడైనను దలచూపుకట్టి శక్తిగల మోహపాశమువలన నెందరో దారిజారిన వారికి దల్లిదండ్రులుగాని, దారాపుత్రాదులుగాని, బంధుజనులుగాని, యెక్కడ నున్నారు. మోహమునకు దాసులగుటచే గదా మనుజులు పలువిధములైన గారణములకు లో బడి తబ్బిబ్బు లాడుచున్నారు గాని, దామె స్వాతంత్ర్యులై కార్యములు నిర్వ హించుచున్నవారును, అట్లు నిర్వహించుచున్న వారికంటె యోగీశ్వరులును యున్నారా? అన్న పలుకులను విని రాజు తెలివి తెచ్చుకొని "సుబుద్ధీ, నీమాటల కర్థము నాకిపుడు బాగుగా దెలిసిపడి నాసంశయ మంతయు దీరినది. నే నిపుడు బొందుచున్న యానంద మింతయని చెప్పజాలను. తత్త్వసంపన్నుడవైన నీ సుభాగస బలుకులు మందమతులను దిన్నని మార్గముల నభ్యసింప జేయుట కేమి భాగ్యము. ఎంతయోచించినను, దుఃఖించినను, సంతోషించినను దైవప్రకారముగా గడతేర వలసిన కార్యము లాప్రకారముగానే గడతేఱుచున్నవి గాని మనుజులు గోరినట్టుగా గడతేఱవన్న యదార్థ మిప్పుడు చక్కగా బోధపడ్డది. పురవిహారమును జేయ బోయిన మదనమోహనుని జాడ గతదినమునుండి యింతవరకు దెలిసినది కాదు. వాడేమైనాడో యన్న విచారమే నన్నీమహాదశకు గొనివచ్చినది. మంచి చెడ్డ లన్న రెండవస్థలను లోకము నలంకరించుకొని యుండు నన్నందున కిదియే నిశ్చయ మైన దృష్టాంతముగా నున్నది. ఇక నేమి కావలెను, ఏది యెట్లైనను గానిమ్ము." అని చెప్పగాను మంత్రివరుడు మిక్కిలి సంతోషించుచు "రాజేంద్రా, మోహ మన్న సామాన్యమైనదా? మూలనున్న సచ్చిదానందమూర్తిని ముట్టుకొంప జేయ్యన దిదియే కదా? కొమరుని విషయమై దేవరవా రేల జాలి బొందుచున్నారు. మనుష్య యావిషయమును దాసుని కటిగించిన దేవరవారి విచారమంతయు తక్షణమే నశింపక పోయినదా? పదిమంది పుత్రులున్నను యీపుత్రమోహము విడుచునది కాదు. కొమరులెంత దుర్మార్గులైనను దల్లిదండ్రులు ప్రేమించుచుందురే కాని దుర్మార్గులని దూరముగా దొలగించుటకు బండలవంటి కఠినులైనను సాహసింప రనగా గుణనిధియైన దేవరవారి కొమరుని విషయము దలచ వలసిన దేమి. ఇక.

[illegible] కొలువున నున్న సేవ్యులతో గూడి వినోదరము ప్రియముగ [illegible] దముగా నవ్వుటయు నవి యుద్యానవనమునందుగాని విశ్రమించియుండును గాని మరి యెచ్చోటు నైనను బోదలచునా?" అని భటులను బిలిచి రాగోమరుని వృత్తాంతంబంతయు దెలిపిన, వారును మంత్రివరుని యాజ్ఞాబద్ధులై, పలువైపుల వెదకి, పట్టణమంతయును వెదకి, పట్టణము నలంకరించుకొని యున్న గోపురము లరసి యెచ్చోటను గనబడకపోగా వారలును చే బడలి చింతించువారు గొందఱును, చెట్టు నీడల గూర్చుండి రాగోమరుని గానక వాస్థానమున కెటులపోవుదు మని కొందఱును, రాగోమరుని గతి దెలియకున్న మనకేమి చేయువార మని మరికొందఱును, యీ విధముగా ఖిన్నభావములై యందఱును గూడి వదివడిగా దుర్గమునందు జొచ్చి యచ్చటచ్చట వెదకుచు నొక్క గృహమునందు సుఖముగా నిద్రింపుచున్న రాగోమరుని జూచి పేదగన్న పెన్నిధానము వలె సానందహృదయులై అయ్యో మన మెంత బిచ్చిపనిని జేసినాము. ఏకారణముచేతనో గాని మిక్కిలి దప్పించి నగరునందే నిద్రింపుచున్న రాగోమరుని గనుగొనలేక వృథాయాసమునకు బాత్రులము గాదా? అని యనుకొనుచు నాగృహమునందంఱును జొరక నొక్కడు మాత్రము పోయి రాగోమరుడు చెప్పుడు లేచునో యని గనిపెట్టుకొని యుండి యెంతకాలమునకైనను లేవకపోగా, మిక్కిలి విచారించుచు, ఇదియేమి చిత్రముగా నున్నది. మన మిదివరకే మంత్రివరుని యాజ్ఞను బొంది చాల సేపైనది. ఎంతకాలముపేక్షించినను రాగోమరుడు నిద్రించుచుండుటయే గాని లేచెడు చిహ్నము లైనను గనుపడకున్నవి. మత్తుపదార్థము లేమైనను సేవించి మైకముచే యొడలు దెలియక నిద్రింపుచున్నాడేమో యని మెల్లమెల్లగా మదనమోహనుని పాదము లొత్తుచు దన వాడిగోళ్ళచే గాళ్ళను గీఱెను. ఆవేదనకు దాళజాలక రాగోమరుడు గన్నులు తెరువగా నా రెండవభటుడు మెల్లగాబోయి "రాజశిరోమణీ, చాలప్రొద్దెక్కినది దేవరవారి యాజ్ఞాబద్ధులమై దమ్ము సభకు గొనిచన వచ్చిన భటులము." అని విన్నవింపుచుండగా, రాగోమరు డేమియు బలుకక గన్నులు మూసుకొని మరల తెరచి "ఓరీ, నీ కేమైన బిచ్చిపట్టినదా. ఈప్రకారము నిద్రభంగము చేయుచున్నారు నే నాస్థానమంటపము నిప్పుడే విడచి వచ్చినది సభయందున్నవారికి దెలియదా." అని బలుకుచు గన్నులు మూసుకొని నిద్రింపుచుండెను. ఇంతలో మూడవభటుడు జేరి "మహాప్రభూ, ఇంతసేపైనను లేచుటకు దామస మేల చేయుచున్నారు. ఇంతవరకు నిద్రించినను దేవరవారి బడలిక దీరినది కాదా." అని మరల

మఱల హెచ్చరింపుచుండగా శిరసాదనమునకు జాగ్రదవస్థ మరికొంత మేలుకొని కన్నులు దెరచి ముగ్గురు భటులుండుటను జూచి "దొంగల మోసమునకు జాచునప్పు డిద్దరే గదా యున్నారు. ఇప్పుడు ముగ్గురుగా నగుపడుచున్నారు. వీ రెవ్వరో యానిశీథసమయమున నన్ను మోసపుచ్చి యెత్తుకొని దీసుకొని బోదలచి వచ్చినట్లున్నది." అని కండ్లుమూసికొని మఱల దెరచి నలువురుండుటను జూచి యొకఁడు, రెండు, మూడు, నాల్గు, యని లెక్కించుచు నిమిషమున కొక్కఁ డధిక మగుటకు మనలో దా నాశ్చర్యపడుచు వారల నందఱను దగ్గఱగా బిలిచి మఱల నెప్పటి విధముగా నిద్రింపుచుండెను. ఈ చేష్టలన్నియు భటులకు మిక్కిలి యాశ్చర్యమును గలిగింపుచున్నను జాలమైన దరువు దండనము గలుగునన్న భయముచేత నందఱును గూడి పెద్దపెట్టున నేడ్వసాగిరి. ఈకలకలము నాలించి రాకొమరుఁడు కండ్లు దెరచి యేవురు భటులుండుటను జూచి కండ్లుమూసికొని "ఇది దైవమాయగా నున్నది. మొదట నొక్కఁడు బాదము లొత్తుచుండునట్లుగా గనబడి పిదప నిద్దఱై యిప్పుడు ముగ్గురు నలుగు రేవురుగూడ గనుపించుచున్నారు." ఇట్లనుకొనుచున్న రాజకుమారుఁడు వీఁ డేవురో యని కండ్లు దెరచి యారుగురుండుటను జూచి నిద్రతమకముచే నేమియు దోచక, "ఓరీ, మీ రీవిధముగా నెందుకు బోట్లాడుచున్నారు. మీ రేమి మనుష్యులరా, భూతములరా, నిజము చెప్పండి. లేకున్న నిదిగో ఖండ్రాయుధమును దీయుచున్నాను." అని బలుకగానే భటులందఱును గడగడ వణకుచు "రాజరాజేశ్వరా, దేవర లీవిధముగా నటించుచుండుట జూడగా మా దురదృష్టమనియే చెప్పవచ్చును. గాకున్న దేవరవారి సేవకుల నెరిగి యుండియు నీవిధముగా నెన్నడైన ముచ్చటించినారా. దేవరవార లాస్థానమున నిందు గొలువుండి దమ్మును గొనిరండని యాజ్ఞాపింప శిరసావహించి యిందు జేరినాము గాని బోటు టీగకైన నింత సాహసము గలుగుచున్నదా. ఇప్పుడైనను విచ్చేసి ప్రాణములు గాపాడుండి" అని యందఱు నేకవాక్యతగా దీనవదనులై వేడుకొనుచున్నను నిద్రామత్తుఁడై రాకొమరుఁ డెప్పటివలె నిద్రింపుచు మరల దెలివి [illegible], "ఓరీ, మీ పలుకులు మిగుల వింతగా నున్నవి. సూర్యుఁ డస్తమించి రవంత సేపైన నైనదా? మీ రెవ్వరోగాని నన్ను మోసపుచ్చుట కీపన్నుగడను బన్నినారు. కాని, రాజాగా రనగా నేమి? యానిశీథసమయమున గొలువుండు టనగా నేమి, నన్ను బిలుచుకొని రమ్మనుట నగా నేమి, యీమాట లెవ్వనికి బోధింపవచ్చినారు. చాలుచాలును పొండి" అని పలుకుచు మఱల నిద్రింపుచుండగానే భటు లొకరిమొగము

రాకను జూచుకొనుచు నొక్క యుక్తిని బన్ని మేళకాయకుని జేరి, దంబుర బిల్లనగ్రోవి మొదలగువాటిని గొని రాకొమరుని జుట్టు నిలుచుండి, యొకడు దంబుర వాయించుచు, నొకడు దాళము గొట్టుచు, వేఱొకడు పాటలు బాడుచు, మఱి యొకడు సింహనాదము సేయుచు, నింకొకడు బిల్లనగ్రోవి నూదుచు, మఱికొందఱు కరములు తట్టియాడుచు మందిరము గదలునట్టుల సందడిసేయ సాగిరి. వెంటనే మదనమోహనుడు మేల్కొని గాయకుల సమూహమును జూచి "నేనిప్పుడే గగనా బురసంచారము జేసి వచ్చినాను. ఇంతలోనే సూర్యోదయము నగుటను జూడగా నాకు మిక్కిలి యాశ్చర్యమును గలిగింపుచున్నది. ఎన్నడైన నీవిధముగా బుట్టినది మొదలు నిద్రించినానా, ఇదియేమి పాడు దినమో గాని నాప్రాణమునకే దెచ్చి పెట్టినది." అని దిగ్గునలేచి కాలోచితకృత్యములను దీర్చుకొని రెండవ సూర్యునివలె బ్రకాశింపుచు నాస్థానమును జేరి దండ్రికి నమస్కరించి యొకచోట నిలుచుండెను.

మదనమోహనుడు దండ్రితో దన యవస్థలను దెలుపుట.

అంతట మంత్రిపుంగవుడు కొమరుని జూచుటచేత గలిగిన యానందమున నోలలాడుచున్న సార్వభౌమునకు దండమిడి, "దేవా, కొండవలె గనబడుచున్న యాపదలైనను భగవంతుని విలాసమనెడి కారణముచేత మంచువలె మాయ మగుట జూచినారా, ఇదివరకు దేవరవారి ననుసరించుకొని యున్న దుఃఖానల మేవిధముగా మాఱినదో జూడుండి. ఈ మనోచాంచల్యము వలననే మనుజు లంతట దుఃఖమును అంతట సుఖమును, అంతట సుఖదుఃఖ నన్యమైన దృప్తిని బొందుచున్నారు. సుఖదుఃఖములను రెంటిని దలపెట్టక నెల్లపుడు దృప్తిగా నుండువారు సుఖించుచున్నారు. ఎందుకనగా, సుఖదుఃఖములు రెండును జతకూడి దమ్ము నాశ్రయించువారిని దా మాశ్రయించుచు దమ్ము విడుచువారిని దాము విడుచుచునుండును. దృప్తి మాత్ర మట్లుగాక నీ రెంటికి మధ్యస్థమై దాము బొందుచున్న యవస్థల కనుగుణ్యముగా మారి సుఖదుఃఖములకు భేదమును గలిగించుచుండును. ఎట్లనిన, దొంగతనము జేసినవాడు దనకు లభించిన బదార్థమును గూర్చి దా నెంతో గష్టపడినను దాను జేసిన క్రియమాత్రము నీచమైనందున నాసంగతి వెల్లడికాగానే దనకు లభించి నప్పుడు బొందిన సంతోషమునకు మాఱుగా దుఃఖమును బొంది దనకు గలిగిన యాపద దప్పిపోగానే మనుపటిరీతిగా దన యాపద దప్పినందుకు సంతోషింపుచున్నాడు గాని దనకున్న యవస్థలను మఱలించుకొని దృప్తిగా నుండజాలడు.

పరియాచకమునకైన నాసంగతి తెలిసిన దన కవిశ్వసముగా నైన సమాచారము గలుగుచు చేయుండును. ఇంతేగాక నక్రమకార్యములు చేయువా రందఱకు విదితమే మాత్రము. వారెంత ధృష్టిగామన్నను లోనిగుండెలు దడదడమని కొట్టుకొనుచుండగా దమ సంగతులను దాచి బయలు పెట్టుకొనుచున్నారు. కొట్టినను దిట్టినను గోపించినను బయలు బడని రహస్యములన్నియు దమ పాపములను దలచిన మాత్రముననే నిజస్వరూపముతో బ్రసన్న మగుచున్నవి.'' అని విన్నవించుచుండ మంత్రి చెప్పుచున్న వాక్యములన్నియు దన విషయమును గూర్చియే కాని యితరము గాదనియు, యేలాగునైనను దన యవస్థలను దప్పక నీసభయందే చెప్పక తీరదనియు కొంతో ధైర్యముగా నుండెను గాని మదనమంజరియందలి యనురాగము మాత్రము తన ధైర్యమునకు గొంచమైన నెడమీయక బగలను తేజఃప్రకాశమును సంధ్యారాగమను దెర మఱుగుపఱచగానే కమలము లను ఆప్తవర్గమునకు దలవాడినటుల మదనమోహనుని గళ లపహరింపబడి దీనవదనునిగా జేసెను, ఈదుస్థితిని గని పెట్టి సుధర్మమోహన సార్వభౌముడు, ''కుమారకా, నీవు నిజముగానె తప్పిదమును జేసినావు సుమీ. మంత్రివరుడు చెప్పిన విధముగా నీమొగము మాసిపోయినది జూడుము, అటుల గాకున్న యాత్మనమునకు లేని నీస్వభావము మంత్రిమాటలు విని సంత సహజముగానే మారిపోవు నంతటి స్థితిని గలిగింపుచున్నదా? నీవీ దుర్వ్యసనమునకు బాలగుట నీసభికులందఱకును దెలిసినది, కాబట్టి నీకార్యములనింక దాచక బూర్ణముగా నెఱిగింపుము, నీసంగతినంతయు గనుగొనుటకే యీసభికులందఱు వింతగాలమును గాచుకొనియున్నారు, జరిగినది జరిగినట్టుగా దెలిపి నీదోషమును బాపుకొనుటకు బ్రయత్నింపుము, ఇంక దామసింపకుము.'' అని తొందర పెట్ట సాగెను. ఇంతకు మునుపే మదనమోహనుడు దన సంగతి నేవిధముగానైన చెప్పక తీరదని నిశ్చయించుకొని యున్నందున గొంచమైన సంశయింపక దండ్రిమాటలను వినగానే నతిభక్తియుక్తుడై చిత్తమని దన స్థానమునుండి చేతులు ముకుళించి ''జనకా, జీవుని సుఖదుఃఖములకై స్వర్గ నరకములు నిర్మింపబడియున్న విధముగా నీసభాభవనము జీవునితో గూడియున్న శరీర సుఖదుఃఖములకై పుణ్యపాపములన్న రెండు లోకములచే నాక్రమింపబడియున్నది. పుణ్యాత్ములైన జీవుడు స్వర్గమును, పాపాత్ముడైన నరకమును బొందునటుల మంచి నడవడిక గల మనుజుడు పుణ్యలోకమను దేవరవారి యాస్థానమున గౌరవింపబడుచు సదా యానందసాగరమున నోలలాడుచుండును. చెడునడత గలిగిన మనుజుడు పాపలోకమను కారాగృహమునబడి

నిరంతరము దుఃఖించుచుండును. ఇట్లుండగా నెవ్వడైన నబద్ధములచే బలుకుటచేత కీర్తులను బొందును గాని దప్పించుకొనగలడా, ఎవ్వడైన నొకపనిని గూర్చి యసత్యము లాడుచు దానిని మరుగుపఱచుటకు దన యావచ్ఛక్తిని వినియోగపరచినను కుదురక నిజ మేవిధముగానైన దెలియుచున్నది. నిజమును మరుగు బఱచుటకుమాత్రమున్నన్న యుక్తులెన్నియో భూమండలమున నిండుకొని అనృతమాడినవాని ప్రాణ మానముల నపహరించి నీచత్వమునకు లోబరచి శాశ్వతమైన గీర్తిని బ్రకటించుచున్నవి. ఒక్కపర్యాయ మగౌరవము బొందినవానికి జీవిత కాలమంతయు నదియే తేరుగాని మంచికీర్తి గలుగుచున్నదా? ఒకవేళ గలిగినను మునుపటి యగౌరవమునకు మార్పుగలుగనే కలుగదు. ఈవిషయమును విశ్వసించిన వారి కొక నాటికైనను కీడు గలుగ దనుట దేవరవారుగాని, సభాభవనము నలంకరించుకొని యున్న సభికులుగాని, గతానుగతముల నెఱుంగజాలిన యీమంత్రివరుడుగాని యెవ్వ రెఱుగరు." ఈమాటలను విని సభయందుండు వారందఱును మిక్కిలి సంతోషించుచుండిరి. అంతట మంత్రిపుంగవుడు, "రాజోత్తమా, దేవరవారి కొమరుని గుణ విశేషము లింకను జూడుండి. తల్లి కడుపులో నున్న కన్నులు దెఱవని సింగపుబిల్లలైనను మదించిన యేనుగుల కుంభస్థలములను జీల్చి మెదడును దిన గోరుచున్నవే గాని యీగలను దినుటకు సాహసింపనట్లు పరాక్రమవంతుడు వివేకియు నైన మదనమోహను డెప్పుడును శాస్త్రలక్షణముల ననుసరించి కార్యములను జేయు చుండును గాని యశాస్త్రీయ కరణములకు బాలుపడుచున్నాడా? అయినను విధి వశముచేత గొన్ని సమయములందు సజ్జనులును జనసమ్మతములు గాని పనులను జేయుచున్నారు. అట్టి దప్పులను గౌరవార్థమునకై సత్పురుషులను, బాంధవ్యమునకై బంధుజనులను, ప్రేమాతిశయముల కొమరులను, సేవావిశేషమున సేవకులను, గుణాతిశయముల కాంతలను బెద్దలు మన్నించుచుందురు. కాబట్టి, దప్పుల నెన్నడు జేయని కొమరుని కార్యము లిపుడు దప్పులకుప్పలైనను మన్నించుట కర్తవ్యము." అని విన్నవించుచుండగా మదనమోహను డిట్లు చెప్పసాగెను.

"జనకా, కలయను పురమున స్థిరములను దుర్గము లనేకములు గలవు అవి రెండువిధములుగా నున్నవి. అందొక్కొక్క దుర్గమునకు దొమ్మిది వాకిళ్లు గలిగి రమణీయముగా గట్టబడియున్నది. దానిని వర్ణించుటకు వేయి జిహ్వలున్నను చాలవు. ఇంతేగాక నాదుర్గమునందు బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రములను నాలుగు వర్ణములవారును యాచారభేదము లేకయే కాపురమున్నారు. మఱియు నాదుర్గములం

కోకొక్కటియు రెండుభాగములుగా విభజింపబడి భూమియందు వెదజల్లబడిన సుఖదుఃఖములను, యీషణత్రయములను, పంచభూతములను, కామాది యరిషడ్వర్గములను దనయందిమిడ్చుకొని దానొక్కటియై ప్రకాశింపుచు బరమహంసయను కోకిలుడు పరబ్రహ్మమను మంత్రితో గూడి దుర్గమునందిమిడియున్న రెండు భాగములను పాలించుచుండును. ఈ కోకిల సార్వభౌమునకు బరమమిత్రుడు, ఇట్లుండగా నొకనాడాకోకిలుడు దైవయోగమువలన దనకు బ్రతిపక్షమైన దుర్గము నొకదానిని జూచి దాని సుందరమునకత్యాశ్చర్యపడుచు దన స్వాధీనమును జేసి కొనుటకుపాయమును గానక దత్తరపడుచుండగా దన భటులలో నొక్కడగు చపలుడను బిడాలము వచ్చుచుండుటను గని మిక్కిలి యచ్చెరువడి యిదియేమి చోద్యముగానున్నది. ఎన్నడైన నీబిడాలమునకింతసాహసము గలిగినదా? కన్ను మిన్ను గానక తనకంటె బలులు లేరని యెంచి సమీపించదలచుకున్నది గాబోలును. అని యాలోచించుచుండు నంత నది దగ్గర జేరి, చెలికాడా, నీవును నీవారలును క్షేమముగా నున్నారా? దాపుజేరి క్షేమమడుగుచున్నను స్నేహితులగు వారికింత కోపము దగునా? యన్న వచనములు విని, ఓహో, చాలుచాలును. నీవిన్ని దినములును బలువైన విరోధివి కావా, దుర్మార్గులు దమకు బని గలుగునపుడు మాత్రము దామెన్నడెరుగని వారినైనను జిరకాలమునాటి స్నేహితునితో ముచ్చటించునటుల ముచ్చటించు నైజగుణము నీవు బలుకరించునపుడే దెలియుచున్నది. నీ కుక్షిలక్ష్మి యిదివరకే రెండతినొ ధన్యులనుగా జేసి యింక నున్నవారిని గూడ ధన్యులనుగా జేయుట కెదురుజూచుచుండగా నన్నాశ్రయించుటకు నీవేల యింత శ్రమపడుచున్నావు. మనోహరమైన నీ మలినవాసన దగులగానే జనులందఱును మృగప్రాయులై ప్రాణములైన బోగొట్టుకొనుటకు దెగించుచున్నారనగా నేనెట్లు నీస్నేహము నంగీకరింపజాలుదును. జెలికానివలె నటించుచున్న నీ దొంగ బుద్ధిని మాని నీవు వచ్చినదారిని దిన్నగా వెళ్లుము వెళ్లుము, అని కసరుచుండెను. ఈవిధముగా కోకిలుడు, బిడాలమును దగవులాడుచుండుటను గని రెండవభటుడైన పరాక్రమ డనుడేగ చివ్వున వ్రాలి దండమనగానే కోకిలుడు మరింత దుఃఖించుచు, ఓహో, మొదటికే మోసము గలుగునన్న దలంపుచేత నెంతో ప్రేమింపవచ్చిన బిడాలమునకే దారిజూపుచుండగా నీడేగయు నన్ను జేరవచ్చినదిగదా, ఇవి రెండును తోడుదొంగలవలె నున్నవి, ఇక నేమిచేయవచ్చును. సజ్జనులనుగాని, సజ్జనులచే జేరబడిన కార్యములనుగాని యెన్నడు నెఱుగని దుర్జనుల దామే సజ్జనులమనియు,

దేవ కార్యములే పశ్చాత్కార్యములనియు నటుకొను నట్టిదేశ బిడాలములు రెండును నాకు బుద్ధిని గరుపవచ్చినట్లున్నది. అని తన మంత్రివరుని జూచి; మంత్రిపుంగవా, బుట్టినదిమొదలు శత్రుత్వమునే వహించుచున్న యీ దేశబిడాలములు రెండును మన రాజ్యమును జేరుటయే గాక మన చెలిమిని గోరుచుండుట జూడగా మన కొక గొప్ప యాపద సంభవించుటకే యని నాకు దోచుచున్నది. ఈవిషయమును గూర్చి నీవేమి దలంచుచున్నావు; త్వరగా జెప్పుము. అని దన యభిప్రాయమును దెలియ బఱచెను. అప్పుడు మంత్రివరుడు మహాప్రభూ, దాలోచించిన విషయమే బాగుగానున్నది. కాని, శత్రువులైనను, మిత్రులైనను జేరి బలుకరించునపుడు వారిని యాదరించుట ధర్మమని పెద్దలు బలుకుదురు. శాస్త్ర ప్రావీణ్యత బండితుల యడగాని జుట్టములయెడ బనికిరాని దగుట దా మెఱుంగరా? అని విన్నవింపు చుండగా నిదియే మంచిసమయమని దేశబిడాలములు రెండును మంత్రివరుని తమ దాపునిగా జేసికొని తేరిజూచి, ఓరాజరాజా, ఏము నీతోబుట్టువులము గాము, మనకు శత్రుత్వ మనగా నేమి, నీవు దలంచినట్లుగా నేము విరోధులమైనను నీ హితమునే గోరుచున్న మమ్ము నిడుచుట దగునా? శత్రువులుమాత్ర మన్ని సమయములందును శత్రుత్వమునే కనబఱచజాలినను బలవంతుల వలలో జిక్కు కొనినవారు దల్లడిల్లవలసినదే కాని తమ యెదిరిని జయింప జాలునంతటి బల మెట్లు గలుగుచున్నది. బలము లేనప్పుడు దా మడకువగా నుండుట నత్యావశ్యకము గనుక స్నేహపాత్రతకు పాలగుచున్నారు. శరణాగతులైన శత్రువులను రక్షించుట వివేకుల లక్షణములలో బ్రధానమైనదిగా నున్నను వివేకములేనివా రీయంగతి నాలోచింపక దమ శత్రువులు శరణాగతులైనను శత్రుశేషమువలన హానిగలుగు నని మునుపటి శత్రుత్వమునే గనపఱచుచుందురు ఈ కార్యము మాత్రము నీవంటి యోగ్యులకు బాగుగానున్నదని మేమనుకొనజాలము. నీచెలిమినే గోరివచ్చిన మమ్ము నిడిచి నీ విట్లొంటరిగా నెలకాలమును గడుపుచున్నావు. మాతోగూడిన మే మనుభ వించుచున్న యానందమును నీవును బొందుచుండవా, అని బోధించి యితని దమ వశముగా జేసికొనిన, యితడును వారి మాయలలోబడి దనమంత్రివి గాదని పోవుట చేతను, దాను గాచిన దుర్గమునందు బ్రవేశ మతిశయించుటచేతను మిక్కిలి దపించుచుండగా నింతలో మంత్రివరుడు తెలివి తెచ్చుకొని కార్యము మించెనని యెంతో చమత్కారముగా బోయి, అయ్యా, ఈవిషయమున కేల పొరపడుచున్నారు. ఈ దేశబిడాలముల మాటలకే హితమని నమ్మవలెనో తెలియుటకు [illegible]

తెలిసినచో గాని మరల బ్రతికించవలెనన దుఃఖమొత్తుకొని దిరుగుటయుండు గలదా? కాబట్టి దేవరవారి కార్యముల నిమిత్తమునకై పండితుల కెఱిగించి యీ దేశవిద్యాలయములను దమ భాగములుగా జేసికొను మార్గము నాలోచింపవలసినదే గాని త్వరపడిన నాపదలకు మూలము గాదా? అని హితోపదేశము జేసిన మంత్రివాక్యములను పాటించి దనకు బరమాప్తుడైన సార్వభౌమునితో దన రహస్యములన్నియు విన్నవించి సంతుష్టాంతరంగుడై ప్రకాశించునట్లు నన్ననుసరించుకొనియున్న ప్రజ్ఞలపుష్టిని యీవిధముగా నున్నది. దేవరవారి చిత్తానుసారముగా జేయవచ్చును'' అని విన్నవించెను గాని సభయందుండువారి కేమియు దోచక యొకరిమొగము లొకరు జూచుకొనుచుండిరి. మంత్రివరుడు మాత్రము మదనమోహనుని యభిప్రాయమును గ్రహించెను గాని దన కేమియు దెలియనట్లూరకుండెను. తానికేమియు దెలియకపోగా మంత్రిని జూచి, ''సుబుద్ధీ, ఈకథను నీ వెన్నడైన వినియున్నావా, సభికుల కేమియు దెలియకున్నది. అన్ని పురాణములను, శాస్త్రములను, వేద వేదాంగములను వినియున్నాము గాని యీకథను మాత్ర మెవ్వరును జెప్పగా వినలేదు, శాస్త్రశోధితమనదగిన యీకథను నీకు దెలిసియున్న పక్షమున దీని యర్థమును మాకెఱిగించి సందేహమును బోగొట్టుము. నీకంటె నిపుణు లెవ్వరీసభయందున్నారు.'' అని యాజ్ఞాపించినంత, మంత్రివరుడు, మదనమోహనున కాపద గలుగునన్న దలంపుచేత గొంత సంశయించుచు జెప్పక తీఱదని తాని యెదుట నిలిచి, ''మహాప్రభూ, రూపముచేతను, యౌవనముచేతను, ధనముచేతను, రాజ్యముచేతను, సజ్జనగోష్ఠిచేతను, శోభిల్లుచున్న దేవరవారి కొమరుని వాక్యములు మాత్రము శాస్త్రశోధితములు గాకుండునా. ఈవిషయమును గూర్చి మును పే దాసుడు విన్నవించుకున్నాడు గాదా, కాబట్టి కొమరుని రహస్య మీసమయమున వెల్లడిగోరుట సుచితము గాదని దాసునకు దోచుచున్నది.'' అని విన్నవించిన మంత్రిమాటలను విని, ఱేడు, ''మంచిది, నీవు జెప్పినట్లే జేయదలచుకున్నను విషయమిట్టిదని దెలియనందున మదనమోహనుడు దప్పుజేసినాడన్న వదంతి గలుగుచున్నది గాని నిర్దోషియని యెవ్వరు దలంచుచున్నారు. ఇప్పుడీవిషయము బైటపడిన గాని న్యాయం బేమా యేవిధముగా దోచుచున్నది. నీవే యాలోచింపుము. దన రహస్యములను వివరింపనని మదనమోహనుడు మాంచే జెప్పుచున్నాడు గాదా? ఆప్రకారముగా వివరింపక దన కార్యములన్నియు మరుగుపఱచి దనకు దోచినట్లు వివరించుటచేత నిప్పుడితని వాక్యములు సత్యములని గాని యసత్యములని గాని యెవ్వరు నిశ్చయింపగలరు. ఒక వేళ

మదనమోహనుఁడు నిజముగానే యక్రమకార్య మొకటి చేసియున్న యెడల నది మనకు దెలియక పోవుటచేత వారిని నిర్దోషిగా నెంచి విడిచిపెట్టిన రాజ్యమునం దుండువారందఱు నీతిధముగానే చేయ బూనుదురు. అంతట రాజ్యమునందు న్యాయము గొంచమైనను లేకపోగా నన్యాయదేవర యత్నపాతము మొదలైన దుర వహాచరులతోఁ గూడి రాజ్యము నపహరింపగా రాజ్యమును బాలించెడు ప్రభువు మాత్ర మందఱికిని విరోధియై దుఃఖించుటకు సందేహ మేమున్నది. కాబట్టి సందేహనివృత్తిగాక సభను విడుచుట న్యాయముగాదని నాకు దోచుచున్నది. నీవేమి చెప్పుచున్నావో చెప్పుము జాతము" అనెను. మంత్రిపుంగవుఁ డామాటలను విని మారుబలుకనేరక "సార్వభౌమా, దేవరవారి యాజ్ఞలను దప్పించుకొని యొక్క డీభూమండలమున మనగలఁడు. ఇప్పుడు మదనమోహను డెఱింగించిన దంతయు సత్యమే కాని యసత్య మణుమాత్రమును గనపడదు, దానిచే దేవరవారి సన్నిధిని మనవి చేయుచున్నాను. చిత్తగింపుఁడు, మహాప్రభూ, కలయను పుర మీ భూమండల మనియు, నస్థిరములను దుర్గములు శరీరములనియు, నవి స్త్రీపురుషాదు లని రెండు విధములనియు, నొక్కొక్క శరీరమునకు దొమ్మిది రంధ్రము లున్నవనియు, దాని మొగము బ్రహ్మయనియు, చేతులు క్షత్రియులనియు, నుదరము వైశ్యులనియు, పాదములు శూద్రులనియు, నాచారభేదము లేకుండునటుల నన్నియు గలసియుండు ననియు నెన్నవచ్చును. ఇట్టి శరీరమునందు దుర్గంధబంధురమై సుఖదుఃఖముల కాధారభూతమైన హస్తి, మాంసము, నరములు మొదలగునవి గూడి యొక్క భాగముగాను, సుఖదుఃఖశూన్యమై, దేశోవిలాసమై ప్రకాశించునది రెండవభాగము గాను వెలయుచున్నది. ఈ రెండుభాగములు గల యీదేహమును పరబ్రహ్మమను జ్ఞానముతోఁ గూడుకొని పాలించుచున్న పరమహంసయను లేపోక సార్వభౌమునకు మిత్రుఁడనుట దేవరవారి గొమరుఁడేకాని యితరులుకారు. ఒకదినమున నాము దైవ యోగమున దనకు బ్రతిపక్షమైన దుర్గమును జూచి దలించినది యొక రాకొమరితను గని దాని సుందరమున కతి యాశ్చర్యపడుచుండ జపలుఁడను బిడాలము వచ్చుచుండు నది మనము స్థానముదప్పి చెఱకు విలుకాని బలముకాగా, నాబాధను దప్పించుకొన నుపాయమును వెదకుచుండు సమయమున బరాక్రముఁడను దేశప్రాలి నది కోరిక నుదయింప పరబ్రహ్మమను జ్ఞానము నాధారముగా గొని దానిని దలకట్టుచున్నను, మేము చే మనము చెలించియుండుటచేత జ్ఞానము తెలిసి గామమోహము [illegible] మాధత్వము నధికరింప జేయుటవలన దాను బాహింపని గన్యను [illegible]

శించుచు సకల ప్రాణానందుఁడై, తన గార్హ్యములు నిందితములుగా, తలపోసి దండనమునకు లోఁబడుదునన్న భయముచేత దుర్గతిఁ జెవ్వరితోడను బలుకక చేరక దమ చిత్తానుసారముగా విస్తరించిరి నని పలికిన మదనమోహనునిఁగూర్చి దేవరవా రేమి యాలోచించుచున్నారు. ఇప్పుడైనను గొమరుని యందు గల సందేహము దీరియుండునని దాసునకు దోఁచుచున్నది. సభికులును దృష్టిఁబొందిన ట్లగుపడు చున్నారు. ఒకవేళ మదనమోహనుని కృత్యమును గూర్చి దేవరవార లాగ్రహింప దలచినను, నైజగుణానువర్తనము సకలప్రాణులకును గలిగియుండుటచే నాయా యవస్థలను బొందుట తీఱని విధిశాసనగుట వలన ననురాగరూపకముగా బ్రాణముగల సమస్తజీవరాసులును మాయకు లోఁబడుదురనుట దేవరవారికి విశదముగాని సంగతి కాదు గావున బుత్రుని మన్నింపదగును.'' అని నమ్రుఁడై విన్నవింపుచున్న మంత్రిని గని, ''ఔను, సుబుద్ధీ, ఇన్నిదినములు నే నేమో యనుకున్నాను గాని మదనమోహనుఁడు నిజముగా నే మంచిగుణముల నభ్యసించినందుకు మిక్కిలి సంతోషించుచున్నాను. కామధేనువునకు గర్కోటకము బుట్టినట్టుల వాఁడు పుత్రుఁడై పుట్టి గులమునకే పేరు దెచ్చుటకు బ్రయత్నించుచున్న నీ దుర్మార్గు నింకను రక్షించ మనుచున్నావా? వీని నిపుడే నాదుఃఖానలమున కరఁ జేయక విడుచుచున్నానా? ఇట్టి వానిని మన్నించుటకు నెవ్వరైన సమ్మతింపుచున్నారా? నీవు చెప్పినట్లు నైజగుణము లెవ్వని విడుమచున్నవి. అయినను మంచిచెడ్డల గుణము తెలిసి మసలుట లోకలక్షణము గదా. ఈ విషయమును గొంచమైన నాలోచింపక మానమును విడచి యవమానమునకు బాల్పడి దనవారలనుగూడ హీనులనుగా జేయఁబూనిన నీపాపిని మన్నించుట హితము గాదని దోఁచుచున్నది. మఱియును, మదనమోహనుని కార్యము లోకనింద్యమనుట కేమైన సందేహమున్నదా? అయ్యయో, యింత కాలమునకు పుట్టక బుట్టక పుత్రుఁడు బుట్టిన పేరు దెచ్చునని యెంతో సంతసించుచుంటిని. అట్టి సంతసమునకు మాఱుగా విషాదమును దెచ్చిపెట్టిన యీవిధిని యేమనవచ్చును, ఇది మిగుల వినోదముగా నున్నది. యౌవనదశలో నున్నవారికి కేటు సంభవించునపుడు అన్నియు కండ్ల గనబడుచున్నను నేవియు గనబడనట్లుండుటయే గాక తన్న గూఁతుగనియు, వచ్చిన గుక్కయనిగూడ తెలియకుండును. దానికి తోడుగా ధనమును, దౌర్జన్యమును గలిగియున్న నిక జెప్పవలసిన దేమి. లోకమున యౌవనావస్థ బాధింపక వాని విడుచుచున్నది. సహజమైన గుణములు నవరంధ్రములఁ ద్రొక్కిన నిట్టివా డెందును లేఁడు. సహజమైనయున్న నిబ్బరముచేత సత్క్రమ

కార్యములను చూచుచున్న నీదుర్మార్గుని బోలిన వారితరు లెక్కడను లోకమున
నుండరని దోచుచున్నది. అంగశోభితమును జూచునప్పుడు స్వర్గావతారముల
గల మనము జలించినను నీ యుదిరోయక మోయుచు మెచ్చుటకంటె నీచత్వమైన
వికార కార్యమున్నదా? ఇట్టివారిని దండింపక విడిచిన పాలబోసి పెంచిన
పామువలె విపరీతము లగు వదమానకార్యములను నిరాటంకముగా జేయజాలుదురు.
దండనమున నీవిపరీతగుణము లన్నియు చక్కబడుచున్నవి. కాబట్టి యీమూర్ఖుని
యిప్పుడే దీసికొనిపోయి కారాగృహమున నునిచి అభిమానమున్నమాట గొంచ
మైనను లేక కఠినమైన పనులను జేయించుచు ప్రాణము నిలుచుటకుమాత్ర మొక్క
పూట గంజినే యాహారముగా నివ్వుడు.'' అని ఖండితముగా భటుల కాజ్ఞాపింప
నందఱును జెల్లబోయి యేమియు బలుకనేరక నిలువబడియుండిరి. మంత్రిమాత్రము
మిక్కిలి చింతాహృదయుడై ధైర్యముతోప రేనియెదుట నిలిచి, ''రాజోత్తమా,
రాజాధిరాజులైనను దప్పులుజేయుచుందు రన్నమాట దేవర తెలియని విషయము
కాదు. మదనమోహను డన్ననో పశిబాలుడుగాని దేవరవారి కోపానలమును
సహింప జాలునంతటి శక్తివంతుడా? ఇపుడు దేవరవా రాలోచించిన విషయము
కేవలము మదనమోహనుని యెడ సామాన్యమైనదిగాని యొంతమాత్రమును కర్మతో
గూడినదికాదు. కర్మతో గూడని విషయములె మిక్కిలి హానిని గలిగించునవిగా
నాలోచింపబడుచున్నను కర్మవలన గలిగిన ఫలితములను గూడ నాలోచించుట
నత్యావశ్యకమని పెద్దలు జెప్పుచున్నారు. ఇపుడట్టి కర్మ మదనమోహనునిచే జేయ
బడనందున మదనమోహను డేవిధముగా దండనార్హుడయ్యెనో యని నాకునను
సందేహము గలుగుచున్నది. ఒకవేళ కర్మతోగూడని విషయములె మిక్కిలి హానిని
గలుగజేయు సూచకములు గలవిగా నున్నందున నట్టి విషయము కర్మతో గూడు
నప్పుడు మఱింత హానికరమని దండింప దలచినను దండించు విధమున దండించి
మన్నించుట హితమని దోచుచున్నది. అంతేగాని రూపము గలుగునన్న వాంఛచేత
నప్పుడు పుట్టిన బిడ్డను బలుగు బాలునుంచి అంపుకొనునట్లు మదగర్వ మణచుటకు
భరింప తరముగాని కఠిన శిక్షలచే బాధించిన నందలి ఫలములు మనలచే బొందుట
వలన ముందు చేసిన కార్యములను గూర్చి దైవమును దూరుచు, విట్టూర్పులు
విడుచుచు, పెదవులు దడుపుచు, గడపెప్ప లాడింపుచు, విచారముచే గుందుచు
కాలము గడుపుచుండగా మనమై చేసిన కఠిన శిక్షలను గూర్చి యందఱును కఠి
నాత్ములని మనలను నిందింపుచుందురు. కాబట్టి యేకార్యమునైనను తక్క

యాలోచించి చేయవలసినదే గాని త్వరపడినపని చెడుచున్నది. విన్నవించుటకు దాసుడు భయపడుచున్నాడు.'' ఈప్రకారము మంత్రివరుడు విన్నవింపగానే సుధర్మమోహన సార్వభౌముడు తనపుత్రుని దండింపకున్న ప్రజలు నిందింతురనియు, దండించినను దండింపకున్నను గోమతుడు చెడుచున్నాడనియు దలచుచు మంత్రి బలుకుల కెదురు చెప్పనోపక తన మనమున నూరక దుఃఖించుచుండెను.

మదనమంజరి మారువేషముతో సభకు వచ్చుట.

ఇచ్చట రాకొమరుని వృత్తాంత మిట్లుండగా మదనమంజరియును మదనమోహను నేవిధముగా పెండ్లియాడ దగునన్న విచారముచేత మిక్కిలి గృశించుచు నొకనాడు తల్లివద్దకు బోయి యింపుగా ముచ్చటించుచు ''అమ్మా! అదిగో జూడుము. మన శృంగారవనములో నున్న వృక్షములన్నియు ఫలపుష్పములతో నిండి శోభిల్లుచున్నవి. కోకిలలు కోకోయని కూయుచున్నవి. తేనెటీగలు తేనె నాఘ్రాణించుచు బారులుగట్టి ఝుంకార రవము చేయుచున్నవి. నెమళ్ళు లతి విలాసముగా నృత్యముచేయుచు నానందింపుచున్నవి. చిలుకలరవములు చెవులకు మధురముగా నున్నవి. తటాకములు దివ్యాని యుదకములచే నిండి మనోజ్ఞముగా గనుపడుచున్నవి. పొదరిండ్లపై సన్నజాజి లలతలు బారి గుప్పుగుప్పున సువాసనల బరిమళింపుచున్నవి. పోదుగలు జిగురించి యుదయ భానుని దిరస్కరించునట్లు ప్రకాశింపుచున్నవి. పక్షిరవములు కొదువలేక వినుదుకొనియున్నవి. నేనును చెలికత్తెలును బోయి కొంతసేపు విలాసముగా నందు కేళీ వినోదము లాడివచ్చెద ననతిమ్ము.'' అనివేడిన, నామెయు మంచిదని బలుకగానే మదనమంజరియును చెలులును చెప్పుటయే చాలునని మిక్కిలి యుప్పొంగి శృంగారవనము చేరి కొంచమైనను దామసింపక దాము గట్టుకున్న కోకలనన్నిటి నొకపొదరింట దాచి మునుపు సంగ్రహించిన గావిబట్టలను గట్టుకొని, దండకమండలాదులను బూని, జపమాలను చేత బట్టుకొని శరీరమునం దంతటను దట్టముగా విభూదిని బూసుకొని చెలులందరును ప్రచ్ఛన్నశిష్యులై వెంటరాగ నవంతీశుని సభామంటపమును చేరిన, నందరును భక్తిపూర్వకముగా గృతాంజలులై నిలుచుండిరి. సుధర్మమోహన సార్వభౌముడు యెదురుగా బోయి యుచితాసనమున గూర్చుండ బెట్టి ''తాపసేంద్రా, దామరుదెంచుటచేత నాభవనమంతయు బవిత్రమైనది, దయచేసి దాసునివలన గాజేర వలసిన కార్యము లేమిటో తెలుపవలెను.'' అని వినయముతో వేడుచుండెనుగాని

కించిన్మాత్రము ? అని పలుకులను లక్ష్యముసేయక ప్రాస్థానమునందు సత్పాత్రులను గాంచి మధనమోహను డొకచోట నిలుచుండగా మిక్కిలి విచారించుచు, వారిని వృత్తాంతమంతయు సాంగముగా విని రాకొమరునకు దండనము తనవల్లనే గలిగినది యని మనము వెస్సుఱమనగా దన విచారమును లోలోన నణచుకొని దండనమును దప్పింప దలచి మిక్కిలి ధైర్యముతోడ రాకొమరు నుద్దేశించి "ఓహో, రాకుమారకా, ఇంకను పసిబాలుడవుగా నున్న నీవిప్పుడే స్త్రీలను గోరుచున్నావా? పరస్త్రీగమనము యింద్రునకైనను హానికరమని నీవు దెలియకున్నదా? బూరుగు పండును కాంక్షించి ఫలమును గానకపోగా దుఃఖించు చిలుకవలె మానినులకై యాశించు మానవులు పాపమును గొని తెచ్చుకొని దుఃఖపడుచున్నారు గాని మానినుల కఠినములైన మనములు కరుగునను కున్నావా? మానినులని చేరుటన మాత్రముననే మానము చెడుచున్నదే? అయ్యో, నీవి చిచ్చి తలంపుచేత నెందుకు ద్రొక్కులాట పడుచున్నావు? రమణులన్న నేమి సామాన్యలనుకున్నావు గాబోలును? రాణివాసమున నున్నను దాము గోరెడు పతులను గూర్చి మాఱువేషములతో సభల యందైనను సిగ్గులేక వర్తింతురే? నీ వెంత బుద్ధిశాలివో గాని అట్టివారి నావరింప దలచుకున్నావు? అహహా, ఈ మంచియోచనను నీకెవ్వరు చెప్పినారో కాని వారిని గొంత రప్పింపుము, గన్నులార జూచి సంతోషింపుచున్నాను. నీ భావివ్యాతకు దగినట్టుగానే వారును బోధించుచున్నటు లున్నది. అయ్యో పాపము, ఎందు కింత తొందర పడుచున్నావు. నిష్కారణముగా చెడిపోయెదవు సుమీ? కలిగినది భుజించి సుఖముగా కాలమును గడుపుచు నీజననీజనకు లుత్సాహముగా గూర్చ నుద్దేశించుకున్న గన్యను గూడి యానందింపుము గాని నీరోదనముచే శరీరాయాసము దప్ప రవంతయైన లాభము గలుగుచున్న దేమో నీవే యోచింపుము." అని చెప్పిన తోడనే మదనమోహనుడు నాజడదారిని మదనమంజరిగా నెఱిగి, "ఓజడదారీ, నీవా నాకు మాటలు చెప్పవచ్చినావు. మానిను లనగానే రోగులకైనను మనము చెదరి మారుటుండు నన్నమాట నాకు దెలియ దనుకున్నావు గాబోలును? ఇందుకా నాకు బుద్ధిని గఱపినవారిని త్వరగా రప్పింప నెంచుచున్నావు. మానినుల గోరుటకు రాజుల నాశ్రయించువారికి మానినులగూర్చి ప్రశంసింప నేల? మానినుల మనము లరయ నేరక మానవు లూరక వారిని నిందించుచు వారికెట్టుల యిం దను మానము గలిగినను నిజము నెఱుగనేరక దుఃఖించుచున్నారు గాని బిరుసులైన వానినిజూచియే మానమును గాపాడుకొనలేని వనితలు దమ పురుషులను లక్ష్యము

చేసియు చేయకయు చెడుచున్నా రన్నమాట తెలియగదా పోలుదు? ఓయీమిత్రా, ఎందఱు కులకాంతలు సభలపాలైనను మానముకు గాపాడుకొనలేదా? అట్టివారిని చేబట్టుట పురుషులు సందేహింపవలసినంత యోగ్యతలేమున్నది. మగువలయందు దిట్టతనము గలిగి వారిని మంచిత్రోవలకు దెచ్చు సాధనము పురుషునిదై యుండగా వారిని నిందించవలయునన్న యోచన మానవులకు దగునేమో నీవే యోచింపుము. ఏలా తెలిసినవానివలె చెప్పవచ్చితివి గాని నీ గార్యమును జూచుకొని త్వరగా వెళ్లక నింక యెందుకు దామసింపుచున్నావు.'' అని మదనమోహనుడు చెప్పిన క్షణమునందే మదనమంజరి గ్రహించి దిగ్గునలేచి కుబుసమును విడిచిన పామువలె బుస కొట్టుచు పద్మాసనముపై గూర్చుండి గొంతసేపు గండ్లుమూసుకొని హుంకారరవము సేయుచు, ''మంచిది, రాకుమారకా, హితము జెప్పవచ్చిన నన్నే నిందింపుచుంటివి గదా, జూతుము! నిన్నిప్పుడే శపించుచున్నాను.'' అని బండ్లు పటపటగొఱుకుచు నట్టహాసము సేయుచుండగా సభలోనున్న వారందఱును భయముచే గడగడవడకుచు మూలకొకరు పరుగెత్తుచుండిరి. రాకొమరుడుమాత్ర మచ్చటనే నిలుచుండి యుండెను. మంత్రిపుంగవుడును రేఁడును మాఱుబలుక నేరక నిశ్చేష్టితులై యుండడి జనములను జూచుచుండిరి. ఇదియే సమయమని మాయజడదారి శిష్యులను వెంట బెట్టుకొని సభామందిరమును విడచి దనకార్యము ఫలించెనని మిక్కిలి సంతసింపుచు శృంగారవనము జేరెను. ఈప్రకారముగా సభనంతయు నల్లకల్లోలముజేసి జడదారి మెల్లమెల్లగా జరిగిపోయి నంతట రేఁడు దనలో దానాశ్చర్యమును బొందుచు ''ఓహో, తాపసులసాహసమే సాహస మనవచ్చును. కలిమి లేములు లేక వర్తించు నట్టి వైరాగ్యుల జన్మమే గదా బూజ్యనీయమై ప్రకాశింపుచున్నది. సన్యాసి కోపముచేత నీస్థలమును విడుచునపుడు మన మందఱమును శరణాగత బిచ్చివారమై మతిలేక నుండుటచేత నాదపసి యెంతగోపించునో మనల నేమిచేయునో గాని తెలియకున్నది. మునుపే మదనమోహనుని శపించెదనని బలికిన బలుకుల కిది వణకును గుండెలు దడదడమని గొట్టుకొనుచున్నవి. అయ్యో, ఇంకనేమి చేయ జాలుదును. కొమరుడన్న యోచన సహితములేక చేతులార బెంచినందుకు నిష్కారణముగా నాపదను గొని దెచ్చితిని గదా! నాచేతులతో నేనే బిడ్డను జంపుకొను నట్లున్నది. అని యంగలార్చుచుండగా, మంత్రిపుంగవుడు నూరార్చుచు, ''మహా ప్రభూ, గతించినదానికై వగచుటచేత గార్యముగాదు. దేవుని విలాసరూపకమైన కార్యము లన్నియు నీప్రకారముగా నంతట సుఖము నంతట దుఃఖమును గల్గింపుచు

రెండును లేక దృష్టిపడుచుండును. మరల నిప్పుడు గతించి పర్వమున్న మదన మోహనుని గార్యములన్నియును గడపట నత్యానందమును గలిగించును. కావున కౌమారుని నగరు కనిపి విచారమును మాని సభను జాలింపుడు.'' అని వేడిన నింతయు మంచిదని సింహాసనము డిగ్గి సభలోనున్న వా రందఱకును సెలవొసంగి మదనమోహ నునిలోగూడ విజభవనము జేరెను.

మదనమంజరిని గూర్చి విజయసేనుడు దుఃఖించుట.

రాకొమరుని వృత్తాంత మిట్లుండగా, మదనమంజరి సభను విడచి శృంగార వనము జేరి అచ్చటచ్చట నాప్రదేశమునందు దిరుగుచున్న దండ్రిని గని చెలులును దామును భయసంభ్రమములచే పెనగొనబడి మెల్ల మెల్లగా నడుగులిడుచు దమ వలువలను దాచిన పొదరింటిని సమీపించి పోవుచుండగా నింతలో గోపలేశ్వరుడు వీరి నందఱను జూచి "ఎవ్వరో జడదారులు మన వనమునందు బ్రవేశించుచున్నారు. వారి నిపు డాదరించుట యోగ్యమని దోచుచున్నది.'' అని వడివడిగా వచ్చుచుండు టను జూచి వీరందఱును పొదరింట జొచ్చి దమ తమ వలువలను ధరింపుచుండగా నింతలో గోపలేశ్వరుడుగూడ నాపొదరింటియందు బ్రవేశించి అతిథియాశ్రితలలో వలువలను ధరించుచు దన్ను జూచినతోడనే జిన్నబోయి గదల మెదల లేక నిలుచున్న వీరలను జూచి "ఓబాలికలారా, మిమ్ము జూచినపుడు నిజముగా నెవ్వరో జడదారు లనుకున్నాను, నిజ మిప్పుడుగదా దెలిసినది. ఈ వేషములను ధరించి విపరీత కార్యములను జేయుటకా మీరు శృంగారవనమును జూచి వచ్చెదమని వడివడిగా వచ్చితారు. మీ మర్మమంతయు దెలియ జేసినగాని మిమ్ముల నొక్కరినైనను విడచి పెట్టక నందఱకును దగిన శాస్తి యిప్పుడే జేయుచున్నాను, నిజము చెప్పండి.'' అని చెప్పగానే మదనమంజరి గొంచెమైనను భయమున్నమాటలేక మిక్కిలి ధైర్యముతో దనగార్యము లన్నిటి నొక్కటినైనను దాచక విన్నవించెను. అప్పుడు విజయసేనుడు మిక్కిలి దుఃఖించుచు "ఏమమ్మా, ఆడువారలచే నెట్టువంటి గార్యములైనను బ్రాణహానిని గలిగింపుచున్నవనుట నిజముగా నున్నది. రాజ్యమును విడచినను నిన్ను విడువజాలక నీపురముజేరి నిన్నింతో గారాబముగా బెంచి గుణవతివై ఖ్యాతిబొందెదవని విద్యగఱపి దగు చెలులతో గూర్చి నంతరంగమున గొంచెమైన నాలోచింపక నీజనని నోలపుచ్చి నీవు జేసిన గార్యమంతయు నీచమును నింద్యార్హమును నగుటయే గాక నిన్ను గని పెంచినందులకు దిరుగ నీవని యిట్టియపకీర్తియు

కనుములేక దీర్చి దుష్టులను గృహార్థులనుగా జేయబూనుచున్నారు. సుభర్త్రు మానాన పార్వతీ మున కీడుగలి తెలిసిన వృక్షమున మరలను ప్రాణములతో నుండనిచ్చునా?" అనిన రాగామణిత, "తండ్రీ, బిడ్డ లాతవేళ దెలియక చేసిన దప్పును తలిదండ్రులు క్షమింపరా? బిడ్డ లైశ్వర్యాభివృద్ధి గలిగి క్షేమముగా నుండునట్టి భాగ్యము తల్లి దండ్రుల వలన గదా గలుగుచున్నది. అట్టి తల్లిదండ్రుల వాక్యములను విననివారు దప్పక చెడుచున్నారని చెప్పనలేదా? మీవలన సమస్త సుఖముల ననుభవించుచు మీ కపకీర్తి దెచ్చుటకు బ్రయత్నించుచున్నానా? అట్టి సమయ మెప్పుడు గలిగిన లోకము నప్పుడే విడచిపెట్టనా? మీ రెందుకు విచారించుచున్నారు." అని శిరము వంచుకొని నిలుచున్న మదనమంజరిని చెలులతో గూడ వెంటబెట్టుకొని నిజభవనము జేరి పత్నిని బిలచి, "ఓకాంతా, శృంగారవనమునకు బోయి వీరు చేయుచున్న కార్యములను విన్నావా? నా యనుమతి లేక వీరల నెందుకు బంపినావు. వీరందరును మారు వేషములతో నవంతీశుని సభకుబోయి మదనమోహనునితో మాట్లాడి వచ్చి నారు. వీరి సాహసమున కేమనవచ్చును? నీవే నేర్పి పంపించినావేమో నాకు దెలియకున్నది. కాకపోయిన మదనమంజరికి గాని, చెలులకు గాని ఇంత యాలోచన గలుగుచున్నదా? బిడ్డ లున్నను, లేకున్నను కష్టమే గదా? అం జెడువారు గలిగిన నా జననీ జనకులు బడెడు కష్టము లిన్ని యన నేల? తలిదండ్రు లింట నున్నపుడు ప్రేమింప కుండురని దొడివారలు నిందించుచుందురు. అత్తవారింట గ్రమముగా పని పాటులు చేయకున్న బరులు నిందించుచుందురు. ఈగతి నెంతగా బిడ్డలను మక్కువతో బెంచి చెడుకార్యములన్నియు జ్ఞానము గలిగిన వరించుచున్నవని పెద్దల చెప్పిన నీతిగా దాము దలచినట్లు వర్తించుచున్నారు. కాకపోయిన మూఢులగుచున్నారు. ఈవిషయము చేత జను లెఱుగని బాలికలకే గుణవంతులనుగా నెన్న వచ్చును. లోక చరిత మెట్టిదో గాని వారి పనులన్నియు జ్ఞానానందముగా ప దువుకున్నందుకు దమ నాగరికతను దెలుపుచు చేయబడిన కార్యము లన్నియు నింద్యములుగాను వెలయుచున్నవి. ఈవిధముగా మాటలకు వీరి కపటకృత్యములే కారణము సుమీ?" అని నిందించుచుండగా హేమవతి భయముచేత కంపముకు బొంది "ప్రాణేశ్వరా, నన్నెందుకు నిందించుచున్నారు, కొమరిత చేసిన చెడు కార్యములను గూర్చి "కూతురు చెడుగైన మాత తప్పు" అన్న పెద్దల వచనము నాకిప్పుడు తార్కాణమైనది. వచ్చెడి కష్టములన్నియు ననుభవింపక తీఱునా? నా మెట్టుంగరా? చదివినను, విన్నను దమ తమ నైజగుణము లీవిధముగా

బాధింపుచుండును. హాయిగనున్నట్టిపుడు మనము హితము చెప్పుచున్నాము గాని జరిగెడు కార్యములను గూర్చి మన మేమి చేయగలము." అని మదనమంజరి పల్కిన దాది "బిడ్డా, గొంతెమ్మ కోర్కెలను గోరి నాకు నవమానము నొందుకొని తెచ్చుచున్నావు. నీవై యేమి హితమును జెప్పిన పాటివారము గాము? స్థితిగొలది పనులను జేయ దగునుగాని నీమనసు కోరినట్లుగా జేయుట కిది సమయ మనుకున్నావా? బుద్ధి మాంద్యము నీ కధికరించినట్లు దోచుచున్నది. నీకు తోచినట్లుగానే నీ చెలులును మసలు చున్నారు. ఇటువంటి కపటకృత్యములను మాని భద్రముగా నుండుము. తమకు మీరిన పనులను జేయుటచేత మానమును గాపాడుకొనలేక నిందల పాలయిన యువతుల ముల బాటై నా రన్నమాట నీకు జ్ఞాపకము లేక పోయినదా? తెలివి గలిగిన దాని వైనను మందమతివై యెందుకు చెడిపోయెదవు. అంతఃపురము చేరి జాగ్రతగా నుండుము." అని చెప్పిన విని, మదనమంజరి "తల్లీ, నీ చల్లని యాశీర్వాదము నాకెందుకు నవమానమును గలిగించుచున్నది. తెలివి గలిగి యున్నను నేర్పరితనము లేక పోయిన నేమి ప్రయోజనము. తెలివి లేనివా రెందఱు తమ నేర్పువలన నీ లోకమునందు ఖ్యాతిపొందినారు కారు. ఎంద తిరుదు బొందుచున్నారు కారు. ఈ విషయమును విడచి నింద్యములైన ప్రసంగములను గూర్చి విచారించుట మనకు దగునా? ఎవ్వరైనను గూటికి చేద లగుచున్నారు గాని కులమునకు చేద లగు చున్నారా? మనమీ రాజ్యమును విడచిపెట్టుకొని మఱి యొకరి నాశ్రయించుట చేత మనము హీనులమని దలంచుకొనవచ్చునా? ఏ కారణము లేక మనలను మనమే దూషించుకొనునప్పుడు మఱల నితరులు దూషించుట కేమి భాగ్యము. మనల నితరులు దూషించినా రన్న నవమానమును సహింపవలసినదే గాని సహింపక దీరు చున్నదా. ఏ కార్యము నే విధముగా జేయవలయునో యావిధముగా జేయువారి కన్నటికైనను ముప్పు గలుగుచున్నదే? మీరే యోచింపుడు. ఏ విషయమునందును హెచ్చరిక దప్పని నావిషయమై మీరు చింతింపవలసిన యవసర మేమున్నది." అని తలిదండ్రులవద్ద సెలవుపుచ్చుకొని మదనమంజరి, అంతఃపురము చేరగానే, విజయసేనుడు హేమవతిని జూచి, "ఓ కాంతా, మదనమంజరి నిప్పు డిచ్చోట నుంచిన దప్పక కీడు గలుగునని దోచుచున్నది. కాబట్టి ధీమపురమునందున్న నీ తాతగారియింట గొన్ని నాళ్లు లుంచ బంపుదము" అని యాలోచించి తన మంచిదే కాని యుత్తరము వ్రాసి మఱునాటి దినమున మదనమంజరిని బిలచి, "ఓ అమ్మా, ధీమపురమునందున్న నీ తాతగారియింట కొన్నాళ్లు నీవుండవలయును. నీ శుభకార్యము జరిగె

యున్నదనియు, నాకేదంతయు నామాటకు మనమందఱమును రావలయుననియు నన్న వార్త యిప్పుడే వచ్చినది. రాజ్యాధిభరము లేక మనమందఱము నెట్లు బోవచ్చును. ఏమి వచ్చినను రాకున్నను నీపినతల్లికి విచార మధికముగా నుండదు, నీవుమాత్రము పోకున్న మిక్కిలి విచారించుచున్నది. నీవును యామెకు ముద్దుల బిడ్డ వగుట వలన నిన్ను మిక్కిలి గారాబముతో ప్రేమించుచునుటకు సందియము లేదు. కాబట్టి, నీవే పోయి కొన్నినాళ్లుండి మఱలి రమ్ము.'' అని చెప్పిన విని మదనమంజరి కన్నుల నీరు బెట్టుకొని ''అమ్మా, పుట్టినప్పటినుండి మిమ్ముల నెప్పుడు విడువని నేను యిప్పుడు మాత్ర మేప్రకారముగా విడచి పెట్టియుండగలను.'' అని యేడ్చుచుండగా, హేమవతి యూరార్చుచు నెక్కిలి ముద్దుబెట్టుకొని'' ఓపుత్రీ, ఈప్రకారముగా నెందుకు చింతించుచున్నావు. పిలచినందుల కొక్కయును పోకున్న నీపినతల్లి మొగము మఱల నేవిధముగా జూడవచ్చును. ఇక్కడగాని నీపినతల్లి యింటగాని నీకు భేదమున్నదా? నీ చెలుల నందఱను వెంటబెట్టుకొనిపోయి కొన్నినాళ్లుండి మఱలి రమ్ము.'' అని బుజ్జగించి పంపిన, మదనమంజరియు భీమపురము జేరి దన పినతల్లిచే నెంతయు గారవింపబడుచుండెను. ఈప్రకారము మదనమంజరి యెంతో ముద్దుగా నాదరింపబడుచున్నను దన పినతల్లియింట జరుగబోయెడు శుభకార్యములుగాని జరుగునట్టి సూచకములుగాని లేకుండుటవలన దన కోరికను మాన్పుటకై జననీ జనకు లీప్రకారముగా జేసినారని దృఢముగా నిశ్చయించుకొని రాకొమరుని మాటలను మాటిమాటికి దలచుచు, నతి బద్ధానురాగయై నానాటికి కృశించుచు, మోహసముద్రమున మునిగి, చెలులను జీరక నన్నపానాదులను దలపెట్టక, కేళీవిలాసము లొప్పక, చెలులతో నాటపాటలాడక దన్ను జేరవచ్చిన చెలుల నెంతమాత్రమును ప్రేమింపక యొకతెను దిట్టుచు, వేఱొకతెను గొట్టుచు రాకొమరుని దలపోసి దలపోసి ''అయ్యో, రాకుమారకా, నిష్కారణముగా నే నిక్కడ జిక్కుకున్నాను గదా? ఏయుపాయము చేత నిన్ను జూచు భాగ్యము గలుగుచున్నది. నీమదిని గని యంతరంగమున మిగుల నుప్పొంగుచు నాదొడవు జీవనములం నీకర్పించు భాగ్యము గలిగె గదా యని సంతోషింపుచుండగా నీ దుఃఖమిప్పుడు సంప్రాప్తమైనది. అకటా, నీ విద్యావిశారదతయు, నీ విలాసమును, నీసౌందర్యమును, నీబుద్ధి కుశలతయు, విట్టివని యెవ్వరు పొగడగలరు. నిన్ను గనులపండువుగా జూచునప్పుడు గదా నా హృదయము సంతసింపుచున్నది.'' అని కలవరపడుచున్న మదనమంజరిని జూచి చెలులందఱును చిత్తరపడుచు దన పినతల్లి కెఱిగించిరి. అప్పు డామె మిక్కిలి ఖేదమునుబొందుచు

కావఁగాఁతి వ్యసనమును జూడఁజాలక. "అయ్యో, విజయసేనుఁడు దన పుత్రి క్షేమము గొఱకు నావద్ద నుండి బంపినాఁడు. ఇప్పుడీమె యవస్థలను జూడఁగా మిక్కిలి కఠినముగా నున్నవి. ఇంతేగాక నాసోదరికి యీమె గాక మఱియొక్కరును పుత్రులు గాని పుత్రికలుగాని లేరు. ఒకసమయమున రాకొమరునిమీఁది భ్రాంతిచేత మదనమంజరి ప్రాణములను విడచిన నాసోదరి కేమని దెలియఁజేయగలను. విజయసేను డీవార్తను విన్న దక్షణమే ప్రాణములనైనను బాపుకొనుచున్నాఁడు. ఇప్పుడే యీసమాచార మాతనికి దెలియజేయుట యుత్తమమని దోచుచున్నది." అని తనలో దానిట్లు వితర్కించి యీతువృత్తాంతమంతయు విజయసేనున కెఱింగింపఁగా నాతఁడును బెండ్లి జేయుటచేత నన్ని కష్టములును దీరుచున్నవని దన బుద్ధిలో నాలోచించి పురోహితులను బిలచి దేశదేశపు రాకొమరుల పటములను గొనిరండని దమ్మల నొసఁగి బంపించెను. ఆపురోహితులును విజయసేనుని యాజ్ఞను శిరసా వహించి యవంతిపురమును విడచి దేశదేశములను దిరిగి రాకొమరుల బటములను సంగ్రహించుకొని యవంతిపురమును జేరి దాము సంగ్రహించిన బటముల నన్నిటిని విజయసేనున కర్పింపఁగా నాతఁడును దాను గొనిన బటముల నావిధముగానే మదనమంజరివద్దకు బంపించెను.

సుధర్మమోహనసార్వభౌముఁడు మదనమోహనుని వివాహమునుగుఱించి మంత్రితో నాలోచించుట.

ఈవృత్తాంత మిట్లుండఁగా మదనమోహనుఁడు రాపుత్రియందే లీనమైన మోహపాశములను ద్రుంపఁజాలక నాలేమ మృదుమధురభాషణములను మాటిమాటికి దలచుచు నిద్రాసక్తుఁడై జీవన్మృతునివలె రాపుత్రినిగూర్చి బలుమాఱు గలవరించుచు నుండియున్న మదనమోహనునిఁ జూచి సుధర్మమోహనసార్వభౌముఁడు మోసము గలుగునన్న భయముచేత మంత్రిని బిలచి కొమరుని గలవరములను దెలిపి మిక్కిలి చింతించుచుండెను. అప్పుడు మంత్రిపుంగవుఁడు "రాజోత్తమా, మదనమోహనుఁడు గామపీడితుఁడైనందుచేత నిప్పుడు బెండ్లిజేయుటవలన నాతని విచారమును భయమును దీఱుచున్నవి. అంతేగాని గడమ యుపశమనము లెన్ని జేసినను శమింపఁజాలవు. అదియునుగాక యతఁడు మదనమంజరిని గోరుచున్నాఁడు. ఆబాలిక గుణగణములను, రూపవిభవములను బాలామణి యెఱవచ్చును. మదనమోహనునకు మదనమంజరి యనుకూల దాంపత్యమునుట సందేహముండదు. కాబట్టి దేవరవారి [illegible]

సారముగా జేయవచ్చును.'' అని విన్నవింపగా, రేడు "మంత్రీ, నీమాటలు మదనమోహనునకు మాత్ర మనుకూలించుచున్నవిగాని యితరుల కనుకూలించునా? రాజ్యమునుండి ముందు దొలగించిన విజయసేనునిగూతును గోరుటకంటె జననింద్యమైన గార్యమొకటున్నదా? నాతో సమానులైన రారాజు లెందరో యీ భూమండలమున నుండగా మదనమోహనునకు దగిన దొక్కబాలిక యుండకుండునా? నీపలుకులవలన నాకు మిక్కిలి యాశ్చర్యము గలిగించుచున్నది.'' అని చెప్పిన సుధర్మ మోహన సార్వభౌముని పలుకులను విని, "దేశాధీశా, రాచకన్యలకేవులున్నను రూపవిభవముల ననుసరించిన గుణములుమాత్రము కన్యలను మాన్యలనుగా జేయు ననుట దేవర లెఱుగని విషయమా? కాంతలకు నన్నివిధములను గుణమే గదా ప్రధానము. గుణములేనికాంత రూపము గలదైనను నేమి ప్రయోజనము. అట్టి వారెంగఅన్నను మదనమోహనున కనుకూల మగుచున్నారా? రాజోత్తమా, అందమైన మందిరమునందు గాపురమున్న కుమాపి యేవిధముగా ప్రకాశించుచుండునో ఆప్రకారమే గదా చిత్తశుద్ధిలేని సుందరగాత్రులును ప్రకాశింపుచుందురు. ఈవిషయము నాలోచించి దేవరవారి చిత్తానుసారముగా జేయవచ్చును.'' అనిన మాటలను విని "సుబుద్ధీ, నీపలుకులకు నావిచారమంతయు దీరినది కాని మనముమాత్రము గుమరకున్నది. మదనమంజరి బుట్టినపుడు విజయసేనుడు రాజ్యమును విడుచునంతటి దశ గలిగినది. ఇపుడాకన్యను మదనమోహనునకు బెండ్లిజేసిన మన కేవిధములైన యాపదలు గలుగుచున్నవోయని మిక్కిలి భయపడుచున్నాను.'' అని పలికిన మంత్రిపుంగవుడు "రాజేంద్రా, జరుగబోవుచున్న గార్యముల నాపుటకు నెవ్వరికైనను సాధ్య మగుచున్నదా? మదనమంజరి యనియు, మదనమోహను డనియు నన్న నామములను మనము రూపముల నుత్తెఱుగుటకు బెట్టినవగుటవలనను, బుట్టినపు డిట్టిపేరులేమియు లేకుండుటను జూడగా సర్వకార్యములును సర్వేశ్వరునిప్రమోదములుగా దోచుచున్నవి. కాబట్టి వాటివలన గలుగుచున్న సుఖదుఃఖములు ననుభవింపక దీరుచున్నవా? వచ్చెడి గర్మములను బోయెడి గర్మములను దెలిసికొను నట్టి జ్యోతిష్కు లెందరో మోసపోయినారు కారా? ఇందుచేత మన మందరమును మాయాప్రపంచమునందు సంచరించుచున్నామనుట దృష్టాంతముగా నున్నది. అయినను దేవరవారికి సహింపని గార్యము మానుకొనుట యుత్తమము గనుక సెలవిచ్చిన నిప్పుడే దేశదేశములనుండు రాచకన్నెల పటముల గొనిరమ్మని మన పురోహితుల కాజ్ఞాపించు

చున్నాను." అని చెప్పిన నతనిని నుంచిదని యాజ్ఞాపింపగా మంత్రివరుడును నతఁ డిట్టి ప్రకారము పురోహితుల కాజ్ఞాపించి దన నిలయమును జేరెను.

విజయసేనుడు బ్రాహ్మణులు దెచ్చిన మదనమోహనుని పటమును జూచి చింతించుట.

రాకొమరుని వృత్తాంత మిట్లుండగా విజయసేనుడు బంపించిన బటముల నన్నిటిని మదనమంజరి జక్కగా బరిశీలించి మదనమోహనుని బటమును జూచి, ఔరా, ఇదియేమిచిత్రము? మదనమోహనుని బతిగా గోరుటవలననే గదా జననీ జనకులు గోపించుకొని నన్ను బినతల్లివద్ద నుండమని బంపించినారు, ఇప్పు డీపటములలో మదనమోహనుని పట మేవిధముగా జేర్పబడినది. బ్రాహ్మణోత్తములు దెచ్చిన బటములను మాతండ్రి జూడకుండునా? ఏకారణముచేతనో మొదట వద్దని యిప్పుడు మదనమోహనుని గోరుటకు సమ్మతించినట్లున్నది. అందుచేతనే గాబోలు నీపటమును గూడ నన్నిపటములలో బంపించినారు. అని యానంద పరవశురాలై దన కోరిక నీడేరినది గదా యని దేవుని వేనోళ్ల గీర్తింపుచు విచారమును మాని దక్కిన బటముల నన్నిటిని బారవేసి దాను మదనమోహనుని వరించితినని పినతల్లితో జెప్పగా నామెయు నావృత్తాంతమును విజయసేనున కెఱింగించెను. విజయసేనుడును మదనమోహను డన్నమాట వినగానె గోపతాపముల నదరిపడుచు నీవృత్తాంతము మిక్కిలి భయమును, ఆశ్చర్యమును, ఆనందమును గలిగింపుచున్నది. మదనమోహనునకు మదనమంజరిని గూర్పకుండుటకే గదా పినతల్లి యింటి కంపించినాను. ఎక్కడెక్కడి పటములనో సంగ్రహించిన భూసురోత్తము లేవిధముగా నీపటమును దెచ్చినారో కాని దానిని జూడక నాకు నమ్మకము కలుగదు. మన కార్య మెంతో రహస్యముగా జరిగినను జరగవలసినది మాత్రము తప్పినది కాదు గదా? ఇందు కేమి జేయవచ్చును. అని యొకభటుని బిలిచి భీమపురమునకు బోయి మదనమంజరి వరించిన రాకొమరుని పటమును దెమ్మని యాజ్ఞాపించెను. అతక్షణమే వాడు బోయి విజయసేనుని యాజ్ఞను దెలియజేసి పటమును బుచ్చుకొని మరలి యవంతీపురము చేరి తాను దెచ్చిన పటమును విజయసేనున కర్పించెను. భటుడు తెచ్చి యిచ్చిన పటమును చూచి విజయసేనుడు నిచ్చరబోయి నే నంతో కట్టుదిట్టము చేసి పంపించినను భూసురు లీపని చేసి మోసము చేయ దలచినారు. వారి కిప్పుడే [illegible]

బుద్ధిని కెప్పుచున్నాను. అని భూసురులను పిలిచి, "ఓ బ్రాహ్మణోత్తములారా, మీ రీపురమును విడుచునపుడు నే నేమి చెప్పినాను. మీ రేమి చేసినారు. మీ నామమున కన్వయించునట్లు పనులను చేయ గూడదా? బ్రాహ్మణోత్తము లన్న గొప్ప పేర్లు పెట్టుకొని యిందు కీయన్యాయమును చేయ దలచినారు. అయ్యయ్యో, మీనమ్మకముచేత నేను నిష్కారణముగా నిందలపాలు కావలసి వచ్చినది. మి మ్మీ తగని పని చేయమని ఎవ్వరు బోధించినారు. మదనమోహనుని పట మేవిధముగా చిక్కినది. నిజము తెలియ జేసి ప్రాణములు కాపాడుకొండి. కాకపోయిన మీ సంగతినంతయు నిప్పుడే సుధర్మమోహన సార్వభౌమునికెఱింగించుచున్నాను." అని చెప్పగానే భూసురులందఱును గడగడవడకుచు "అయ్యా, మహారాజా, మ మ్మీలాగున నెందు కూరక నిందించుచున్నారు. జరిగిన సంగతి జరిగినట్టుగానే మనవిచేయుచున్నాము. చిత్తగింపుడి. పుడమిరేడా, మీ యాజ్ఞానుసారముగా నీపురమును విడచి యనేకపురములను తిరుగుచు నక్కడక్కడ పటములను గొనుచు వేదండపురమను నొకపట్టణమునకు బోవుచు నెండవేడిమికి దాళజాలక నాలుక లెండిపోగా, నిండువేసవిని యెండిని గట్టుకొన్న నగ్నివలె మా దేహములు తీక్ష్ణమైన వడగాలికి దాళజాలకపోగా భూమినుండి భుగభుగమని మంటలెగయ నడువ గాళ్లురాక తడబడగా నేమందఱమును నొక సరోవరముచేరి దప్పిని దీర్చుకొని దానిగట్టుననున్న నొక మఱ్ఱివృక్షముక్రిందను విశ్రమించుచుండగా నాసమయమునం దాస్థలమున కొక పాంథుడు వచ్చి మావలెనే నీళ్లుద్రావి మే మున్న చోటునకే వచ్చెను. అప్పు డాతనితో గొంతసేపు మే మందఱమును ముచ్చటించుచుంటిమి గాని మాసంగతి నేమాత్ర మాతనితో దెలుపకయే కాలమును గడపి అచ్చటినుండి గదలి మఱి కొన్నిప్రదేశములను దిరిగి రాకొమరుల పటములను సంగ్రహించుకొని దమకర్పించినాము గాని మదనమోహనుని సంగతి మా కెంత మాత్రమును దెలియదు. జరిగిన సంగతి యిట్లుండగా నిపు డీపటము మేము దెచ్చిన పటములలో జేరియున్నందుకు మాకే మిక్కిలి యాశ్చర్యమగుచున్నది. మాతో మాట్లాడిన పాంథు డీకుట్రను చేసినాడేమో యని సందేహించుచున్నాము కాని నిజముగా వాని కీపటముల సంగతి తెలియదు. కాబట్టి దేవరవారి కరుణకు పాత్రులమైన మమ్ము రక్షించినను శిక్షించినను మేము సమ్మతింపుచున్నాము." అని బ్రాహ్మణులందఱు నేకగ్రీవముతో విన్నవింపగా విజయసేనుడు ముసిముసి నగవులు నగుచు నిపుడు మదనమంజరి మదనమోహనుని వరించినది. ఈపటము మాత్రము

లేకపోయిన నెవ్వరిని గాని వరింపదు. అయినను మదనమోహనుని వరునిగా తలచి మన మొకయుక్తిని బన్ని వేఱొక రాజకుమారుని వరించునట్లు జేయుట క్లేశమును గలిగించుచున్నది. అని యోచించి తప్పు చేసినా రన్న క్రోధము మనమునందు తాండవమాడుచున్నను బ్రాహ్మణులను శిక్షించక వారినందఱను దగిన కానుకలచేత దృప్తిపఱచగా, నాభూసురోత్తము లందరును విజయసేను నాశీర్వదించుచు దమ తమ గృహములను చేరిరి.

సుధర్మమోహనసార్వభౌముడు మదనమోహనునితో మదనమంజరి గతించినదని చెప్పుట.

మదనమంజరి వృత్తాంత మిట్లుండగా నచ్చట మంత్రివరుడు యాజ్ఞాపించి పంపించిన ప్రకారము ఛప్పన్న దేశములనుండి రాకొమరితల పటములను దీసుకొని బ్రాహ్మణు లందఱు నవంతిపురము జేరి సుధర్మమోహన సార్వభౌముని యెదుట నుంచగా నాపటములను జూచినతోడనె మిక్కిలి సంతోషించుచు వాటి నన్నిటిని మదనమోహనుని వద్దకు బంపి తన కింపుగానున్న నొక్క రాకొమరితను వరింపమని యాజ్ఞాపింపగా మదనమోహనుడును దండ్రి చిత్తానుసారముగా నొక్క రాకొమరితను వరింప దలచి తనకు బంపించిన పటములలో నొక్కొక్కటిని బరీక్షించుచు తాను జూచిన పటములలో నొక్కటిగాని యనుకూలింప కున్నందుకు విసుగుచు కొట్టకొసను మదనమంజరి చిత్రింపబడిన పటమును జూచినతోడనే మిక్కిలి యాశ్చర్యమును పొంది తన నిదివరకు గృశింపజేయుచు కలత బెట్టుచున్న గుణములు కలిగినదియు, తనకు దోచినంత యాకారమును ధరించుకొని మానవులను క్రీడించునదియు, తన శత్రువులకు వశము కానిదియు, తన పేరుచేతనే మనుజులను భంగపఱచునదియు, తన పట్టుదలవలన శాంతగుణములను పుట్టించునదియు, కోపమును హెచ్చించునదియు నైన యట్టి హేయరూపకమైన విచారము పేరు లేక నశింపగా కళలు గలిగినవాడై మదనమంజరి పటమును లక్షించి చూచుచు నెందటి నుండి కోరుచున్న యాకన్యను తప్ప నితరుల నెవ్వరిని కోరుచున్నాను. చేతులు చాచి యడిగినప్పుడు దొరకని ఫలమిపుడు దానికది లభించినప్పుడు పొందుటకు నుపేక్షించుటచేత నేను దోషములకు పాత్రుడను గాకుందునా? దోషములను బొందుటచేత నన్ని గార్యములకును భంగము కలిగి దుఃఖమే సంభవించుచున్నది.

వరించినప్పుడుగాని దుఃఖము విడువను. కాబట్టి నేను నిశ్చయించుకొనిన బ్రతుకనే కోరుచున్నాను. అని మదనమోహనుడు దృఢముగా నిశ్చయించుకొని మదనమంజరి పటమును తండ్రి సముఖమునకు పంపించెను. సుధర్మమోహన సార్వభౌముడు పటమును జూచి దాని సుందరమునకు ఆశ్చర్యపడుచు నది యేదేశపు రాకొమరితగా నుండునో తెలిసికొనజాలక మంత్రిపుంగవునకు జూపించెను. దానిని జూడగానే మంత్రిపుంగవుడు తానెంతో బోధించి పంపించిన బ్రాహ్మణులు తన చెడుగుణములను విడచినారు కావున్న యోచన చేయుచు మౌనముగా నుండెను. అప్పుడు సుధర్మమోహన సార్వభౌముడు మంత్రివరుడు మాట్లాడక ఊరక నిల్చుచుండుటను జూచి "సుబుద్ధీ, నీ వేమి యోచించుచు మారుపలుకక నిలుచున్నావు. త్వరగా చెప్పుము" అనెను. ఆమాటలను విని మంత్రివరుడు, "రాజశిఖామణీ, మన ప్రయత్నము లన్నియు దైవాధీనముచే విఫలమగుచున్నట్లు కనబడుచున్నవి. మదనమోహనుడు వరింపదలచుకున్న యీ లేమ విజయసేనుని కూతురగు మదనమంజరి యని దోచుచున్నది. ఆబ్బాలికామణిగాక చక్కదనమున నితరులీవిధముగా ప్రకాశింపజాలరు. ఆమాటలను వినగానే సుధర్మమోహన సార్వభౌముడు కండ్ల నిప్పులు రాల్చుచు "మంత్రిపుంగవా, మోసముచేసి నాకులమును మున్నీట గలిపి యింకను మదనమంజరిగా దోచుచున్నదని బలుకుచున్నావా? విజయసేనుని గురించి నీవు మాట్లాడిననాడే నాకెంతో యనుమానము కలిగినది. మంచిమాటలనే బలుకుచు మిత్రద్రోహమునకు బూనుకున్నావు గదా? మదనమంజరి పటమును బ్రాహ్మణు లేవిధముగా దెచ్చినారో తెలియజేయుము. కాకపోయిన మిత్రద్రోహము చేసిన వారికి తగిన దండన మిదియని యిక్కడ నున్న వారందఱును తెలిసికొనునట్లుగా నీసిరమును నా కృపాణముచేత కలక్కుమని త్రుంచి దుర్గము ద్వారమునకు వ్రేలాడగట్టుచున్నాను, చూడుము" అని చెప్పగా నపుడు మంత్రిపుంగవుడు ధైర్యమును విడువక, "భూపాలకా, దేవరవారి కృపాణమునకు బాత్రైన దాసున కప్పుడే జన్మసాఫల్యము కాదా? దేవరవార లెందు కీవిధముగా కోపపడియెదరు. కాపురుషుల గుణములలో నెక్కటిదైన కోపము మంచి చెడుగుల నెఱిగి దొరతనము చేయు మేటిరాజులకు కొరగానిదన్నమాట దేవర తెలియదా? ఈవిషయముచేత నేసమయమున నేది ఉపయోగకరముగా నుండునో దానినే ప్రయోగింపవలసినది గాని మన యిష్టముచొప్పున పరాక్రమమునే జూపిన నవమానమును దప్పక గొని తెచ్చుచున్నది. మనుజులకు గల స్నేహ శత్రుత్వముల

లో శాంతిమునకంటె జ్ఞానమును కోపమునకంటె శత్రువును లేదు. కాబట్టి శాంత స్వరూపులై కార్యములను పరిశీలింపుడు." అని పటమును తెచ్చిన భూసురుల నందఱను రావించి యెదుట నిలుపగా నీతడు పశ్చాత్తాపపడుచు, "సుబుద్ధీ, నీవతి సమర్థుడవు. దైవాధీనమగు కార్యమునకు నిన్ననవేల? వీరి నందఱ నిందు కిప్పుడు రప్పించినావు." అని ప్రియవాక్యములచే మందలింపుచుండగా, మంత్రి వరుడు, "రాజోత్తమా, దేవరవారి సందేహమును బాపు నిమిత్తము విప్రులను రావించినాను, మదనమంజరి పటమును వారేవిధముగా దెచ్చినారో దేవరవారే కనుగొన కర్తలు." అని చెప్పగా బ్రాహ్మణు లందఱును తహతహపడుచు "మహా రాజరాజేశ్వరా, నిరంతరము దేవరవారి క్షేమమునే కోరుచు నాస్థానమును గని పెట్టుకొని ఇన్నిదినములున్నాము గాని మే మెప్పుడైనను తప్పిదములను చేసినామా? అన్ని సమయములను తృప్తికరములైన మాకార్యము లిప్పుడు నిందితము లగుటకు నత్యాశ్చర్యముగా నున్నది. మదనమంజరిపటమును చేవలదని మంత్రివరుడు మాకు ఖండితముగా నుత్తరవు చేసినాడు. ఆకన్నియ యెచ్చటనున్నదో మా కెంత మాత్రమును తెలియకుండగా నామె చిత్రింపబడిన పటమును మే మెట్లు జేగలము. ఇట్లుండగా నాపటము తక్కిన పటములతో చేర్పబడియుండుట జూడగా విధికృత మని దోచుచున్నది. నిష్కపటముతో చేయబడిన మాకార్యముల లోపములను గూర్చి దేవరవారుతప్ప మఱియెవ్వరు రక్షించగలరు." అని బ్రాహ్మణు లీవిధముగా పలుకగానే, మంత్రియును నీతడును మదనమంజరి పటమును చూపించగా విప్రు లందఱును మోసపోయినామని మిక్కిలి చింతించుచు "మానవేశ్వరా, మే మందఱ మును యీపురమునకు మరలివచ్చుచు మార్గాయాసముచే కడుబడలి యిచ్చటకు బదిగడియల దూరమునున్న భీమపురమున బసచేసి స్నానసంధ్యాది కృత్యములను దీర్చుకొని భోజనముచేసి సూర్యుడస్తమించు సమయముకాగా నచ్చటనుండి కదలి వచ్చుచుండగా నీపటమున రూపింపబడిన కన్నియ చెలులతోగూడి పుష్పమంజరి సౌధమున విహరింపుచుండగా నామె కోమలితగా దలపోసి రూపలావణ్యముల చంద్రుని ధిక్కరించి ప్రకాశింపుచున్నందున దక్కిన పటములతో జేర్చితిమి. కాబట్టి ప్రయత్నపూర్వకముగా జేయబడని కార్యమునకు దేవరవారి చిత్తానుసార ముగా జేయవచ్చును." అని విన్నవించి నిలుచున్న భూసురులకు సెలవిచ్చి మంత్రి వరుని జూచి "సుబుద్ధీ, కడతేరవలసిన కార్యమిట్లుండగా మనమిపు డేదైన నుపాయము పన్ని మదనమంజరిపై ప్రేమ దప్పునట్లు చేయవలసినది. మదనమోహను

ఇప్పుడుగాని వేఱొక రాజకుమారికను కోరడు." అని చెప్పగా మంత్రిపుంగవుడు కొంతసే పాలోచించి "భూపాలతిలకా, మదనమోహను డెంతకాలమున కైనను మదనమంజరిని దప్ప నితర రాజకుమారికలను కోరడు. మన బలవంతముచేత నితరులను పెండ్లిచేసినను దుఃఖించుచున్నాడు గాని యుత్సాహముగా నుండజాలడు. అయినను, రాకుమారిత జచ్చిపోయినదని చెప్పిచూతము. అప్పుడైనను వేఱొక కాంతను కోరుచున్నాడు." ఈమాటలకు సుధర్మమోహనసార్వభౌముడు మిక్కిలి సంతోషించి ఒక ద్వారపాలకుని బిలిచి, "ఓరీ, యీపటమును దీసికొనిపోయి రాకుమారుని చేతికిచ్చి యీలేమ మరణించి మూడుదినములైనది గావున వేఱొక మచ్చకంటిని గోరుమని మాయాజ్ఞను దెలుపుము." అని యాజ్ఞాపించగానే వాడును మిక్కిలి వడివడిగా బోయి రేడు చెప్పిన మాటల నన్నిటిని వివరించెను. కర్ణశూలములైన భటుని పలుకులను వినినతోడనే మదనమోహనుడు మూర్ఛబోయి కొంతసేపటికి తెలివి దెచ్చుకొని "అయ్యో, భామామణీ, నీకై నేను బడుచున్న యింతంతనరాని వంతబూడిదలో బోసిన పన్నీరైనది గదా? కామినీ, వాడిగలిగిన కఱకుటమ్ములను కేలబూని పొంచి పొంచి నాటుచున్న యీమన్మథునితో నేనెట్లు పోరగలను. పున్నమచందురుని ధిక్కరించుచున్న నీమొగ మెప్పుడు చూచుభాగ్యము గలుగున్నదో యని వేచియున్న నాసంతసమునకు మాఱుగా నిపు డీసంతాపమే కలిగినది. అయినను గుండెలు ఝల్లుమని యదరునట్లు చేయుచున్న నీమరణమును గూర్చి నేనత్యాశ్చర్యపడుచున్నాను." అని యంగలార్చుచు పటమును చూచి యీపటము నేను వ్రాసినట్లే యున్నది గాని భటుడు చెప్పినట్లు మూడుదినము లెక్కడైనది. పటమును వ్రాసి నిజముగా మూడుదినములైనప్పుడు వర్ణము కొంచెమైనను మాఱకుండునా? భీమపురమును జేరినంతమాత్రముననే యీసంగతి నాకు బూర్ణముగా బోధపడుచున్నది." అని పటమును చూచి జూచి ముచ్చటించుచు రాకుమారిత పలుకులను మాటిమాటికి దెన్నుకొనుచు హా, యని శయనించెను.

మదనమంజరి యవంతిపురము చేరుట.

ఈసమాచారమంతయును విజయసేనుడు విని, హా, ఇప్పుడు మంచిసమయము దొరికినది. మదనమంజరి మరణించినదని తంత్రము చేసినట్లు నేనుమాత్రము తంత్రము చేయకుందునా? అని ఒకపరిచారికను బిలిచి మదనమోహనుడు గతించినాడన్న వర్తమానమును మదనమంజరికి దెలియ చేయుమని పంపించెను. ఈసంగతిని పది

చూచిన వలన మదనమంజరి యిన్నతోడనే శరీరము కంపమును బొందగా [illegible] యుండి నేలబడి మూర్ఛబోయెను. వెంటనే పరివారిక లందఱును [illegible] పెట్టుచు నేడ్చుచు రోధనము చేయుచుండిరి. పరివారకుల రోదనమును విని [illegible] పినతల్లియును దుఃఖించుచు పన్నీటిచే మొగమును దుడిచి పరిచారికలు యాకు విసనకఱ్ఱలచే విసరుచుండగా కొంతసేపటికి లేచి తల్లడిల్లుచు, "ఓవరీ, ప్రాణ రక్షకా, నీకరుణకు పాత్రురాల నని దలంచుకొనియుంటిని గదా? ఎంతకాల మున్నను నాదురదృష్టమునుయొక్క రూపము మారినది కాదు. నే నెంత కర్మకీను రాలనో గాని తెలియకున్నది. నాదుసభయం బాడిన మాటలను మఱచి యీ విధముగా నిప్పుడు ప్రాణత్యాగము చేయవచ్చునా? నేనుగూడ నీతావునకు శీఘ్రముగానే చేరుచున్నాను. అని విలపించుచు, దన పినతల్లివద్దకు బోయి "అమ్మా, రాకొమరుని గోరుటచేత జననీజనకులు కోపమువలననే నిక్కడ భద్రముగా నుండుటకు బంపించినారు. మదనమోహను డిపుడు కాలవశుడైనాడని నీ వెఱిగిన సంగతే కదా? రాకొమరుడు లేనందున నెటువంటి యుపద్రవమును నాకు సంభ వింపదని తోచుచున్నది. అంతేగాక తలిదండ్రులను చూచి చాలదినము లగుట చేతను, వారిక్కడకు రాని హేతువుచేతను, వారిని చూడవలెనన్న భ్రాంతి మనము నందు దిట్టముగా నాటుకొనియున్నది. కనికరించి సెలవిచ్చిన నే నచ్చటకు బోయి వారినందఱను జూచి త్వరగా వచ్చుచున్నాను. అని వేడగా, పుష్పమంజరి, "బిడ్డా, ఇన్ని దినములు లేని భ్రాంతి రాకొమరుడు మరణించినాడని విన్నమాత్రముననే గలుగుచున్నదా? నీయభిప్రాయమును జూడగా నీవిచ్చట నుండుట యిష్టము లేదు కాబోలును? నామ్మచ్చట దీఱగా గొన్నిదినము లిచ్చట నేయుండుము. నీవు వెళ్లి పోయిన తర్వాత తిరిగి కొన్ని దినములకైనను నిన్ను చూడ గలనా?" అని చెప్పి నందున, పినతల్లి వాక్యములను విని "అమ్మా, నీ వెందు కీవిధముగా చింతించుచున్నావు? నీగోరిక దీఱునంతకాలము నే నిచ్చట నుండుటకు నాకెంతమాత్రము సందేహము లేదు. అయినను, ఆకలి పుట్టినపుడే దినిన యన్నము యనుకూలించున ట్లాకలి లేనపుడు వెలగలిగి నటువంటి రుచిగల పదార్థములైనను యనుకూలించుచున్నవా? [illegible] కాల పర్యావస్థలయందును తల్లిదండ్రులను చూచుచున్నప్పుడుమాత్రము వారి పుణదర్శన మెల్లప్పుడు కలుగుటచేత వారిని చూడకుండవలెనన్న భ్రాంతి గలుగు చున్నదా? మనుజు లిట్టి స్థితికి గష్టపడియుండుటచేతనే తమకు భ్రాంతి కలిగి నప్పుడు మాత్రము తాము నిర్ణయించుకొనిన పను లెంతెంతటి పనులైనను [illegible]

దిక్కులు నిరీక్షించుచుందును. ఈవిషయము నీవెఱుఁగని దేమి.'' అని మోము మోమున జేర్చి చెలులను తనను పంపించుమని మిక్కిలి వినయముతో వేడుచుండగా నామెయును జక్కిలి ముద్దుబెట్టుకొని ''మంచిది, కుమారీ, నీవు కోరినట్లుగానే పోయిరమ్ము.'' అని చెప్పగా మదనమంజరి మిక్కిలి సంతోషించుచు తల్లిదండ్రులను జూచెడు భాగ్యము నేటి కబ్బెనదిగదా యని దన పినతల్లిపాదములకు నతిభక్తితో దండముపెట్టి చెలులందఱును తనను గొల్చుచుండగా ప్రయాణసన్నాహముకాగా బుష్పమంజరియును గొమరితమీది ప్రేమచేత గొంతదూరము సాగనంపి, తల్లీ, నీవుండినన్నాళ్లు నాభవన మెంతో ప్రకాశించినది. ఇపు డచట మసలువా రెవ రున్నారని కన్నీరుబెట్టుకొని దన యక్కకును మఱదికిని గుశలమును తెలియజేసి త్వరితముగా రమ్మని చెప్పుచు దన గృహముచేరి సుఖముగానుండెను. ఈప్రకారముగా దన పినతల్లిచేత సెలవు పుచ్చుకొని మదనమంజరి దన పరివారముతో నవంతి పురమునకు బోవుచుండగా నంతకు మునుపు రాపుత్రి మరణమును విని చంచలింపుచున్న మనస్సుగలవాడై మదనమోహనుడు భీమపురమునకు బోవుచు మార్గమధ్యమున వీరిని జూచి, భటులలో నొక్కనిబిలిచి, ''ఓయీ, మీ దేశ మెద్ది? మీ రెచ్చటనుండి యెచ్చటకు బోవుచున్నారు. ఈయందలమును పురుషులుగాక ఇనుపగడియలను బూనిన స్త్రీలు మోచుటకు గారణమేమి.'' అని వారి వృత్తాంతమునంతయు దెలిసికొని కృశించిన శరీరము పొంగగా దనవృత్తాంతమును లేశమైనను దెలుపక నచ్చటినుండి కదలి భీమపురమునకు బోవునట్లుగా బోవుచు వేఱొకమార్గమున నవంతి పురము చేరి రాకొమరిత బ్రతికియున్నను మోసముచేయ దలచినారన్న యవస్థచే మిక్కిలి విచారించుచుండెను. మదనమోహనుని మాటలను వినుచున్న మదనమంజరియు రాకొమరుని మదనమోహను డని నిశ్చయించుకొని తన విచారమునకు బూర్ణముగా దారిచూపి, ''ఓహో, ఇంతవరకు జరిగిన మోసమును దెలిసికొనజాలక ఊరక తల్లడిల్లుచుంటిని గదా.'' అని ధైర్యమును విడువక తనకార్యము సఫలమగునట్లు దైవమును వేనోళ్ళతో గీర్తింపుచుండెను. ఇట్లా సుందరీమణి మనమున దైవమును బ్రార్థింపుచు నిల్లు చేరగానే తల్లిదండ్రులు తమ ముద్దుగూతురను జాల దినములకు జూడగలిగినామని కౌగలించుకొని శ్రేయము మరసి పుష్పమంజరి పంపించిన ఉడుపులను చూచి మిక్కిలి సంతోషింపుచు గొమరితను మజ్జనభోజనాదులచేత దృప్తి బఱచగా నామె చెలులతోగూడి సంతుష్టాంతరంగతరంగముల నోలలాడుచు నంతఃపురముచేరి సుఖముగా నుండెను.

సుధర్మమోహన సార్వభౌముడు మదనమోహనుని జంప నుద్దేశించుట.

మదనమంజరి వృత్తాంత మిట్లుండగా మదనమోహనుడు రాకొమరిత బ్రతికి యుండుట నెఱిగి యున్నందుచేత దనశయ్యాగారము చేరి మిగుల చింతించుచుండగా సుధర్మమోహన సార్వభౌముడు తెలిసికొని కొడుకు బరుండియున్న మందిరమునకు బోయి "తనయా, ఈ చిన్నప్రాయమునందు నీ వెందు కీవిధముగా సంకటపడు చున్నావు. నీప్రయత్నము శాస్త్రవిరుద్ధమైనదికాదా? విచారమువకంటె భయమును, అత్యాశకంటె దరిద్రమును ఉన్నవా? భూమియందున్న మించిన లావణ్యము గలిగిన రాకొమరిత లెవ్వరినిగాని సమ్మతింపకున్నందుకు నాకు మిక్కిలి విచారము గలుగుచున్నది. నీయాశను విడచి ఎవ్వరినైనను వరింపుముగాని మదనమంజరియన్న పేరెత్తితివా తీఱని కష్టములకు పాలగుచున్నావు సుమీ." అని చెప్పగా మదన మోహనుడు చేతులను ముకుళించి "జనకా, నిజము. గుణవతులు లేరనికాని భూమి యందు రాకొమరితలుండుట కేమి భాగ్యము. స్త్రీలకు గుణమే గదా యలంకారము. గుణములేనికాంత లెందఱున్నను యేమి ప్రయోజనము గలుగుచున్నది. నాదు రదృష్టముచేత మీరే బంపించిన పటములలో జేరియున్న రాకొమరితను వరించుటకు నంగీకరింపకున్నారు కాబోలును? విధికృతము యీవిధముగా గడతేర్పుచుండగా నే నేమి చేయగలను. మూర్ఖునకు మంచిబుద్ధి కలుగకుండునట్లు దరిద్రునకు సుఖ మేకాలమున గలుగుచున్నది. సమయము వచ్చినపుడుమాత్రము తమ కొఱకని ప్రేమించుచున్న బంధుజనులు మొదలగువా రెవ్వ రక్కఱకు వచ్చుచున్నారు. సమయము దీఱిన వెనుక నందఱు జుట్టాలమనియు, హితులమనియు మొదలగు వివిధ నామములను బెట్టుకొని కపటముగా మెలగుచుండుట నెవ్వరికి దెలియని విషయము. అనుభవము లేక శాస్త్రములను చదువుకున్నంత మాత్రముననే ఎవ్వరు గాని పండితు లగుచున్నారా? అనుభవము కలిగినప్పుడు గదా తమ శాస్త్ర ప్రావీణ్యతయొక్క ఘనాఘనములను తమంతట తామే తెలిసికొనుచున్నారు. ఈవిషయములను చక్కగా గుర్తెఱిగిన వారెవ్వరైనను మోసపోవుచున్నారేమో దేవరవారే యోచింప గలరు. ఎక్కడనుండియో గొని తెచ్చిన రాకొమరితల చిత్ర పటములనుజూచి యేవిధముగా వరింపవచ్చును. విగ్రహములను చూచి వరించుట శాస్త్రసమ్మత మగుచున్నదా? పసలేని ప్రతిమలను చూచి గుణములనుగాని, లావణ్య

ములనుగాని యిట్టిపని చేయనవచ్చునా? కాబట్టి మదనమంజరిని దప్ప తక్కిన రాగొమరితలను నే నెట్లు వరింపగలను.'' ఈమాటలను విన్నతోడనే సుధర్మమోహన సార్వభౌముడు ''పుత్రకా, నీ శాస్త్ర నిపుణత చందమును జూడగా జాడలేని యడవి వలె నున్నది. మసిబూసిన మాణిక్యమువలె నీ శాస్త్రప్రావీణ్యత ప్రకాశింపుచున్నది. కరుణారసపూరితుడైన మంత్రిపుంగవుడు నీకు గలిగిన దండనమును దప్పించుటచేత నీకు దోచినట్లుగా ప్రవర్తింప నిశ్చయించుకున్నావు. నీయందలి వాత్సల్యతగదా నన్నిట్లు కష్టపెట్టుచున్నది. కానిమ్ము, నీవు మదనమంజరిని పెండ్లియాడుదినమును నేను జూడకుందునా? వివాహమాడనని ప్రతిజ్ఞచేసి నన్ను పెట్టివానిగా జేయ వలెనని యుద్దేశించుకొనియున్నావా? తమ్ము దాము కాపాడుకొనుటకు మనుజులు నయవినయభయములతో ప్రవర్తించుచున్నారు. నీ ఊఱడింపులు నాకు దెలియ వనుకున్నావు గాబోలును. మందిరమును విడచి పొమ్ము. నిన్నుద్ధరించువా రెవరో అప్పుడు గదా తెలియుచున్నది. పట్టీ! మంచిగుణములనే నేర్చుకున్నందుకు నేను మిక్కిలి యానందింపుచున్నాను. ముద్దుగ బెంచిన వారికీచేటు గలుగుట లోకాచారమే గదా? చేసిన తప్పులకు నిన్ననవచ్చునా? నీ యిష్టము వచ్చినట్లు ప్రవర్తించుటకు సమ్మతింపుచున్న తప్పునాది. ఓరి పాపిష్ఠీ, నీ పొరుష మింకచాలును, నాయెదుట నిలువక నీయిష్టము వచ్చిన చోటుకు బొమ్ము.'' అని కోపించుకొనగా, మదనమోహనుడు తలవంచుకొని ''జనకా, కోపమేల చేయుచున్నారు. శాస్త్రములయందు విధింపబడినట్లు చేయ దలచుకున్నందువలననే గదా యీకష్టము గలుగుచున్నది. మీ యాజ్ఞానుసారముగా వాటి నభ్యసించుటచేత నిపుడు వాటి నీవిధముగా దిరస్కరింపగలను, యథార్థము మీయాలోచనకు విరోధముగానున్నది. అబద్ధమును చెప్పుట కూడదు. నిజమును బలుకుట కూడదు. అబద్ధమును నిజమును కాని దేదైనను ఉండునా? నిరపరాధినైన నావలన దమకు గీడు కలుగునప్పుడు తప్పక శిక్షింపవలసినదే? అట్టి శిక్ష లెంతటి కఠినములైనను మిక్కిలి యాదరణముతో భరింపుచున్నాను. కోరినవారి కోర్కెల నెంతో యుల్లాసముగా నెఱవేర్ప శక్తిగలిగిన దేవరవారి కరుణారసము సమయమునకు రౌద్రరసముగా మాఱుట నా కత్యాశ్చర్యమును కలుగ జేయుచున్నది. తమ యనుమతి నేవరించిన రాగొమరితను గూర్చి కోప మేల చేయుచున్నారో నేను నిశ్చయింప జాలకున్నాను. మును పెప్పుడుగాని యీవిధముగా నకాలపగను చూపించినవారు కారు. అల్పవిషయము